

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

21-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 262, పేజీలు : 12 వెల : 6.50


నిఠారీ హత్య కేసు: మొనీందర్ పంథేర్ విడుదల

హమాస్ అధికార ప్రతినిధి అరెస్టు

9లో

## ఫైబర్ నెట్ కేసు



### బాబు ముందస్తు బెయిలుపై విచారణ

# నవంబరు 8కి వాయిదా

### స్పెషల్ లీవ్ పిటిషన్‌పై 'సుప్రీం'లో సుదీర్ఘంగా సాగిన వాదోపవాదాలు

### క్వాష్ పిటిషన్‌పై కూడా అదే రోజు తీర్పు

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ విపక్షనేత చంద్రబాబు దాఖలుచేసిన స్పెషల్ లీవ్‌పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. వచ్చే నెల 8కి వాయిదా వేసింది..స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసుపై తీర్పు అదేరోజు వెలువరిస్తామని సుప్రీం కోర్టు తెలిపింది. ఆ తరువాత ఫైబర్‌నెట్ కేసు అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని సుప్రీం కోర్టు వెల్లడించింది. అప్పటి వరకు ఫైబర్‌నెట్ కేసులో యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించింది. అంతవరకు చంద్రబాబును అరెస్టు చెయొద్దని స్పష్టం చేసింది. ఫైబర్‌నెట్ కేసులో తన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తూ ఎపి హైకోర్టు ఈ నెల 9న ఇచ్చిన తీర్పును సవాల్‌చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయిం చారు. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ఎదుట చంద్రబాబు తరపున న్యాయ వాది సిద్దార్ద లూథ్రా, ప్రభుత్వంతరపున రంజిత్‌కుమార్ వాదనలు వినిపించారు. చంద్రబాబుపై మూడు ఎఫ్‌ఐఆర్‌లు ఉన్నాయని,ఒకదానికి సంబంధించి తీర్పు రిజర్వుఅయిందని సిద్దార్ద లూథ్రా న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఫైబర్‌నెట్ కేసులో అరెస్టు చేయవద్దని ఇప్పటికే చెప్పారన్నారు.ఎపి ప్రభుత్వం తరపున రంజిత్‌కుమార్‌వాదిస్తూ ఒకవ్యక్తి కస్టడీఉన్నప్పుడు మళ్లీ అరెస్టుఅనే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. చంద్రబాబు జ్యూడిషియల్ కస్టడీ కొనసాగుతుందన్నారు.ఈ అంశాన్ని కౌంటర్ అఫిడవిట్‌లో వివరించా మన్నారు.వాదనలు విన్న సుప్రీం కోర్టుతదుపరి విచారణను నవంబర్8కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ప్రకటించింది.

## వ్యవసాయ మార్కెటింగ్‌లో

# కొత్త సంస్కరణలు

- రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజన కేంద్రాలుగా మార్చేందుకు రూ.9093కోట్లు
- పంట ఉత్పత్తులకు 10రోజుల్లోగా నగదు చెల్లింపు
- రాష్ట్రంలో 5812 వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- తడిసిన పత్తి, వరి, వేరుశనగల కొనుగోలుకు ఏర్పాట్లు: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. వ్యవసాయం మన రాష్ట్ర పురోగతి కీలకమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయో జనం కల్పిస్తోందన్నారు. వ్యవసాయరంగా భివృద్ధికి సంబంధించి ఆయన సంబంధిత శాఖా ధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రైతు భరోసా కేంద్రాల నుంచి వ్యవసాయ రంగంలో అభ్యున్నతి ఆరంభం కావాలన్నారు. రైతులు అత్యంత ప్రయాస పడి సాధించే అధిక వ్యవ సాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉండాల న్నారు.రైతులకు సరైన ధర వచ్చేవిధంగా అధికా రులు నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఏయే పంటలకు ఎంఎస్‌పి లభించడం లేదో సమాచారం యాప్ ద్వారా వస్తోందని వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి లాభాలను అందిస్తోందనే నమ్మకాన్ని రైతులకు కలిగిస్తున్నామని సిఎం వైఎస్ జగన్ రెడ్డి స్పష్టం చేసారు.

రైతు తన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరను కలిస్తున్నామన్నారు. అవసరమైతే ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తోంద న్నారు. 10641 రైతుభరోసా కేంద్రాలు ద్వారా పంటలకు కనీస మద్దతుధరలు లభిస్తున్నాయా? లేదా అన్న అంశంపై సమాచారం కచ్చితంగా ప్రతి రోజు అధికారుల వద్ద కీలక సమాచారం ఉండాలన్నారు. ఆ సమాచార నివేదికలను అలర్ట్స్‌ను ప్రతి రోజు పరిశీలించాలన్నారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 10 రోజుల్లోగా సొమ్ము చెల్లింపు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 5811 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కువివరించారు. పంట లకు కనీస మద్దతు ధరలను ఇప్పటికే మనం ప్రకటించామన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాల యాలు, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లల్లో మద్దతు ధరల పోస్టర్లును ప్రదర్శించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఏ పంటకు ఏ మద్దతు ధర లభిస్తుందనే విష యంలో రైతుకు అవగాహన కలిగించాలన్నారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న వరి,వేరుశనగ, పత్తి వంటి పంటలను కొనుగోలు చేయడంలో రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి జగన్ అధికారులకు ఆదేశాలు జారీచేసారు.పత్తి రైతులు ఎలాంటి ఇబ్బందులు రాకుండాచూడాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు.పంటలను అమ్ముకోవడా నికి రైతులు ఇబ్బందులు పడుకున్నారు. అటు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. ప్రత్యామ్నయ మార్కెట్టును చూపించాలి,లేని పక్షంలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖా మంత్రి,సంబంధిత అధికారులతో ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు. రైతులకు అందు తున్న కనీస మద్దతు ధరలు, కొనుగోళ్లపై ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు.సిఎం యాప్ ద్వారా అందుతున్న డేటాపై డిస్కస్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మనం రైతు భరోసా కేంద్రాల అభివృద్ధికి రూ.9093 కోట్లు ఖర్చు చేస్తున్నందున ఆ పరిధిలో నిర్మిస్తున్న గిడ్డంగులు, శీతలగిడ్డంగులు ఏర్పాటు కావాల న్నారు.డ్రైయింగ్ ప్లాట్‌పామ్స్, ఆక్వా ఇన్‌ఫ్రాస్ట క్చర్, అందుబాటులో ఉంచుతున్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రొక్యూర్‌మెంటు సెంటర్లు,బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు,ఆక్వా బజారు, ప్రీసాసింగ్ ప్లాంట్లు, ప్రాససింగ్ ప్లాంట్లు, ఇ-మార్కెటింగ్ ప్లాట్‌ఫాంలతో ≫2



శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై నింగికి గురిపెట్టిన గగన్‌యాన్ టెస్టింగ్ రాకెట్

## గగన్‌యాన్ తొలి టెస్టింగ్ ప్రయోగం నేడే

### మానవసహిత అంతరిక్ష యాత్రలకు శ్రీకారం

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్రకు శనివారం ఉదయం శ్రీకారంచుట్టనుంది. అంతరిక్షంలో వ్యోమగాములను ప్రవేశపెట్టేటప్పుడు ప్రమాద పరిస్థితులు ఎదుర్కోవడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు క్రూ ఎస్కేప్ సిస్టం ప్రయోగం చేపడుతున్నారు. శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ టివి-డి1 పేరుతో ఒక రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ ≫2

## చీరాల బాపట్ల స్టేషన్ల మధ్య పూర్తయిన విద్యుదీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** ద.మ.రైల్వే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాముఖ్యత ఇస్తూ డబ్లింగ్, ట్రిప్లింగ్ ప్రాజెక్టు పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ దిశలో ఎపిలో విజయవాడ గూడూరు ట్రిప్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు శరవేగంగా పురోగమిస్తోంది. అలాగే, మరో కీలకమైన సెక్షన్ అయిన చీరాల బాపట్ల మధ్య 16.7 కి.మీ.ల మేర పూర్తి చేసి ప్రారంభించింది. దీంతో గ్రాండ్ ట్రంక్ మార్గం వంటి రద్దీ మార్గాలలో రద్దీని తగ్గించడంలో సహాయపడుతూ రైలు కార్యకలాపాలను సులభతరం చేస్తుంది. ఈ రైలు మార్గం ఏపీలోని ప్రకాశం బాపట్ల జిల్లాల పరిధిలోకి వస్తుంది. ద.మ.రైల్వే పరిధిలోని విజయవాడ గూడూరు మధ్య గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉన్న ఈ సెక్షన్ దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలను దక్షి ≫2

# ప్రభుత్వ ఉదాశీనతవల్లే తిరోగమనం

### నవంబర్ 10 నుండి హెచ్‌ఎల్‌సీకి నీరు ఆగిపోనున్నా జాగ్రత్తలు తీసుకోరా?

### 24 గంటల్లో 500 హెచ్‌పీ సామర్థ్యంతో నీటి పంపింగ్ చేపట్టకుంటే ఆందోళనలు: పిఎసి చైర్మన్ పయ్యావుల



శుక్రవారం మీడియితో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, అక్టోబరు 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉదాశీనత, బాధ్యతారాహిత్యం మీ నిర్లక్ష్యానికి ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొనే పరిస్థితులు వస్తుంటేచూస్తూ ఊరికేఉండే ప్రసక్తేలేదని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం ఆయన అనంతపురం జిల్లాలోని ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల సిపిడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను, హెచ్‌ఎల్‌సీ నుండి నీటి పంపింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు సగం వరకు కూడా నింపకపోవడంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారా అంటూ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఎఇఇ ఫమీదాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్ 10 నుండి హెచ్‌ఎల్‌సీ కాలువకు నీటి సరఫరా నిలిచిపోనుందని తెలిసినా ఇంత నిర్లక్ష్యంగా ఎలా ఉండగలుగుతున్నారని పనిచేయడం చేతకాకపోతే సెలవులు పెట్టి వెళ్లిపోవాలిగాని ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టకూడదన్నారు.

ప్రస్తుతం నీటి పంపింగ్‌కు ఎంత సామర్థ్యంగల ఎన్ని మోటార్లతో చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించగా 25 హెచ్‌పీ మోటార్లతో పంపింగ్ చేస్తున్నామని అధికారులు చెప్పుకురాగా ఇలా అయితే ఎప్పటిలోగా ఎస్ఎస్ ట్యాంకులు నిండుతాయని నిలదీయగా అధికారులు సమాధానం దాటువేశారు. ఎస్ఎస్ ట్యాంకులను నింపుకోవడానికి మనవద్ద 20 రోజుల గడువు మాత్రమే ఉందని ఆ లెక్కన కనీసం 500 హెచ్‌పీ సామర్థంగల మోటార్లతోనే పంపింగ్ చేసుకుంటే తప్ప గట్టెక్కలేమని ఈ మాత్రం కూడా మీకు తెలియదా, ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని ఎందుకు చెప్పలేదని వాపోయారు. అక్కడి నుండే ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషాకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే 24 గంటల్లో స్పందించి నీటి పంపింగ్ సామర్థం పెంచి పకడ్బందీ ఏర్పాట్లు చేయకపోతే మీ కార్యాలయంలో ప్రజలతో బైటాయిస్తానని, కలెక్టర్‌ను కూడా కలుస్తామని అల్టిమేటం జారీ చేశారు.

**ఇది మనుషులు తాగడానికి పనికొచ్చే నీరేనా?**

ఇది మనుషులు తాగడానికి పనికివచ్చే నీరేనా అంటూ ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అధికారులను నిలదీశారు. అక్కడి పాచిపట్టిన ఫిల్టర్ బెడ్లను పరిశీలించి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఫిల్టర్ బెడ్లను ఎప్పుడు శుభ్రం చేశారని ఈ నీటిని ప్రజలు ఎలా తాగుతారని ప్రశ్నించారు. ఫిల్టర్ బెడ్లు ఎప్పుడు ఏ పద్దతిన శుభ్రం చేయించారో వాటికి ≫2

## సిఎం జగన్‌తో ఆసియా గేమ్స్ పతక విజేతల భేటీ

2లో

### కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు

# సమర్పించిన సిఎం

### ఇంద్రకీలాద్రికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

### ఘనంగా సాగుతున్న నవరాత్రి వేడుకలు



అమ్మవారికి సమర్పించేందుకు పట్టు వస్త్రాలు తీసుకుని వెళ్తున్న సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మల గన్నఅమ్మ శ్రీకనకదుర్గమ్మ మూలనక్షత్రం రోజున శ్రీసరస్వతి దేవిగా సాక్షాత్కరిస్తున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సిఎం జగన్ పట్టు వస్త్రాలను సమర్పించారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అందునా మూల నక్షత్రం కావడంతో భక్తులు దుర్గమ్మను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో తరలివచ్చారు.వారి నడుమ సంప్రదాయక దుస్తులను ధరించిన సిఎం జగన్ శిరస్సుపై ప్రత్యేక పళ్లెరంలో అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించేందుకు తరలివచ్చారు. ఎపి ప్రభుత్వం తరపున అమ్మవారికి పటువస్త్రాలను అందించేందుకు వచ్చిన సిఎం జగన్‌కు వేదపఠనం చేస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారితో పాటు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ,హోం మంత్రి తానేటి వనిత, గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్, ఆలయపాలకమండలి అధ్యక్షులు కర్నాటి రాంబాబు, మల్లాది విష్ణు,జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు,ఆలయ ఇఒ కెఎస్‌రామారావు వారితో పాటు సిఎం జగన్‌కు స్వాగతం పలికారు.ఈ క్రమంలో వేదమంత్రోచ్చారణల నడుమ దుర్గమ్మ తల్లికి సమర్పించే నిమిత్తం పటువస్త్రాలతో పాటు,పసుపు కుంకుమలు అందజేసారు. అర్చకస్వాములు సిఎం జగన్‌కు వేదాశీర్వచనం అందించారు.అమ్మవారి చిత్రపటంతో పాటుగా తీర్థ ప్రసాదాలు అందజేసారు. సిఎం జగన్‌కు దుర్గగుడి స్థానాచార్యులు శివప్రసాద్, అర్చకస్వాములు పరివేష్టం కట్టారు. సిఎం జగన్ భక్తులకు ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందించిన ≫2



శుక్రవారం ఘజియాబాద్‌లో 'నమోభారత్'రైలుకు జెండా ఊపుతున్న ప్రధాని మోడీ

## పట్టాలపైకి 'నమో భారత్'

### జెండాఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

**ఘజియాబాద్, అక్టోబరు 20:** దేశీయ తొలి ప్రాంతీయ సెమీ హైస్పీడ్ రైలు 'నమో భారత్' పట్టాలపై పరుగులు పెట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ స్టేషన్‌లో ఢిల్లీ-గాజియాబాద్-మేరఠ్ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తొలి ర్యాపిడ్‌ఎక్స్ రైలుకు ప్రధాని జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యుపి గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పురి తదితరులు పాల్గొన్నారు. రైలును ప్రారంభించిన ≫2

## అర్చకుల వేతనాలు పెంపు

### దసరా కానుకగా కనీస జీతం రూ. 15,625కు పెంచిన సర్కార్

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని 1,777 మంది అర్చకస్వాములకు రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకను ప్రకటించింది. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా వారికి కనీస నెల వేతనంగా రూ.15,625ను నిర్ణయించింది.తమకు సామాజిక పరిస్దితులకు అనుగుణంగా తమకు తగిన జీవన గ్రాస్యం ఉండే విధంగా కనీస వేతనాలుండాలని ఎండోమెంట్ పరిధిలోని ఆలయాల అర్చకులు ఎంతో కాలం నుంచి ప్రభుత్వాన్ని అభ్యర్దిస్తున్నారు.తమకు రోజు వారి వ్యయప్రయాసాలతో పొల్చుకుంటే వస్తున్న ఆదాయం తక్కువని వారు ఆవేదన వ్యక్తం చేసారు.వారి ఆందోళన గమనించిన సిఎం జగన్ సానుకూలరీతిలో స్పందించారు.అర్చకస్వాములకు కనీస వేతనం కల్పిస్తామని సిఎం జగన్ తన పాదయాత్ర సందర్భంలో ప్రకటించారు. అనేక సందర్భాలో అర్చకుల కనీస వేతనంపై తగిన నిర్ణయం తీసుకుంటామని,వారికిచ్చిన వాగ్దానం అమలు చేస్తామని సిఎం ప్రకటించారు.ఇందుకు సంబంధించి ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్నారు.ఆ మేరకు ఎపి మంత్రి మండలి,అసెంబ్లీలో తీర్మానం చేసారు.ఇందుకు సంబంధించి ఇప్పుడు దసరా కానుక అన్నట్లుగా ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.సుదీర్గకాలం నుంచి కనీస వేతనాలులేక అర్చకస్వాములు ఇబ్బందులు పడుతున్న పరిస్దితుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు వారిలో సంతోషాన్ని నింపుతున్నాయి.

# క్లోన్ అకౌంట్‌తో కోట్లల్లో టోపీ!

### మాజీ డిజిపి అల్లుడు, అతని సోదరి పాత్ర!

### రేజర్‌పేలో వచ్చిన నగదు ఖాతాల్లో తరలింపు

### గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు వెల్లడి

**అమరావతి, అక్టోబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీసులువిధించే ఇ-చలానా వసూళ్లలో రూ.36.53 కోట్లను పక్కదారి పట్టించి భారా మోసానికి పాల్పడిన ఘటనపైకేసులు నమోదుచేసి విచారణజరుపుతున్నామని గుంటూరు రేంజ్ ఐజి జి..పాలరాజు తెలిపారు. ఈ చలానా వసూలుకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే సంస్థ ఒక క్లోన్ అకౌంట్ ద్వారా ఈ మోసానికి పాల్పడినట్టు గుర్తించామన్నారు.. సంబంధిత వ్యక్తుల అన్ని ఖాతాలు సీజ్ చేసి వారిపై కేసులు నమోదుచేశామన్నారు.

ఇందులో గతంలో డిజిపిగా పనిచేసిన అధికారి అల్లుడు, అతని సోదరి మరికొందరి పాత్ర ఉన్నట్టు గుర్తించినట్టు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని, ప్రజల సొమ్ము ప్రభుత్వానికి రాకుండా చేసిన ఈ కేసులోఉన్న ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. రూపాయికే టెండర్ వేసి రూ.కోట్లు కొల్లగొట్టరన్నారు. మోటారు వాహనాలపై విధించే చలానాల వసూలుకు సంబంధించి 2015నుంచి కృష్ణా సొల్యూషన్స్ అనే సంస్థ కొన్ని జిల్లాల్లో సేవలు అందిస్తోందని ఐజి పాలరాజు తెలిపారు. ఇ-అప్లికేషన్ వాడుతున్నందుకు ప్రతి చెల్లింపుదారు నుంచి రూ.5 చొప్పున యూజర్ చార్జీగా ఆసంస్థ వసూలుచేస్తోందనానరు. 2017 జూన్‌లోఅప్పటి డిజిపి నండూరి సాంబశివరావు డేటా ఎవాన్ సొల్యూసన్స్ అనే సంస్థ ఆధునీకరించిన సాఫ్ట్‌వేర్ ఉందని దీన్ని కూడ ఉపయోగించమని సర్క్యులర్ ఇచ్చారని వివరించారు. దీంతో కృష్ణా సొల్యూషన్స్‌తోపాటు డేటా ఎవాస్ సొల్యూషన్స్ సేవలుకూడ వచ్చాయన్నారు. డేలా ఎవాస్ సొల్యూషన్‌తోపాటు రేజర్‌పేఇ అనే నకిలీ కంపెనీని సృష్టించి నగదు దారి మళ్లించినవారందరిపైనా కేసులు నమోదు చేశామని ఐజి తెలిపారు. త్వరలోనే ఈ కేసు విచారణ పూర్తిచేసి బాధ్యులందరినీ అరెస్టు చేస్తామన్నారు.



శుక్రవారం ఘజియాబాద్‌లో 'నమో భారత్' ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన అనంతరం రైలులో ప్రయాణించి విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

# నాలుగున్నరేళ్ల దుర్మార్గపు పాలన

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో 'ఏపీ హేట్స్ జగన్' అని నినదిస్తున్నారని, నాలుగున్నరేళ్ల దుర్మార్గపు పాలన, ప్రజల అంతరంగానికి అక్షర రూపమే 'ఏపీ హేట్స్ జగన్ పుస్తకం' అని ఏపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఏపీ హేట్స్ జగన్ పుస్తకాన్ని అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అన్ని ప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఏపీ హేట్స్ జగన్ అని నినదిస్తున్నారని అనానరు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇలా అన్నివర్గాల వారు జగన్‌రెడ్డి బాధితులే అన్నారు.. 2019 ఎన్నికల సమయంలో ప్రజల్ని హామీలతో, మోసపు వాగ్దానాలతో నమ్మించటంలో జగన్‌రెడ్డి విజయం సాధించారన్నారు. సిఎం అయిన్పటి నుంచి ప్రజల్ని వేధిస్తూ రాష్ట్రాన్ని దోపిడీ చేసూనంటే ఉన్నారన్నారు.. తన దోపిడీ, అవినీతిని వాస్తవాలతో ప్రజల ముందుకు ఉంచుతున్నారని, వారిలో చైతన్యం వస్తే తనకు, తన ప్రభుత్వానికి సమాధి కడతారని భావించే చేయని నేరానికి చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపారన్నారు.. జైలులో ఉన్నా కూడ చంద్రబాబుపై ఆయన కుటుంబంపై టిడిపిపై నింద లేస్తూ ప్రజల్ని ఇంకా మోసగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, జాబ్ కాలెండర్, మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, ప్రత్యేక హోదా, 25లక్షల ఇళ్లనిర్మాణం, పోలవరం నిర్మాణం, అమరావతి ఆకాంక్షలు, ఏమయ్యాయని జగన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సముద్రం పక్కన విలాసవంతంగా జీవించటానికే జగన్ విశాఖకు వెళ్తున్నారని అన్నారు.

# పూర్తయిన విద్యుదీకరణ

≫ జాది రాష్ట్రాలతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్యాసింజర్, సరుకు రవాణా రైళ్లలో స్థిరమైన పెరుగుదలతో ఈ మార్గం అత్యంత రద్దీగా మారింది. ఈ కీలకమైన సెక్షన్‌లో రద్దీని తగ్గించేందుకు విజయవాడ గూడూరు మూడవ లైన్ ప్రాజెక్ట్ 2015-16 సంవత్సరంలో 288 కి.మీ.ల దూరానికి సుమారు రూ.3,246 కోట్లతో మంజూరు చేయబడింది. ఈ ప్రాజెక్టును రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ప్రారంభించింది. ఈ సందర్భంగా ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ చీరాల, బాపట్ల సెక్షన్ మధ్య ట్రిప్లింగ్ విద్యుదీకరణ పనులను పూర్తి చేసిన విజయవాడ డివిజన్‌లోని మొత్తం బృందాన్ని అభినందించారు. దేశంలోని ఉత్తర, తూర్పు, దక్షిణ ప్రాంతాల మధ్య రైళ్ల రాకపోకలకు విజయవాడ గూడూరు సెక్షన్ చాలా కీలకం కావడం వల్ల అన్ని విభాగాలలో ఏకకాలంలో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ మార్గంలో రద్దీ తగ్గిస్తుందనీ, అంతేకాకుండా రైలు కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుందని ఈ సందర్భంగా జైన్ తెలిపారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:20/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 229968
2nd Prize Rs.7000/- 10262
3rd Prize Rs.3500/-
27541 27737 31480 49254 76586
81943 87111 90926 91905 95764
4th Prize Rs.200/-
1587 3351 3749 5723 6230 7876 7893
8953 8983 9645
5th Prize Rs.100/-
1633 2211 2266 2615 3693 5088 5362
7156 7649 7955
6th Prize Rs.50/-
0015 1313 3063 4171 5567 7019 9434
0063 1341 3094 4244 5604 7069 9461
0186 1387 3120 4473 5743 7354 9503
0276 1401 3153 4498 5827 7503 9562
0378 1467 3218 4789 5843 7572 9675
0441 1805 3223 4798 6050 7578 9680
0584 1934 3333 4854 6139 7622 9691
0729 2127 3458 4935 6254 7902 9706
0743 2128 3945 4969 6281 8236 9892
0755 2153 3980 5086 6391 8313 9950
0757 2420 4061 5192 6473 8469
0809 2566 4099 5414 6629 8555
0999 2697 4102 5456 6654 8670
1045 2741 4115 5475 6916 9167
1242 2896 4142 5517 6998 9251

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 475130
2nd Prize Rs.7000/- 73032
3rd Prize Rs.3500/-
11088 36870 43598 46728 48533
56001 59088 65355 70606 90206
4th Prize Rs.200/-
0184 2993 3157 3637 4006 4401 6909
8677 9335 9429
5th Prize Rs.100/-
0685 2625 3371 3714 4772 6123 6830
7578 9511 9582
6th Prize Rs.50/-
0048 1685 3965 5197 6765 7933 9104
0084 2176 3970 5246 7083 7981 9164
0168 2385 3998 5303 7124 8036 9205
0534 2619 4095 5607 7137 8066 9323
0547 2922 4157 5636 7170 8090 9408
0725 2953 4247 5736 7186 8246 9450
0799 2979 4268 5776 7209 8351 9495
0854 3219 4537 5803 7214 8364 9797
0888 3239 4550 5863 7264 8438 9808
0982 3305 4630 6166 7479 8528 9960
1025 3317 4728 6263 7548 8562
1134 3388 4848 6319 7574 8748
1182 3459 4850 6349 7639 8930
1376 3468 4902 6539 7841 8931
1473 3776 4963 6624 7920 8957

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:20/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 741295
2nd Prize Rs.7000/- 70716
3rd Prize Rs.3500/-
08679 09388 13311 25901 32725
33253 47954 68496 78526 80417
4th Prize Rs.200/-
1729 3771 4188 4363 5103 5577 5787
7665 7916 9842
5th Prize Rs.100/-
0734 1058 1581 2634 5019 5584 6243
7576 8563 9840
6th Prize Rs.50/-
0021 1792 3966 4840 6218 7482 9409
0068 1839 4056 5038 6291 7555 9464
0163 1917 4163 5185 6541 7629 9601
0164 2435 4174 5239 6543 7766 9614
0217 2471 4331 5288 6598 7915 9716
0254 2569 4334 5424 6612 7923 9826
0349 2570 4374 5538 6617 7934 9860
0689 2602 4403 5561 6736 8272 9930
0846 2872 4504 5564 6757 8273 9938
1064 3018 4534 5703 6765 8419 9974
1219 3315 4604 5805 6823 8581
1226 3404 4610 5875 6924 8900
1371 3431 4685 5979 6951 8926
1402 3736 4814 6133 7289 9247
1447 3896 4818 6189 7318 9343

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 118342
2nd Prize Rs.7000/- 72458
3rd Prize Rs.3500/-
03899 23299 32314 41831 56416
63577 72052 72077 83202 84244
4th Prize Rs.200/-
1983 3012 3469 3556 4929 6324 6595
8145 9069 9545
5th Prize Rs.100/-
0515 0907 3258 4526 5373 6363 7689
8240 9055 9197
6th Prize Rs.50/-
0034 1510 3333 4940 6120 7987 9220
0037 1712 3752 4959 6198 8077 9226
0068 1841 3965 4979 6234 8197 9245
0144 2069 3968 5069 6275 8245 9409
0158 2622 4010 5108 6737 8293 9450
0184 2636 4038 5109 6763 8670 9520
0537 2738 4040 5173 7180 8683 9524
0568 2765 4069 5382 7221 8741 9744
0598 2804 4128 5432 7226 8860 9752
0730 2905 4159 5556 7286 8957 9965
0757 3074 4243 5885 7338 8972
0876 3112 4449 5958 7654 8994
1177 3143 4574 5975 7696 9022
1289 3160 4649 5976 7729 9103
1381 3267 4739 6045 7862 9143

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:20/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 191823
2nd Prize Rs.7000/- 15877
3rd Prize Rs.3500/-
14807 36452 43725 54483 55992
57386 69938 84715 92085 95375
4th Prize Rs.200/-
0007 0071 1868 1887 2207 4393 5356
6897 8412 9940
5th Prize Rs.100/-
3133 5284 5495 5801 5811 6150 6988
7901 8228 9268
6th Prize Rs.50/-
0134 2090 3051 4553 6245 7678 9190
0419 2226 3073 4556 6268 7773 9193
0507 2266 3327 4664 6405 7830 9303
0535 2550 3343 4732 6667 7940 9319
0708 2580 3478 4754 6868 8014 9348
0733 2609 3879 4939 7071 8070 9368
0769 2690 3902 4953 7109 8206 9411
0883 2718 4007 5120 7158 8446 9422
0959 2721 4053 5160 7162 8505 9474
1251 2776 4252 5172 7217 8601 9872
1264 2928 4266 5377 7225 8713
1313 3007 4340 5421 7280 8737
1620 3008 4385 5921 7367 8792
2042 3036 4427 5936 7452 8838
2044 3050 4531 6023 7562 9186

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 719417
2nd Prize Rs.7000/- 88664
3rd Prize Rs.3500/-
18131 27843 32019 58357 67050
74214 82983 89037 92300 94735
4th Prize Rs.200/-
0532 1561 4556 5508 5949 6385 6528
6637 7364 7629
5th Prize Rs.100/-
2647 3448 4594 5248 5524 6009 6500
8076 9041 9521
6th Prize Rs.50/-
0114 1259 3001 4367 6183 7991 9358
0125 1277 3123 4462 6218 8216 9378
0149 1292 3142 4549 6544 8262 9387
0162 1363 3204 4705 6670 8268 9408
0250 1403 3279 4729 6693 8275 9508
0398 1448 3288 4818 6805 8377 9723
0539 1463 3447 4853 6811 8451 9784
0563 1467 3550 4954 6846 8683 9830
0652 1478 3653 5029 6887 8685 9832
0690 1489 3923 5115 6895 8699 9875
0737 1712 4038 5253 7178 9068
0866 2319 4091 5436 7275 9126
1158 2422 4124 5594 7304 9183
1189 2623 4126 6026 7493 9225
1202 2980 4170 6164 7842 9244

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:20/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 712323
2nd Prize Rs.7000/- 85561
3rd Prize Rs.3500/-
04409 07220 13378 18133 19222
49490 54616 65332 87496 97957
4th Prize Rs.200/-
0425 0560 1582 1977 4083 4334 4590
7411 7874 9482
5th Prize Rs.100/-
1261 2199 4494 5662 6333 7131 7669
8165 8293 9760
6th Prize Rs.50/-
0064 1667 2976 4631 5996 7688 9055
0076 1749 3005 4884 6021 7738 9102
0144 1773 3073 4942 6451 7916 9117
0386 1819 3117 5014 6483 8213 9119
0419 1928 3195 5037 6491 8215 9156
0692 2008 3281 5074 6598 8218 9319
0753 2032 3456 5084 6797 8245 9511
0822 2234 3572 5098 6802 8297 9572
0877 2259 3660 5111 6905 8328 9732
0996 2326 3730 5464 6913 8464 9820
1108 2569 3852 5587 7075 8718
1171 2607 3855 5657 7413 8801
1262 2739 4142 5795 7487 8822
1264 2865 4351 5891 7638 8904
1365 2922 4423 5982 7658 9004

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 281315
2nd Prize Rs.7000/- 28232
3rd Prize Rs.3500/-
00757 00909 14744 21151 22815
45915 58881 60343 75641 78406
4th Prize Rs.200/-
3238 4068 5688 6352 6521 7098 8068
8499 9390 9986
5th Prize Rs.100/-
2565 2693 2710 3007 3163 4911 6143
8036 9045 9852
6th Prize Rs.50/-
0199 1466 3753 4928 6633 8556 9056
0229 1536 3859 4955 6689 8586 9062
0290 1549 3908 5060 6919 8604 9073
0294 1570 3991 5560 6945 8688 9146
0666 1614 4133 5565 7086 8726 9273
0789 1879 4180 5622 7376 8739 9300
0871 2062 4416 5869 7434 8784 9359
0991 2598 4425 5885 7499 8794 9453
1154 2677 4578 5906 7649 8816 9490
1185 2747 4638 6145 7713 8838 9832
1244 2887 4670 6154 7870 8859
1245 2970 4677 6158 7874 8888
1349 3279 4772 6220 7943 8894
1402 3476 4895 6312 8479 8920
1455 3559 4920 6401 8537 8989

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:20/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 423924
2nd Prize Rs.7000/- 72326
3rd Prize Rs.3500/-
02371 17584 58064 68449 77077
83077 83728 85238 88893 99004
4th Prize Rs.200/-
2333 2626 4279 4628 4858 5740 8120
8285 8476 9723
5th Prize Rs.100/-
1576 1778 4080 4836 6829 7052 7749
8955 9423 9676
6th Prize Rs.50/-
0021 1540 3033 5038 6961 7952 9167
0022 1633 3067 5046 6962 7989 9305
0159 1704 3145 5094 7282 8061 9381
0234 1740 3203 5477 7319 8355 9514
0285 2050 3353 5854 7398 8420 9530
0313 2134 3363 5954 7433 8687 9688
0522 2236 3453 6155 7527 8709 9689
0674 2403 3555 6400 7541 8725 9810
0956 2425 3983 6540 7557 8839 9885
0968 2443 4166 6607 7610 8845 9991
1071 2600 4407 6656 7735 8983
1168 2648 4419 6679 7747 9074
1432 2761 4501 6761 7771 9078
1451 2830 4701 6772 7817 9153
1529 2919 4834 6807 7878 9162

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 734194
2nd Prize Rs.7000/- 46507
3rd Prize Rs.3500/-
06955 49774 71030 73246 77740
79378 85867 89836 96709 96717
4th Prize Rs.200/-
1238 2031 2921 3962 4574 5520 7307
7573 9559 9751
5th Prize Rs.100/-
1817 2127 2172 2838 4187 4276 4990
6443 7365 8576
6th Prize Rs.50/-
0011 1844 3097 4667 6594 7610 9096
0013 1937 3234 4870 6636 7676 9107
0254 2318 3370 4877 6705 7689 9119
0499 2344 3380 4952 6845 7767 9234
0583 2457 3488 4991 6866 7799 9503
0731 2514 3763 5020 6898 7849 9568
0800 2718 3833 5346 7041 7971 9584
0863 2720 3939 5362 7131 8118 9667
1052 2776 3983 5564 7137 8119 9912
1305 2853 4086 5707 7353 8141 9990
1486 2917 4148 6145 7383 8208
1572 2973 4168 6267 7464 8289
1595 3001 4198 6296 7483 8600
1615 3075 4398 6378 7516 8896
1658 3096 4614 6592 7606 8924

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:20/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 546330
2nd Prize Rs.7000/- 79278
3rd Prize Rs.3500/-
13712 24342 35657 35782 46804
57906 68635 79600 81487 92236
4th Prize Rs.200/-
0923 1607 2015 2386 5381 5726 7210
8171 9514 9576
5th Prize Rs.100/-
0176 0209 1843 1859 2427 2573 3433
3533 5935 7955
6th Prize Rs.50/-
0088 1637 3132 4586 6836 8897 9428
0181 1644 3156 4779 7434 8951 9463
0208 1692 3517 4875 7463 8956 9494
0231 1921 3569 5045 7578 8988 9587
0310 2098 3604 5101 7585 8999 9595
0363 2149 3605 5441 7680 9001 9597
0502 2400 3637 5525 7689 9053 9615
0547 2444 3836 5549 7874 9087 9689
0562 2454 3930 5640 7896 9100 9855
0610 2540 4000 5689 7903 9134 9945
0671 2595 4029 5738 8238 9146
0683 2825 4068 5774 8306 9233
0853 2938 4237 6387 8323 9239
1083 2947 4377 6400 8769 9372
1390 3119 4585 6630 8812 9393

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 745971
2nd Prize Rs.7000/- 67571
3rd Prize Rs.3500/-
12354 23101 34570 45234 56696
67227 78273 89343 89715 91767
4th Prize Rs.200/-
0153 1889 2452 3037 3263 4370 4782
6881 8500 8979
5th Prize Rs.100/-
0884 1145 1892 2687 3261 3427 5470
8156 8370 9476
6th Prize Rs.50/-
0138 1481 2537 3749 5722 7728 9346
0260 1508 2580 3825 6022 7746 9368
0273 1574 2662 3999 6417 7799 9374
0285 1732 2737 4060 6538 7887 9378
0316 1752 2756 4074 6773 7928 9598
0570 1783 2803 4232 6837 8062 9631
0755 1819 3022 4422 6871 8093 9759
0782 1879 3320 4671 6963 8441 9795
0831 1945 3330 4766 7003 8480 9898
0886 1991 3376 4836 7050 8571 9983
1045 2144 3539 4997 7141 8773
1133 2189 3682 5284 7408 8919
1204 2389 3702 5290 7442 9095
1265 2416 3730 5574 7504 9147
1277 2536 3735 5686 7646 9297

# కొత్త సంస్కరణలు

≫ బహుళ ప్రయోజనకరంగా రూపొందాలన్నారు.రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజనకర కేంద్రాలుగా రూపొందించే దిశలో కార్యచరణ ప్రణాళిక రూపకల్పన జరగాలనా న్నరు.పై అన్ని రకాల పనులన్ని కుడా ఏక కాలంలో మందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ప్రస్ఫుష్టంగా కన్పించాలన్నారు.గ్రామాల్లో ఫ్రీ పాసెసింగ్ యూనిట్లు ముఖ్యమన్నారు.గిడ్డంగులుతో సహా ఈ యూనిట్లు యుద్ధప్రతిపాధికన ఏర్పాటు కావాలన్నారు.ఇదే సందర్భంలో పేమెంటు గేట్‌వే సెక్యూరిటీ అత్యంత ముఖ్యమన్నారు.బయ్యర్లు,రైతుల మధ్య చెల్లింపులు సక్రమంగా ఉండేందుకు అనువుగా ఒక పటిష్ట విధానం ఉండాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శనం చేసారు.బయ్యరు ఆర్డర్ చేయగానే మూడు,నాలుగు రోజుల్లో పంటల డెలివరీ అయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.లాజిస్టిక్స్ ఉండాలని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు. డెలవరీ చేయడానికి రైతులు ఇబ్బందులు పడకూడదన్నారు.అన్నింటికి మించి క్వాలిటీకి పెద్ద పీట వేయాలన్నారు.ప్రభుత్వం ఆదిశలో చర్యలను పకడ్బందిగా తీసుకుంటుందన్నారు. గడిచిన వ్యవసాయ తరుణాల్లో రూ.3000కోట్ల ధరల స్థీరికరణ నిధులతో ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు పంటలను కొనుగోలు చేసిందన్నారు.ఈ ఏడాది ధరల స్థిరీకరణ నిధికి రూ.3500కోట్లు కేటాయించింది,వ్యవసాయ ఉత్పత్తులన్నింటికి కనీస గిట్టుబాటు ధర చెల్లింపు జరగాలన్నారు.రైతులు తమ పంటలు అము్మకోవడానికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఇక మీదట ఉండవని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. వరదలకు,భారీ వానలకు తడిసిన పంటలను సైతం కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అవసరమైతే వ్యవసాయ ఉత్పత్తులు ఏ పరిస్థితుల్లో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని వెల్లడించారు.రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజన(మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు) సెంటర్లుగా తీర్చిదిద్దాలన్నారు. ఇందు కోసం రూ.9093కోట్లు వ్యయం అవుతుందన్నారు.ఎక్కడ,ఎందుకు వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రావడం లేదో అధికారులు గమనించాలన్నారు.దీనిపై ఆయా జిల్లాల్లో ఉన్న సంబంధిత జాయింట్ కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు.రేట్లు తగ్గించి ఇస్తున్న వారిపై జేసీలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధానంగా ఆయా పరిధి రైతుభరోసా కేంద్రాలు(ఆర్బీకెల)ల్లోని వ్యవసాయ సహాయకులు స్పందించి వ్యవసాయ ఉత్పత్తులకు ఎందుకు గిట్టుబాటు ధర రావడం లేదనే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఆయన నివేదికలు,సమాచారం ఆధారంగా ధరలను నియంత్రిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా గిట్టుబాటు ధరలు చెల్లించాలన్నారు.ఎంఎస్‌పీల కన్నా తక్కువ ధరకు ధాన్యం కొనుగోళ్ళు జరుగుతున్నాయనే ఆరోపణలు రాకూడదన్నారు.సీఎం యాప్( కాంప్రెనెన్సివ్ మానిటరింగ్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రొక్యూరుమెంటు) పనితీరు పూర్తి స్ధాయిలో ప్రయోజనకరంగా ఉండాలన్నారు.కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధర ఉందని ఆలర్ట్ వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లల్లో 30శాతం స్థానికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా చర్యలుచేపడుతున్నామన్నారు,

# సమర్పించిన సిఎం

≫ తరువాత సంప్రదాయకంగా జరిగే క్రతువుల్లో పాల్గొని తిరిగి నగరశివారుల్లోని తాడేపల్లిలోని తన ఇంటికి తరలివెళ్లారు. సిఎం జగన్ అమ్మవారిని దర్శించి వెళ్లిన తరువాత దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ భక్తులకు తన రాక అసౌకర్యం కలుగకూడదనే ఉద్దేశంతో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన వెంటనే వెళ్లిపోయారని తెలిపారు. ఈ సందర్భంలో భక్తులకు ఇబ్బంది కలుగలేదన్నారు.గతంలో గంటల తరబడి దర్శనాలు నిలిపివేసేవారన్నారు.ఈ ఏడాది భక్తులు ఎవ్వరు ఇబ్బంది పడకుండా తనకు దర్శనం కల్పించాలని సిఎం జగన్ ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ ఏడాది మూలా నక్షత్రం సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులు,ఇతర ప్రముఖులకు విఐపి దర్శనాలు నిలిపివేసామన్నారు

# తిరోగమనం

≫ సంబంధించిన ఎంబుక్ రికార్డులు చూపాలని కోరగా డీఈఈ, ఏఈఈలు వారు నేలచూపులు చూశారు. నీటి శుద్ధతను పరీక్షించే కిట్లు ఎక్కడున్నాయని ఎప్పుడెప్పుడు టెస్టులు చేస్తున్నారని అడగ్గా ఒకరి మోహాలు ఒకరు చూసుకోవడం వారి వంతైంది. మా ప్రభుత్వంలో ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి చేసిన స్కీమ్‌ను ఈరోజు బ్రష్టు పట్టించారని తత్ఫలితంగా ప్రజలు కష్టాలు అనుభవించాల్సి వస్తోందని వాపోయారు. స్కీమ్‌లో ఎంత మంది పనిచేస్తున్నారని ఒక్కొక్కరికి ఎంత జీతం ఇస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించగా ఒక కార్మికుడి 24వేలకుగాను 10వేల మాత్రమే ఇస్తున్నారని చెప్పగా కాంట్రాక్టర్ వారి శ్రమ దోచుకొంటుంటే మీరేం చేస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు కోర్టుకెళితే మీరే సమాధానం చెప్పాలన్నారు.

**ప్రజల డబ్బులు రూ.4.5 కోట్లు ఎక్కడున్నాయో చెప్పండి:**

ప్రజల నుండి డిపాజిట్ల రూపంలో వసూళు చేసిన డబ్బులు 4.5 కోట్ల రూపాయలు ఎక్కడున్నాయో చెప్పాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అధికారులను ప్రశ్నించగా వారు సమాధానం దాటు వేశారు. స్కీమ్ నిర్వహణకు ఉపయోగపడాల్సిన డబ్బులను ఇతర స్కీమ్‌లకు మళ్లించి ఉరవకొండ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ప్రజలకు సరఫరా చేస్తున్నది తాగునీరు కాదని విషపు నీళ్లని తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని తాగుతున్నందునే ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు.

**నీరు డిసెంబర్ వరకే సరిపోతే ఆపై నీళ్లు ఎక్కడి నుండి తెస్తారు?**

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో ఉన్న నీరు డిసె ంబర్ వరకు మాత్రమే సరిపోతే ఆపై ప్రజలకు నీటిని ఎక్కడి నుండి సరఫరా చేస్తారో ప్రభుత్వం, అధికార యంత్రాంగం చెప్పాలని ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్లు పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జన జీవనంతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఇక్కడి ఫిల్టర్ బెడ్లను చూస్తే స్పష్టమౌతోందన్నారు. ఫిల్టర్ బెడ్లు శుభ్రంచేసి సంవత్సరాలు గడిచిపోతుందని స్పష్టమౌతోందని ఇక్కడ ఎలాంటి రికార్డులు లేవని, నీటి టెస్టింగులు జరుగడంలేదని టెస్టింగ్ కిట్లు కూడా లేవన్నారు. మిగిలిన పక్షం రోజుల్లో పూర్తి సామర్థ్యంతో నీటిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నింపకపోతే ఇప్పుడున్న నీరు డిసెంబర్ వరకు మాత్రమే సరిపోతుందని వేల జనాభావున్న ఉరవకొండ, చుట్టుప్రక్కల గ్రామాలకు ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పవన్నారు. టిడిపి హయాంలో రోజు విడిచి రోజు నీరిచ్చామని ఇప్పుడు 12 రోజులకు ఒకసారి ఎండాకాలంలో నీరివ్వగా ఇప్పటికీ సరఫరా మెరుగుపడలేదన్నారు. యంత్రాంగం నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యం కొనసాగుతోందని గతంలో తాము పూర్తిగా అన్ని అంశాలపై పర్యవేక్షించేవారమని ఇప్పుడు ఎవరికీ పట్టడంలేదన్నారు. ఇప్పుడు మేల్కొనకపతే డిసెంబర్ నుండి కష్టాలు తప్పవని రాజకీయాలు పక్కనబెట్టి నీటి పంపింగ్ మెరుగు పర్చాలన్నారు.

గతంలో ఇలాంటి సమస్య వచ్చినపుడు తాము ఒక్కొక్కటి 25-30 హార్స్ పవర్‌గల 25 ట్రాక్టర్లు పెట్టి పైప్‌లైన్లువేసి 500 హెచ్‌పీతో సామర్థ్యంతో 12 రోజుల్లో ట్యాంకులను నీటితో నింపామన్నారు. యుద్ధప్రాతిపదికన స్పందించకుంటే ఉరవకొండతోపాటు విడపనకల్లు, వ జ్రకరూరు, కొనకొండ్ల ట్యాంకులు నింపలేర న్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, నూతేటి వెంకటేష్, దేవినేని పురుషోత్తం, వి.సుంకరత్నమ్మ, పి.రాజేష్, నెట్టం రాంబాబు, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, సీతారాములు, బి.యం. శివకుమార్, కె.ఖలంధర్, యం.రామాంజినేయులు, శంకర సుదర్శన్, ఈడిగ వేణుగౌడ్, ప్యారం భరత్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి టెస్టింగ్ ప్రయోగం నేడే

≫ రాకెట్ క్రూ మాడ్యూల్ అనే పరికరాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. ఈ క్రూ మాడ్యూల్‌లో ఎటువంటి ఉపగ్రహాలు ఉండవు. భవిష్యత్‌లో వ్యోమగాములు కూర్చునేందుకు ఉండే ఏర్పాట్లు అమర్చి ఉన్నారు. దీన్ని రాకెట్ అంతరిక్షంలోని 16.9 కిలోమీటర్ల దూరంలో విడిచిపెట్టాల్సి ఉంది. అక్కడి నుంచి ఈ క్రూ మాడ్యూల్‌కు అమర్చిన శక్తివంతమైన కవర్లు, అడాప్టర్లు వంటివి పనిచేసి పారాచూట్ల సహాయంతో క్షేమంగా దిగే సౌకర్యాలు అమర్చారు. శ్రీహరికోటకు కనీసం 10 కిలోమీటర్ల దూరంలో ఈ క్రూ మాడ్యూల్ పారాచూట్ల సహాయంతో భద్రంగా దిగితే దాన్ని నావిగేషన్ సిస్టం ద్వారా గుర్తించి ఓడలపై వెళ్లి తిరిగి భూమార్గాన్ని పట్టిస్తారు. వ్యోమగాములు తప్పించుకునేందుకు ఈ ఎస్కేప్ సిస్టం వంటి పరిశోధనలు మరో రెండు జరగాల్సి ఉంది. వీటితో పాటు కనీసం 20 పరీక్షలను మానవసహిత అంతరిక్ష యాత్రకు ముందు చేపడతారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత ముగ్గురు వ్యోమగాములతో కూడిన మన బాహుబలి రాకెట్ ఎల్‌విఎం మార్క్3 ద్వారా అసలు సిసలు అంతరిక్ష యాత్ర చేపడతారు. బహుశా 2025కు సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అంతరిక్షంలో కనీసం 400 కిలోమీటర్ల దూరం మనుషులు అంతరిక్షయానం చేసే గగన్‌యాన్ అది. మూడురోజుల పాటు వ్యోమగాములు అంతరిక్షంలో ఉండి తిరిగి క్షేమంగా రావాల్సి ఉంది. ఇటువంటి ప్రయోగాలు ఇతర దేశాలు, స్పేస్ ఎక్స్ వంటి ప్రైవేటు సంస్థలు ఇప్పటికే నిర్వహించి ఉన్నాయి. అయితే మనం మొట్టమొదటి గగన్‌యాన్‌కు ఎంతో జాగ్రత్తలు తీసుకొని పరిశోధనలు, పరీక్షలు పలుమార్లు జరిపి సిద్ధమవుతున్నారు.

**అంతరిక్షంలో స్పేస్ స్టేషన్**

అమెరికా, రష్యా, చైనాల తర్వాత అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసే దిశగా భారత్ మరో అడుగు ముందుకు వేస్తోంది. గగన్‌యాన్ ప్రాజెక్టు తర్వాత స్పేస్ స్టేషన్ ఏర్పాటు పూర్తి చేసి అనంతరం మానవుడిని నేరుగా జాబిల్లిపైకి పంపే ఘనతను సాధించాలని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇటీవల ఉన్నత స్థాయిలో సమావేశం నిర్వహించారు. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1 విజయం తర్వాత అలుపెరగకుండా శాస్త్రవేత్తలు ప్రతిష్టాత్మక ప్రయోగాలు ఒకవైపు చేపడుతూనే మరోవైపు అంతరిక్షంలో మానవ సహిత యాత్రలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. వీటన్నింటికీ తొలి అడుగుగా శనివారం చేపట్టే గగన్‌యాన్ టివి-డి1 ప్రయోగ విజయం మనకు అవసరమై ఉంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. గురువారం సాయంత్రం ఆయన నేరుగా మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. శుక్రవారం సాయంత్రం రాత్రి 7.30 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. పన్నెండున్నర గంటల కౌంట్‌డౌన్ తర్వాత శనివారం ఉదయం 8 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి గగన్‌యాన్ టెస్టింగ్ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. పూర్తిగా ద్రవ ఇంధనంతో రూపొందించిన ఒకే ఒక్క దశ కలిగిన ఈ రాకెట్ చిన్నదే అయినప్పటికీ భవిష్యత్‌లో పెద్ద ప్రయోజనాల కోసం ప్రయోగిస్తున్న కారణంగా శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు. ఈ ప్రయోగం కేవలం 9 నిమిషాలలోపే పూర్తయ్యేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో అంతరిక్షయానం చేయడంతో పాటు పారాచూట్ల సాయంతో క్రూమాడ్యూల్ పరికరం సముద్రంలోకి చేరే సమయం కూడా ఉంది. ఇంత తక్కువ వ్యవధిలో ప్రయోగం జరపడం ఒక విశేషం కాగా, సాధారణ రాకెట్లలాగా దూరప్రాంతాల వారికి ఇది కనిపించే అవకాశం తక్కువ. ఈ కారణంగా ఎక్కువమంది ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించే అవకాశం ఇస్రో కల్పిస్తోంది.



ఆసియా గేమ్స్ పతక విజేతలతో సీఎం జగన్

# సిఎం జగన్‌తో ఆసియా గేమ్స్ పతక విజేతల భేటీ

## నగదు ప్రోత్సాహకాలు ప్రకటించిన సిఎం

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడారంగంలో ప్రతిభకనపర్చడానికి ముందుకు వచ్చే ఆటగాళ్లకు ఎంతటి సహకారాన్నయినా ప్రభుత్వం అందిస్తోందని సిఎం జగన్ తెలిపారు. వారికి అవసరమైన శిక్షణకు అయ్యే ఖర్చును భరిస్తోందన్నారు. క్రీడల్లో రాష్ట్ర ప్రతిష్టతను విశ్వ విఖ్యాతం చేసే క్రీడాకారులకు అన్ని సదుపాయాలు, ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.ఆసియా క్రీడల్లో వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచి పతకాలు సాధించిన క్రీడాకారులు కోనేరు హంపీ,బి.అనూష, యర్రాజీ జ్యోతి తదితరులు మంత్రి ఆర్కే రోజాతో కలిసి సిఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.వారు సాధించిన పతకాలను సిఎం జగన్‌కు చూపించారు.జాతీయ,అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని సిఎం జగన్ హామీ చెప్పారు.ఆసియా క్రీడల్లో వారు సాధించిన విజయాలకు అభినందించారు. క్రీడా విధానాన్ని అనుసరించి టెన్నిస్ పతక విజేత మైనేని సాకేత్, రూ.20లక్షలు,విలు విద్యలో ఏకంగా మూడు పత కాలు సాధించిన వెన్నం జ్యోతికి రూ.90లక్షలు. బ్యాడ్మింటన్‌లో పతక విజేత కిదాంబి శ్రీకాంత్‌కు రూ.20లక్షలు,బ్యాడ్మింటన్‌లోనే రెండు పతకాలు సాధించిన ఆర్.సాత్విక్ సాయిరాజ్‌కు రూ.50 లక్షలు, అథ్లెటిక్స్‌లో పతక విజేత యర్రాజీ జ్యోతికి రూ.20లక్షలు,విలువిద్యలో పతకం సాధించిన బొమ్మదేవర ధీరజ్‌కు రూ.20లక్షలు, క్రికెట్ విజేత బి.అనూషకు రూ.30లక్షలు విడుదల చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు.క్రీడాకారులకు నగదు పురస్కారంతో పాటు గతంలో పతకాలు సాధించి నందుకు ఇచ్చే ప్రోత్సాహక బకాయిలు మొత్తం కలిపి రూ.4.29కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది.శాప్ ఎండీ ధ్యాన్యచంద్ర,అధికారి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'నమో భారత్'

≫ అనంతరం ప్రధాని మోదీ అందులో ప్రయాణించారు. స్కూల్ విద్యార్థులు, ర్యాపిడ్‌ఎక్స్ రైలు సిబ్బందితో ముచ్చటించారు. గంటకు 180 కి.మీ గరిష్ఠ వేగంతో దూసుకెళ్లేలా తీర్చిదిద్దిన ఈ రైలులో అధునాతన సదుపాయాలు ఉంటాయి. ఢిల్లీ-గాజియాబాద్-మేరట్ మధ్య రూ.30వేల కోట్లతో చేపట్టిన 'ప్రాంతీయ శ్రీఘ్ర రవాణా వ్యవస్థ' (రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్) కారిడార్‌లో సాహిబాబాద్-దుహై డిపో మధ్య ముందుగా 17 కి.మీ. దూరానికి ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది. నమోభారత్ రైళ్లలో అన్నీ ఏసీ పెట్టెలే ఉంటాయి. ప్రతి రైలులో 2ప్లస్2 తరహాలో సీట్లు ఉంటాయి.

## వారం - వర్జ్యం

తేది : 21-10-2023, శనివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
సప్తమి రా.9.53, పూర్వాషాఢ రా.7.54,
వ.శే.ఉ.7.31, వ.రా.3.30-5.02,
దు.ఉ.6.02-6.46
శుభసమయం ఉ.7.50-8.20, చిత్ర కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ధనలాభం పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. టెండర్లలో పాల్గొంటారు.

**మిథునం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. రెన్యువల్స్ లాభిస్తాయి.

**కర్కాటకం :** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం :** సూర్యనమస్కారాలు చేయండి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** అనుకోని అతిథులను కలిసి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**వృశ్చికం :** ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహపరుస్తాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**ధనుస్సు :** పనులు నెమ్మదిగా సాగుతాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మకరం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కుంభం :** పాత బాకీలు వసూలవుతాయి. జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం.

**మీనం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. సోదరుల నుండి ధన, వస్తులాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# భువనేశ్వరికి సంఘీభావం తెలిపిన పలువురు నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నారా భువనేశ్వరికి పలువురు టిడిపి నేతలు, వివిధ వర్గాల ప్రజలు సంఘీభావం తెలిపారు. శ్రీకాకుళం, నెల్లిమర్ల, విజయనగరం, గోపాలపురం, చిత్తూరు,నగరితో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చి భువనేశ్వరికి తమ మద్దతు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రభుత్వాన్ని ప్రజలు తప్పుబడుతున్నారని, అరెస్టు చేసి ఆరు వారాలవుతున్నా ఆధారాలు చూపించడం లేదన్న చర్చ ప్రజల్లో ఉందన్న విషయాన్ని భువనేశ్వరి దృష్టికి తీసుకొచ్చారు. భువనేశ్వరిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు, పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్, వివిధ జిల్లాల నుండి సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం రాజమండ్రిలోని ఉమా మార్కండేయ స్వామి, దేవీచౌక్‌లోని బాల త్రిపుర సుందరి దేవిని భువనేశ్వరి దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చిన్న రాజప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యాన్ని కలిగించేందుకే సైకిల్ ర్యాలీ

## - ఆర్‌పిఎఫ్ డిఎస్‌సి టి.మురళీకృష్ణ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 20 ప్రభాతవార్త** ఈ నెల 21న జరగనున్న పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోవడంతోపాటు, సమాజంలో నెలకొన్న అపరిశుభ్రత, బాలలపై చిత్రహింసలు వంటి రుగ్మతలను, రూపు మార్చేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా రైల్వే రక్షక దళం సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందని రైల్వే ఆర్‌పిఎఫ్ డిఎస్‌సి టి.మురళీకృష్ణ వెల్లడించారు. పది మంది సభ్యులు గల తమ సైకిల్ ర్యాలీ బృందానికి, ఈ నెల 17న సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే జోనల్ ఆర్‌పిఎఫ్ శిక్షణ కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఐజి/ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ఆరోమా సింగ్ ఠాకూర్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించగా, ర్యాలీ మాత్రం ఈ నెల 18 బుధవారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిరవధికంగా కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్‌ప్రాంగణం, స్మారక జాతీయ పతాకం వద్ద ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, రైల్వే ఎస్పీ చౌడేశ్వరి, సీనియర్ డిఎస్‌టిటిఇ వై.పి.సింగ్, ఎఎస్‌సిబిపి మిశ్రా, డిఎస్ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, ఎస్ఎంఆర్ జార్జ్ డానియల్, జిఆర్‌పిఆర్‌పి నాగేష్‌బాబు, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులు, సైకిల్ ర్యాలీలో పాల్గొన్న వారివారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ర్యాలీకి నాయకత్వం వహించిన డిఎస్‌సి మురళీ కృష్ణ మాట్లాడుతూ.. తొలిరోజు అయిన ఈ నెల 18న 176 కిలోమీటర్లు, రెండవ రోజు 19న, 110 కిలోమీటర్లు, మూడవ రోజు అయిన 20న శుక్రవారం 74 కిలోమీటర్లు వెరసి మొత్తం 360 కిలోమీటర్ల మేర సైకిల్ ర్యాలీని తమ బృందం విజయవంతంగా పూర్తి చేయడం ఆనందదాయకమన్నారు. సైకిల్ ర్యాలీ స్ఫూర్తి దాయకమని పేర్కొంటూ, రానున్న రోజుల్లో జరిగే ర్యాలీలో తాము సైతం పాల్గొంటామని రైల్వే ఎస్పీ చౌడేశ్వరి, సీనియర్ డిఎస్‌టిఇ సింగ్‌లు తెలిపారు. టి.మురళీకృష్ణ (డిఎస్‌సి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీలో, వెంకటేశ్వరరావు (డీజిల్ షెడ్ డిఎంఎం), పట్టణ ప్రముఖ ఆర్థోసర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఐపిఎఫ్‌లు బెనయ్య, రమేష్ గౌడ్, ఎస్ఐపిఎఫ్‌సాయికిరణ్, ఎఎస్ఐపిఎఫ్‌లు డీజిపి కుమార్, అబ్రహం, డిఎస్‌సి కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్ ముజరఫర్, ఫిజికల్ డైరెక్టర్ గోపిలను రైల్వే ఎస్పీ చౌడేశ్వరి, అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎ స్ఐపిఎఫ్‌లు ఆనందప్ప, జయప్రకాష్‌రెడ్డి, లక్ష్మి తిరుమల,రహీం, యోగా మాస్టర్ మునిస్వామి, అధిక సంఖ్యలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైఎస్సార్సీ ముఠా దోపిడీ రూ.3.20 లక్షల కోట్లు

## ప్రభుత్వానికి పావలా వస్తే .. తాడేపల్లి ప్యాలెస్‌కు ముప్పావలా ఆదాయం - ప్రభుత్వ సొమ్ము జీతంగా తీసుకునే సిఐడి అధికారులు చంద్రబాబుపై ఎలా విమర్శలు చేస్తారు - టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నాలుగున్నరేళ్లలో వైసిపీ రూ.3.20 లక్షల కోట్లు రూపాయలు దోచుకుందని ఆ సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిందని టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. జగన్ అవినీతిపై టిడిపి వచ్చాక విచారణ చేయిస్తామని, తప్పుడు కేసులు కాకుండా వాస్తవాలు వెలికి తీస్తామని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలోని విద్యానగర్‌లో లోకేష్ క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వానిది సంక్షేమం కాదు.. సంక్షోభం .కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులకు వచ్చిన లక్షా పదివేల కోట్లను పక్కదారి పట్టించారు. గ్రామ పంచాయతీలకు చెందిన రూ. 8,600 కోట్లు, నరేగాలో రూ.32వేల కోట్లు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. రూ.42వేల కోట్లతో రెండు విడతల్లో పూర్తవ్వాల్సిన జల్ జీవన్ మిషన్ ఆగిపోయిందని ఆరోగ్య సురక్ష కేంద్ర పథకం దాన్ని జగనన్న సురక్ష అంటూ రబ్బర్ల కట్ చేయిస్తున్నారని, లిక్కర్‌లో యేడాదికి రూ.6వేల కోట్లు దోచుకున్నారన్నారు. రూ.3వేలు చొప్పున పెన్షన్ ఇస్తానని వాగ్దానం చేసి ఆఖరి విడత కూడా పెంచలేదని, 60 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు రూ.22వేల కోట్లు నష్టపోయారని, ఇసుకకు రసీదు ఇవ్వకుండా దొంగ వే బిల్లులు ఇస్తున్నారని, ఇసుకలో రూ.25వేలు కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. రూ.54వేల కోట్లు



విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడమే కాకుండా.. విద్యుత్ కొనాలన్న నెపంతో రూ.25వేల కోట్లు దోచుకున్నారని, బొగ్గు, విద్యుత్ కొనుగోలుకు అధికంగా డబ్బులు చెల్లిస్తున్నారని ప్రభుత్వానికి పావలా ఆదాయం వస్తే.. తాడేపల్లి ప్యాలెస్‌కు ముప్పావలా వెళ్తోందన్నారు. విశాఖ కేంద్రంగా భూకబ్జాలు విచ్చల విడిగా జరుగుతున్నాయని, భూ రికార్డులు తారుమారు చేస్తున్నారని వైసిపి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డే స్వయంగా చెప్పారని, పది లక్షలు విలువ చేసే భూమిని రూ.50లక్షలు పెట్టి కొని ఇళ్ల పట్టాలంటూ దోచుకున్నారని ప్రజల్ని తప్పుదారి పట్టించడం కోసమే చంద్రబాబును జైల్లో పెట్టించారన్నారు. ఏ కాంట్రాక్టర్‌ను, కదిలించినా పనులు చేయడం లేదని .. పులివెందుల బ్యాచ్‌కు మాత్రమే పనుల బిల్లులు చెల్లిస్తున్నారని విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని నీటిపారుదల రంగం కుదేలై పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు 9గంటలు విద్యుత్ ఇవ్వాలని నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# వేదాల్లో అనంతమైన విజ్ఞానం

## ఆచార్య దేవనాథన్

**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** మనపూర్వీకులు అందించిన వేదాల్లో అనంతమైన విజ్ఞానం దాగి వుందని బెంగుళూరులోని సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కెవి దేవనాధన్ తెలిపారు. వేలసంవత్సరాల క్రితమే సూర్యమండలం, భూమ్యాకర్షణ,గణితం, ఖగోళశాస్త్ర సంబంధిత విషయాలు వేదాల్లో తెలియజేశారని తెలిపారు. ఆదునిక వైద్యశాస్త్రానికి అందని ఎన్నో చికిత్సలను వేదాల్లో పొందు పరిచారని చెప్పారు. వర్షాలు, గ్రహణాల రాక, పశుపక్ష్యాదులకున్న శక్తులను వీటిలో తెలిపారని వివరించారు. శుక్రవారం ఉదయం తిరుమల నాదనీరాజన వేదికపై శ్రీనివాస వేదవిద్వత్ సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ అమృతత్వాన్ని, ఆనందాన్ని, ధైర్యాన్ని అందించే ఎన్నో విషయాలు వేదాల్లో ఉన్నాయని వివరించారు. ముందుగా చతుర్వేద పండితులు వేదపారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఉన్నత వేద అధ్యయనసంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ళవిభీషణశర్మ పాల్గొన్నారు.

# శేషాద్రివాసునికి రేపు స్వర్ణరథోత్సవం

**తిరుమల,అక్టోబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలకొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీని వాసుడి నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో మరో ముఖ్య మైన ఘట్టం స్వర్ణరథోత్సవం. ఎంతో పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న తొమ్మిదిరోజుల బ్రహ్మోత్స వాలలో ఎనిమిదవరోజు ఉదయం బంగారుదేవుడి బంగారురథోత్సవం జరుగుతుంది. సాక్షాత్తు శ్రీనివాసుడే స్వయంగా తిరుమలలో జరిగే కార్య క్రమాలను గమనిస్తారని పురాణాల్లో పేర్కొన బడింది. ఉభయదేవేరులతో మలయప్పస్వామి బంగారు రథంపై అధిష్టింపజేస్తారు. ఆలయ మాఢవీధులలో భక్తులే గుర్రాలుగా ఈ స్వర్ణరథాన్ని లాగి భక్తిపారవశ్యులవుతారు. శ్రీవారికి ఆలయం వద్ద నుండిఆలయతిరుమాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పిస్తారు. నాలుగు బంగారుగుర్రాలు పూన్చిన బంగారురథంపై ఏడుకొండలదేవుడు విహరించనున్నాడు.

# సమష్టిగా పని చేద్దాం: జగనన్నను మళ్లీ సిఎం చేద్దాం :ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** వైకాపా నాయకులు, శ్రేణులు,కార్యకర్తలు సమిష్టిగా పని చేసి మళ్ళీ జగనన్నను సిఎం చేసుకుందామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం రాత్రి పార్టీ



మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి సమీక్షలో ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

కార్యాలయంలో ఏర్పాటు చేసిన మళ్ళీ జగనన్నే సిఎం ఎందుకు కావాలనే పిలుపు మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంఎల్‌సి డాక్టర్‌సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు.ఈ సభలో మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో రాబోవు ఎన్నికల్లో వైకాపా విజయదుంధుభిమోగించనున్నట్లు తెలిపారు.మరో సారి జగనన్న ముఖ్యమంత్రి కావటం తథ్యమన్నారు. ఇంటింటా అభివృద్ధి కార్యక్రమాలు ప్రచారం జరగాలి: గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని రీతిలో వైకాపా సారధ్యంలో అభివృద్ధి పరుగులు తీస్తుంది. పరిశ్రమలను తీసుకురావటంలో ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేయటంలో తిరుగులేకుండా నిర్వహిస్తున్నారు. అంతేకాక జగనన్న పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి ఖాతాల్లో సరాసరి జమచేస్తున్న ఘనత జగనన్నదే అన్నారు. మరి మనం చేస్తున్న మంచి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం మంచి చేయటమే కాదు. చేసిన మంచిని ప్రచారం చేసుకోవాల్సి ఉందన్నారు.విస్తృతంగా ప్రచారం చేయటంలో గ్రామ మండల,నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు భాగస్వాములు కావాలని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన ఇంటింటికి పథకాలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు తాము అలుపు లేకుండా నిర్వహించామన్నారు. జగనన్న కుల మతాలు,పార్టీలు చూడకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు పచ్చ చొక్కాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడేదన్నారు.కానీ మన ప్రభుత్వం పథకాలు ప్రతి ఇంటికి చేరుతుందన్నారు. ప్రజలకు వారి మీద నమ్మకం కోల్పోయి గద్దె దించారన్నారు.2014-19లో చంద్రబాబునాయుడు ఇచ్చిన 600 హామీలు నెరవేర్చలేదన్నారు.కానీ జగనన్న ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేసారన్నారు.జగనన్న నవరత్నాల హామీలను ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు.షెడ్యూల్ ప్రకారం గ్రామ సచివాలయ స్థాయిలో వైయస్ఆర్‌సిపి జెండా ఎగురవేసి పల్లె నిద్ర చేపట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు,గృహసారధులు, మండల కన్వీనర్లు అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో తల్లీకుమార్తె మృతి

**శ్రీకాకుళం, అక్టోబర్ 20 ప్రభాతవార్త** విద్యుదాఘాతంతో తల్లీకుమార్తె మృతి చెందిన ఘటన శ్రీకాకుళం రూరల్ ఆదిత్యనగర్ కాలనీలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు మేరకు స్థానిక ఆదిత్య కాలనీ 5వ లైన్‌లో కేశవశెట్టి పార్వతి (45) తన కుమార్తె దీప్తి (18)తో కలిసి నివాసం ఉంటుంది. పార్వతి ఖాజీపేట సచివాలయం పరిధిలో ఔట్‌సోర్సింగ్‌లో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తుంది. దీప్తి నగరంలోని ఓ నర్సింగ్ కళాశాలలో చదువుతుంది. అయితే గురువారం రాత్రి 9.45 గంటల సమయంలో దుర్గాదేవి దర్శనానికి వెళ్లిన వీరిద్దరూ ఇంటికి వచ్చారు. అదే సమయంలో ఇంటి పెరటిలో ఐరెన్ తీగలపై ఆరేసిన బట్టలు తీయడానికి వెళ్లిన పార్వతి విద్యుత్ షాక్‌కు గురై కొట్టుకుంటుంది. ఇది చూసిన దీప్తి వెళ్లి తల్లిని పట్టుకోగానే తాను కూడా విద్యుత్ షాక్‌కు గురైంది. వారి కేకలు విన్న స్థానికులు అక్కడికి చేరుకుని ఐరెన్ తీగలు తప్పించి 108 వాహనానికి సమాచారం అందించారు. వాళ్లు వచ్చి చూసేసరికి వారిద్దరూ మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రిమ్స్ మార్చురీలో ఉంచి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం అందించారు. అయితే లైన్‌మెన్‌లు కమలహాసన్, లక్ష్మీనారాయణ మృతురాలి ఇంటికి వెళ్లి పరిశీలించగా ఇల్లంతా కరెంట్ వ్యాపించినట్లు గుర్తించారు.

# అలంపూర్ జోగుళాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు

## సమర్పించిన కర్నూలు కలెక్టర్ డా.సృజన

**కర్నూలు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** అలంపూర్ శ్రీ జోగుళాంబ అమ్మవారికి కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పట్టువస్త్రాలు సమర్పించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రంలో అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున కర్నూలు జిల్లా కలెక్టర్ పట్టు వస్త్రాలను సమర్పించారు.. ప్రతి ఏటా పట్టు వస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లిదండ్రులు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బలరామయ్య, సుగుణ, అత్త మామలు శంకర్ రెడ్డి, సుహాసిని, భర్త రవితేజ, కుమారుడు విహాన్, ఇతర బంధు మిత్రులతో కలిసి కలెక్టర్ పూజలు చేశారు. తొలుత శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చిన్ని కృష్ణ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్, కర్నూలు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు కలెక్టర్ దంపతులు, కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తొలుత శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామికి పూజలు, అభిషేకం చేశారు. అనంతరం శ్రీ జోగుళాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.. అర్చకులు ఆశీర్వచనం అందచేసిన అనంతరం శ్రీ జోగుళాంబ బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు..

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఎస్వీమ్యూజియం: అధికారి కృష్ణారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దేశవిదేశాల్లోని భక్తులు దర్శించుకుని పరవశం చెందినంత మాదిరిగా తిరుమలలోని ఎస్వీమ్యూజియం సందర్శన కూడా



సంతృప్తికలిగించేలా తీర్చిదిద్దడం జరుగుతోందని ఎస్వీమ్యూజియం అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. స్టేట్ ఆఫ్ ఆర్ట్‌టెక్నాలజీని వినియోగించి 3డి,7డి హంగులతో టిసిఎస్ 14, మ్యాప్ సిస్టమ్స్ 5 మొత్తం కలిపి 19 గ్యాలరీలతో ఎస్వీమ్యూజియం ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో తిరువీధులు,తిరుమల ఆలయ అనుభూతి, వాహనసేవలు, స్వామివారిసేవలు,సప్తగిరుల గ్యాలరీలు ఉన్నాయని, వీటిని బెంగుళూరుకు చెందిన మ్యాప్ సిస్టమ్స్ సంస్థ అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో భాగంగా వివిధ విభాగాల అభివృద్ధిపై మీడియాకు వెల్లడించడంలో శుక్రవారం ఉదయం తిరుమల ఎస్వీమ్యూజియం ఆధునీకరణ, అభివృద్ధి గురించి కృష్ణారెడ్డి వెల్లడించారు. టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమ, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్‌తో కలసి ఆయ న మాట్లాడుతూ మ్యూజియం గ్రౌండ్ ఫ్లోర్‌లో శ్రీవేంకటేశ్వరుడు, రాతివిగ్రహాలు, కాంస్యవిగ్రహాలు, దారువిగ్రహాలు, అన్నమయ్యరాగిరేకులు, పూరాతన నాణేల గ్యాలరీలు ఉన్నాయన్నారు. మొదటిఫ్లోర్‌లో ఆలయ శిల్పకళావైభవం, భక్తాగ్రేసరులు, వారి సేవలు, యుద్ధపరికరాలు, సంగీత వాయిద్యాలు, పూజాసామాగ్రి గ్యాలరీలు అద్భుతంగా అబ్బురపరిచేలా ఉన్నాయన్నారు. రెండవఫ్లోర్‌లో విరాట్ పురుషుడు బ్రహ్మ,మహేశ్వరులు, రుగ్వేదం, గ్యాలరీలు ఉన్నాయి. మూడవఫ్లోర్‌లో బ్రహ్మాండ గ్యాలరీ కొలువై ఉంది. మ్యూజియం పైభాగంలో 17పెద్ద గోపురాలు ఉన్నాయన్నారు. తాళ్ళపాకఅన్నమయ్య, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ,పురందరదాస, రామానుజాచార్యులు, శంకరాచార్యులు, మధ్వాచార్యులుతోబాటు రామాయణ,మహాభారతం,భగవద్గీత వంటి మహాగ్రంధాలకు సంబంధించిన ఆసక్తికరమైన అంశాలను ప్రదర్శించినట్లు చెప్పారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న ఈ మ్యూజియం అభివృద్ధి పనులు ఈ ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తవుతాయన్నారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



# అలరించిన సాంస్కృతిక వైభవం

**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో అంగరంగవైభవంగా జరుగుతున్న శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు ఉదయం వివిధ రాష్ట్రాల కళాకారులు చేపట్టిన సాంస్కృతిక వైభవం భక్తులను కళ్ళకు కట్టిపడేసింది. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 12కళాబృందాల్లో 305మంది కళాకారులు పాల్గొని సంగీత, నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవశింపజేశారు. మహారాష్ట్ర థానే ప్రాంతానికి చెందిన సెల్వరాజ్ బృందం ప్రదర్శించిన గోందల్ నాట్యవిన్యాసం భక్తులను సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తింది. 20 సంవత్సరాల లోపు యువతీయువకులు మెరుపు వేగంతో అనేక గతులలో నృత్యాన్ని ప్రదర్శించి ఔరా అనిపించారు. ఎస్వీసంగీత నృత్యకళాశాల విద్యార్థులు ప్రదర్శించిన శ్రీరామపట్టాభిషేకం కనువిందు చేసింది. తణుకుకు చెందిన ఎన్.రాధిక ఆధ్వర్యంలో నృత్యప్రదర్శన, తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన ఎన్.సరస్వతి బృందం డప్పుల నృత్యం, కర్నాటకకు చెందిన జ్యోతి ఎన్.హెగ్డే దాససంకీర్తన నృత్యం అలరించాయి. విశాఖపట్నంకు చెందిన డివిఎల్ శిరీష బృందం కోలాటం,రాజమండ్రికి చెందిన డి.గాయత్రి బృందం ప్రదర్శించిన గోపికాకృష్ణుల నృత్యప్రదర్శన, విశాఖకు చెందిన బి.సాయిరోజాకుమారి కోలాటం, విజయవాడకు చెందిన వై.వనజ బృందం కోలాటం, తిరుమల బాలాజీనగర్‌కు చెందిన కె.శ్రీనివాసులు బృందం కోలాటం ఆకట్టుకున్నాయి.

# పుష్పపల్లకిలో దేవేరులతో పురుషోత్తముడు

**తిరుమల,అక్టోబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం సప్తగిరుల్లో కన్నుల పండువగా జరుగుతున్న నవరాత్రి బ్రహ్మోత్స వాల్లో ఆరవరోజు సాయంత్రం పుష్పప్రియుడు శ్రీవేంకటేశ్వరుడు శ్రీకృష్ణుడి అలంకారంలో ఉభయదేవేరులతో కలసి పుష్పపల్లకిపై ఊరేగాడు. తిరుమలగిరుల్లో పుష్పాలు అన్నీ శ్రీవారిసేవకే. అందుకే ఇక్కడ ఆలయం లోనికి వెళ్ళేసమయంలో మహిళా భక్తులు ఎవరూ పుష్పాలు ధరించరు. శుక్రవారం సాయంత్రం మలయప్ప స్వామి శ్రీదేవి భూ దేవులతో కలిసి సువాసనలు వెదజల్లే పుష్ప



పల్లకిని వాహనంగా చేసుకుని భక్తులను ముగ్ధమనోహరుల్నిచేశాడు. వాహనమండపం నుండి సాయంత్రం 4గంటలకు బయలుదేరిన పుష్పపల్లకి ఆలయ నాలుగు మాడవీధుల్లో వివహరించి భక్తులకు దర్శన మిచ్చారు. దాతలు ఇచ్చిన సహకారంతో తమిళనాడుచెన్నై,బెంగుళూరు ప్రాంతాల నుండి వచ్చిన పలురకాల సువాసనల పుష్పాలతో పుష్పపల్లకిని అందంగా తయారుచేశారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# హనుమంతునిపై కోదండరాముడు అభయం



**తిరుమల,అక్టోబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించి భక్తకోటిని కటాక్షిస్తున్న ఏడుకొండలవాడు నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు శుక్రవారం ఉదయం కోదండరాముని అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చాడు. శ్రీరాముడికి హనుమంతుడు అత్యంత విశ్వాసపాత్రుడు. ప్రియదాసభక్తుడైన ఆంజనేయుడిపై కోదండరాముడుగా మలయప్ప ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు. బ్రహ్మోత్సవాలలో ఉదయం నిత్య కైంకార్యలు పూర్తిచేసుకు న్న తరువాత మలయప్ప స్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని హనుమంతవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి వాహనంముందు భక్తులు ఆదప మొక్కులవాడా....గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. ఆంజనేయుడు కోదండరాముని మూపునవహించి తిరువీధులలో దర్శనమివ్వడం భక్తకోటికి ఆనందంకలిగించింది.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ, డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

# గజవాహనంపై శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** గజరాజరక్షకుడు గోవిందునికి తిరుమలలో జరుగుతున్న నవరాత్రిబ్రహ్మోత్సవాలలో ఆరవరోజు శుక్రవారం రాత్రి గజవాహనంపై గజేంద్రమోక్షకుడు భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయం నుండి మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని గజవాహనంపై అధిరోహింపజేశారు.

కర్పూరహారతులిచ్చి రాత్రి వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. గజవాహనంపై శ్రీనివాసప్రభువు భక్తులను కటాక్షించాడు.

# ఊంజల్‌సేవలో భక్తి గీతాల ఆలాపనకు దరఖాస్తులు



**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుమల శ్రీవారి ఆలయం,తిరుపతి గోవిందరాజస్వామి ఆలయాల్లో నిర్వహించే ఊంజల్‌సేవలో భక్తిగీతాలు ఆలపించడానికి ఔత్సాహికులైన గాయనీగాయకులను ఎంపిక చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టిటిడి తెలిపింది. స్వామివారి సేవలో తరించాలనుకునే భక్తులకు అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ఈ దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. టిటిడి అధికారిక వెబ్‌సైట్ యావ్స్.తిరుమల.ఓఆర్‌జి/డిఎన్‌పి/ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. ఆఫ్‌లైన్, ఇతర మాధ్యమాల ద్వారా పంపే దరఖాస్తులుఅంగీకరించబడవు. కళాకారులు అక్టోబర్ 21వతేదీ నుండి నవంబర్ 14వతేదీ లోపు ఆన్‌లైన్‌ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న గాయనీగాయకులకు నవంబర్ 24వతేదీ నుండి 28వరకు తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఉదయం 9గంటల నుండి రాత్రి 10గంటల వరకు ఎంపిక పరీక్షలు నిర్వహిస్తారు. ఎంపికలో పారదర్శకత పాటించడం కోసం ఎస్వీబిసి ద్వారా ఈ కార్యక్రమం చిత్రీకరిస్తారు. దరఖాస్తుచేసుకున్న గాయనీగాయకులు వారికి కేటాయించిన సమ యానికి హాజరుకావాలని దాససాహిత్య ప్రాజెక్టు కోరింది. ఈ ప్రక్రియకు సంబంధించి టిటిడి ఎలాంటి ఏజెంట్లు, ప్రతినిధులను నియమించ లేదని, మోసగాళ్ళను నమ్మి మోసపోవద్దని హెచ్చరించింది. మరిన్ని వివరాలకు టిటిడి అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ప్రాజెక్టు స్పెషల్ అధికారి ఆనందతీర్థాచార్యులు తెలిపారు.


వార్త

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు. -రూసో

# ఆరాటమే కానీ పోరాటమేది?


మాదకద్రవ్యాల వ్యసనం వినాశానికి దారి తీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని దశాబ్దాల కాలం నుండి పాలకులు పదేపదే చెబుతున్నా అంతకు రెట్టింపు స్థాయిలో విస్తరించిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం ఇరవైఏళ్ల లోపు పిల్లలపై తీవ్రప్రభావం చూపుతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడా, అక్కడా అనికాదు. ఇటు తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా దేశ వ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచస్థాయిలో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి.విదేశాల నుండి భారత్‌లోకి భారీఎత్తున మాదకద్రవ్యాలు దిగుమతి అవుతున్నాయని వాటిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పాలకులు పదేపదే చెబుతున్నారు. ముంబయిలో మొన్న ఆ మధ్య వెయ్యి కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు. కొందరు వ్యక్తులను అరెస్టుచేశారు. హైదరాబాద్‌లో ఏకంగా వందకోట్ల రూపాయలకుపైగా విలువ చేసే మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. నగరశివారులోని ఒక పారిశ్రామికప్రాంతంలో ఒక ల్యాబ్‌లో మాదకద్రవ్యాలను తయారు చేస్తున్న ముఠాను డైరెక్టరేట్ ఆఫ్‌రెవెన్యూ ఇంటెలిజెన్స్(డిఆర్‌ఐ) పట్టుకున్నారు. ఒక ప్రయోగశాలను అద్దెకు తీసుకొని నిందితుడు మాదకద్రవ్యాలను తయారు చేసి సరఫరా చేస్తున్నట్లు బయటపడింది. వాస్తవంగా 2017లోనే ఈ మాదకద్రవ్యాల కేసులోనే పట్టుబడి జైలుకు వెళ్లిన నిందితుడు శిక్ష అనుభవించిన తర్వాత అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. మనదేశంలో పట్టుబడుతున్న ముఠాలకు విదేశాల్లోని బల్క్‌మాఫియాలతో సంబంధాలు ఉన్నట్లు అనేకసార్లు అధికారుల దర్యాప్తులో వెలుగుచూసింది. దేశవ్యాప్తంగానేకాదు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాపారం విస్తరిస్తూనే ఉంది. అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం ఆందోళన కలిగిస్తున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్,బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు పది, పదిహేనువందల టన్నుల వరకు ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. గత పదేళ్లుగా ఎన్నోసార్లు కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పోలీసులకు పట్టుబడ్డాయి. ఇందులో కొందరి పెద్దల పేర్లు ప్రధానంగా సినీ ప్రముఖుల పేర్లు కూడా వెలుగుచూశాయి. ఇక మాదకద్రవ్యాల వ్యాపారంలో నైజీరియన్‌లు కీలకపాత్ర వహిస్తున్నట్లు పట్టుబడుతున్న కేసులే స్పష్టం చేస్తున్నాయి. జైలు శిక్ష అనుభవించి తిరిగి వచ్చిన వారు తిరిగి అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కేసుల నుంచి బయటపడుతున్నారు. అంతేకాదు అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. మరెన్నో కేసులు దర్యాప్తుల పేరుతో ఏళ్లతరబడి ఫైళ్లల్లో నిద్రపోతున్నాయి. మానవజాతిని ప్రధానంగా యువత భవిష్యత్‌ను అంధకారంలోకి నెడుతున్న ఈ రక్కసి విషయంలో నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం సమంజసంకాదు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా లాంటి రాష్ట్రాలనుంచి కూడా పెద్దఎత్తున మాదకద్రవ్యాలు నగరానికి చేరుకుంటున్నాయి. ఇనుప స్తంభాల్లో గంజాయి నింపి బయటకు కన్పించకుండా నట్లు ,బోల్టులతో బిగించి ఆపైన వెల్డింగ్ చేసి ఒడిశానుంచి పాతబస్తీకి కోటి రూపాయలకుపైగా విలువైన 430కిలోల గంజాయిని రాచకొండ పోలీసులు తాజాగా గురువారం నాడు పట్టుకున్నారు. మొత్తం మీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ముఖ్యంగా ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారంటే ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ఈ మత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు ఆ తల్లిదండ్రులు పడుతున్న వ్యయప్రయసలు అన్నీఇన్నీకావు. అలా మాన్పించే ప్రయత్నంలో వారు పిల్లలను డాక్టరు దగ్గరకు తీసుకుపోకుండా ఉండలేరు. ఆ విషయం కాస్త పోలీసుల కంటపడితే ఎలాంటి కేసులు ఎదుర్కోవల్సి వస్తుందనే భయంతో ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. ఇక గంజాయి సాగు గూర్చి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో.ఉత్తరాంధ్ర జిల్లాల్లో అటవీ ప్రాంతంలో గంజాయిసాగు విస్తరించిపోతున్నది. ఎకరాల కొద్దీ గంజాయి సాగుచేసి ఒక వ్యూహం ప్రకారం రవాణా చేసి నగరాలకు చేరుస్తున్నారు. నిన్నగాక మొన్న తెలంగాణలో దాదాపు వెయ్యి కిలోలకుపైగా గంజాయి పట్టుబడింది. ఇలా ప్రతిరోజూ ఏదోఒకచోట తెలుగు రాష్ట్రాల్లో ఈ గంజాయి పట్టుబడుతూనే ఉంది. ముఖ్యంగా మొన్న కరోనా సమయంలో మాదకద్రవ్యాల వ్యాపారం ఊహకందకుండా పెరిగిపోయింది. మాదకద్రవ్యాల మత్తు కారణంగా నేరాలు పెరిగిపోతున్నాయి. ప్రమాదాలు చోటు చేసుకోవడానికి కూడా ఇదొక కారణం. మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలోచూపాల్సిన తరుణమిది. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉందనే విషయం కేంద్ర, రాష్ట్రాల పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే సమాజానికి అంత మేలు. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతంతా పాలకులపై వదిలివేయకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

ఒక కంటితో నిద్రపోతూ మరో కంటితో శత్రువులను కనిపెట్టి ఉండే ఎలుగుబంటిలా రాజు శత్రువులపట్ల ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి.



శ్రీకృష్ణదేవరాయలు

ఏ విషయాన్నయినా అంకెలతో సమర్థించవచ్చు అంటాడు చతురతగల రాజనీతిజ్ఞుడు.



థామస్ కార్లైల్

## ప్రజావాక్కు

### పెరుగుతున్న ఫిర్యాదులు

తెలంగాణ రాష్ట్రంలో అక్టోబరు 9వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి పోలీసు అధికారులందరూ తనిఖీల్లో నిమగ్నమయ్యారు. అక్రమంగా నగదు, బంగారం మొదలైన వాటి తరలింపును అడ్డుకునేందుకు రాత్రిపగలు అనే తేడా లేకుండా ప్రతిరోజూ మూడు లేదా నాలుగు షిఫ్టుల్లో డ్యూటీలో ఉండి తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి విస్తృతంగా తనిఖీలుచేపడుతున్నారు. కానిస్టేబుల్ అధికారి స్థాయి నుంచి మొదలు ఎస్సై, సీఐ, డిసిపి మొదలైన అధికారులందరూ చెకింగ్ పనుల్లో ఉండడం వల్ల పోలీసు స్టేషన్లలోఅధికారులెవ్వరూ అందుబాటులో ఉండడంలేదు.అందువల్ల ఫిర్యాదుల కోసం స్టేషన్‌కి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం టైప్ రైటర్‌లు తప్ప మిగితా సిబ్బంది ఎవరూ ఉండకపోవడంతో పోలీసు స్టేషన్లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అందువల్ల బాధితుల ఫిర్యాదులను స్వీకరించి వాటిని నమోదుచేసివిచారణ జరిపే అధికారులే కరవయ్యారు. కావునతగినసిబ్బంది స్టేషన్‌లో ఉండేవిధంగాచర్యలు చేపట్టాలి.

-శ్రావన్ కూరపాటి, హైదరాబాద్

### పాతపెన్షన్ విధానానికే ఓటు

మెరుగైన పెన్షన్ విధానం కోసం సిపిఎస్ వద్దని ఒపిఎస్ అమలు చేయాలని దేశంలోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఉద్యోగులు,ఉపాధ్యాయులు పోరాటాన్నికొనసాగిస్తున్నారు.ఉద్యోగ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కోసం పాతపెన్షన్ విధానంకావాలని ఉద్యోగులు,ఉపాధ్యాయులుడిమాండ్ చేస్తుండగాఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం మాత్రం పాతపెన్షన్ విధానం అమలు చేయడం వీలుకాదని చెబుతోంది. ఎన్నికల ముందు సిపిఎస్ రద్దుచేస్తామని ఇచ్చిన హామీని పక్కనపెట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒపిఎస్ అమలు చేస్తామన్న పార్టీకే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఉద్యోగ,ఉపాధ్యాయసంఘాలు పిలుపునిస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

ఎపి ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్యస్కీమ్ వర్తింప చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది.హెల్త్‌కార్డులజారీపైప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింప చేసే ఇతర స్కీముల్లాగే ఆదర్శ పాఠశాలల సిబ్బందికి కూడా అన్ని స్కీములు వర్తింప చేయాలి.

-పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

### ఆహార భద్రత తనిఖీ చేపట్టాలి

నిత్యవసర సరుకులు, వస్తు సామాగ్రిని జనం, ప్రతి ఒక్కరూ వారి అవసరాలకు తగ్గట్టు కొనగోలు చేస్తారు. అది సాధారణ రోజుల్లో కంటే పండుగలు, పర్వదినాల్లో ఎక్కువగా కొంటారు. వాటికోసం చిన్నకిరాణా దుకాణాలు,పెద్ద సూపర్ మార్కెట్లలోకి వెళ్తారు. అయితే దసరా సమీపిస్తున్న వేళ వీటి వినియోగం పెరుగుతుంది. అది దృష్టిలో ఉంచుకొని వాటి వినియోగ తేదీ చూసుకోవాలి. ఎందుకంటే కొన్ని కిరాణాలు, సూపర్ మార్కెట్లలో కాలం చెల్లిన వస్తువు,సామాగ్రి అమ్మే అవకాశం ఉంటుంది. అదేవిధంగారాష్ట్రం జిహెచ్‌ఎమ్‌సిలో ఆహార భద్రత అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలి. వినియోగదారుల నాణ్యతగల వస్తు సామాగ్రి అందేలా చూడాలి.

-తలారి గణేష్, యదాద్రి జిల్లా

### అయోమయంలో గ్రూప్-1 అభ్యర్థులు

ఒకవైపు టీయస్‌పియస్సి నిర్వాకంమరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రూప్-1 అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. గత యేడాది అక్టోబర్ 16న, జూన్ నెల 11న నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలు వరుసగా రద్దు కావడంతో భవిష్యత్తు ప్రణాళిక తెలియక గ్రూప్ 1 అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. రెండవసారి నిర్వహించిన పరీక్షని సైతం హైకోర్టు రద్దుచేసి నెలరోజులైనప్పటికీ బోర్డుఇప్పటివరకు ఎలాంటి అప్పీలుకి వెళ్లలేకపోయింది. నిబంధనల ప్రకారం హైకోర్టు తీర్పు నచ్చకపోతే బోర్డు సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలి లేదా కోర్టు తీర్పు శిరసావహించాల్సి ఉంటుంది. బోర్డు నిర్వాకానికి తోడుగా ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా అభ్యర్థుల పాలిట శాపంగా మారింది. తాజాగా రాష్ట్రంలో ప్రవళిక ఆత్మహత్య ఘటన నిరుద్యోగ వర్గాల్లో ఆవేదనతోపాటు ఆందోళన సృష్టించింది. పైగా ప్రవళిక మృతిని ప్రభుత్వం పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం శోచనీయం. ఇప్పటికైనా బోర్డు ప్రక్షాళన లేదా రద్దుపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ఎన్నికల్లో కొత్త నిబంధనలు తేవాలి

రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో మద్యం, డబ్బు, పంపిణీ జరగకుండా ఎలక్షన్ కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలి. ఎలక్షన్‌కోడ్ అమలులో ఉన్నన్నిరోజులు మద్యం, అమ్మకాలు జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలి.గతంలో ఎన్నికల సమయంలో నకిలీమద్యం తాగి అనేకమంది పేదప్రజలు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే మద్యం, డబ్బు, పంపిణీ జరగకుండాకొత్త నిబంధనలు అమలులోకి తేవాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వినండి భక్తుల గోడు.. కనండి దేవుళ్ల బాధ

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు నేడు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీవున్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాది కోట్ల రూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు కూడా నోచుకోలేక, కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా ఎన్నో దేవాలయాలు మిగిలిపోతున్నాయి. దీనావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయాల అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాలయ వ్యవస్థ పతనం ప్రారంభమైందనే చెప్పొచ్చు.పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నకొద్దీ దేవుళ్లకు,భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఎన్నోసార్లు ఈవిషయంలో హిందూ ధర్మాచార్యుల సభ ఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాలకు వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలని పలువురు పీఠాధిపతులు,మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. దేవాలయ ఆస్తులను కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా గతంలో పెద్దలు పిలుపునిచ్చారు. కానీ ఎవరు ఎంత అరిచి గీపెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా దేవాలయాల ఆస్తుల ఆక్రమణలు, దుర్వినియోగాన్ని నివారించలేకపోతున్నాయి.మరొక పక్క విఐపి సంస్కృతి పెరిగిపోతుండడంతో భక్తులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు.'ఒర్లి ఒర్లి వారుపోతారు వండుక తిని మనంపోదాం అన్నట్లుగా ఉంది పరిస్థితి.గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను, దుర్మార్గాలను నివారించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పైఆరువేలకుపైగా దేవాలయాలు ఉంటే అందులో పది శాతం దేవుళ్లు కూడా నిత్య పూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులు స్వాహా చేయడంతోపాటు వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపూర్వ శిల్పకళాఖండాలు ఉన్నదేవాలయ ప్రాంగణాల్లోని విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం మరొక పక్క తవ్వకాలు జరిగిపోతున్నాయి.ఈ ముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడుతున్నా అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారగణం అంతగా పట్టించుకోకపోవడం బాధాకరం. ఇప్పటికీ దేవాలయాల భూములెన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితరవివరాలు దేవాదాయశాఖ వద్ద స్పష్టంగా లేవని చెప్పొచ్చు.తెలిసినా బయట పెట్టరు. తెప్పిస్తున్నాం,పరిశీలిస్తున్నాం, తయారు చేస్తున్నామంటూ నెలలు కాదు సంవత్సరాల కొద్దీ కాలం గడుపుతున్నారు.గతంలో ఈ భూముల రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఎంత ఖర్చుపెడుతున్నారు? తదితర వివరాలు రికార్డు చేయడమే కాక జమాబందీ రూపంలో తనిఖీలు చేసేవారు. ఇప్పుడు రికార్డులు రాస్తున్నారేమోకానీ అవి ఏమేరకు వాస్తవమనేది ప్రశ్నార్థకమే. వందలాది ఎకరాల భూములున్న దేవాలయాల్లోని దేవుళ్లకు నిత్యపూజలు జరగడం లేదంటే ఏమనుకోవాలి? అంతేకాదు పట్టణాలు, నగరాల్లో లక్షలాది విలువ కలిగిన ఆస్తులు ఉన్న దేవుళ్లకు వస్తున్న ఆదాయాన్ని పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి. ఎకరాకు బస్తా, రెండు బస్తాలు కౌలు ఇచ్చే సంప్రదాయం,అలాగే నగరాల్లోని భవనాలకు వందల్లోనే కిరాయిలు చెల్లిస్తున్న సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు.వాస్తవంగా గత దశాబ్దంగా భూముల విలువలు విపరీతంగా పెరిగిపోయాయి.వాటి ఆదాయం కూడా అంతకు రెట్టింపులో ఉంది. వాస్తవంగా భూముల రికార్డులకు సంబంధించి నిజాం కాలంలోనే ఒక నిర్దిష్టపద్ధతిలో నమోదు చేసేవారు.తెలంగాణాకు సంబంధించి హైదరాబాద్ రెగ్యులేషన్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలోని మొత్తం దేవాలయాల భూముల రికార్డులు, వాటిపై వస్తున్న ఆదాయం తదితర వివరాలన్నీ నమోదు చేసేవారు. ఆదాయం, ఖర్చులకు సంబంధించి

**ఒక్క మాట**

కూడా ఆర్డీఓ స్థాయి అధికారితో జమాబందీ పేరుతో పరిశీలించేవారు. ఏమాత్రం దేవుని సొమ్ము భోంచేసినట్లు తెలినా శిక్షలు తీవ్రంగా ఉండేవి. అప్పుడు అటు ఆంధ్రప్రదేశ్‌లో మద్రాస్ యాక్ట్ అమలులో ఉండేది. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం పాత చట్టాన్నే అమలుచేశారు. 1966లో పి.వి నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17/66చట్టం ద్వారా తెలంగాణ, ఆంధ్ర దేవాదాయ శాఖలను కలిపివేశారు.మొత్తం ఆ దేవాలయాల భూములకు సంబంధించి ఆనాటి ప్రభుత్వం వద్ద స్పష్టమైన రికార్డులు ఉండేవి. కానీ రానురాను భూములు అన్యాక్రాంతంకావడం, ఆక్రమణలు పెరిగిపోవడం, దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్ల భూములను కేటాయించడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఇకపోతే భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నాయి. దేవుళ్ల హుండీలకు కూడా కన్నం పెడుతున్నారు. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకే అది స్వతంత్ర సంస్థ.వాస్తవంగా అధికారంలో ఉన్న నాయకులు ఏది ఆదేశిస్తే అది జరగాల్సిందే. అధికారులతో, రాజకీయ నేతలతో ఇలాంటి ప్రమాదం ఉంటుందని దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు అలాగే భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందుచూపుతో పెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పాటు చేశారు.ఎలాంటి జీతభత్యాలు, లాభాపేక్ష లేకుండా దేవుని సేవలో తరించిపోవాలని ఆశయాలు ఉన్నవారిని, భూవిరాళం సమర్పించుకున్నవారిని ధర్మకర్తలుగా నియమించేవారు. వారెంతో నీతినియమాలతో, నియమ నిష్ఠలతో, భక్తి విశ్వాసాలతో,సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా, అనుకరణీయంగా ఉండేవారు. కానీ పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటుచేసుకోవడంతో ఆ ప్రభావం దేవాదాయ వ్యవస్థపైకూడా పడింది.ధర్మకర్తల మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. వ్యక్తిగత గుణాలు, దైవ చింతన వంటి ఉత్తమ గుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులను,పార్టీ కార్యకర్తలను, ఎన్నికల్లో నిలబడి ప్రజలచే తిరస్కరించబడినవారిని ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించినప్పటి నుండిఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని చెప్పకతప్పదు.పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారిని, జైలుకు పోయివచ్చినవారిని ధర్మకర్తల మండలిలో నియమిస్తున్నారంటే అర్థంచేసుకోవచ్చు. ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన సింహాచలఅప్పన్న దేవాలయానికి చెందిన వేలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. భద్రాచలం రామయ్యకు కూడా ఈ బాధలు తప్పలేదు. వందలాది ఎకరాలున్నా, వాటిద్వారా వస్తున్న ఆదాయం మాత్రం అంతంత మాత్రమే.ఇక్కడా అక్కడా అనికాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూవేలాది ఎకరాల దేవుళ్ల భూములు అన్యాక్రాంతమయ్యాయి. తెలంగాణలో 87వేల230 ఎకరాల దేవాలయ ఆస్తులుంటే 13వేల ఎకరాలకు పైగా అన్యాక్రాంతమైనట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని ట్రిబ్యునళ్లు తీర్పు ఇచ్చినాఅమలుకు నోచుకోవడం లేదు.ఈ ఆక్రమణలకు అడ్డుకట్టవేసి దేవాలయాలకు ఆ భూములు అప్పగించి, విఐపిలపై చూపే శ్రద్ధలో పదోవంతు సాధారణ భక్తులపై చూపితే అటుదేవుళ్లకు ఇటు భక్తులకు ఎంతో సేవ చేసినవార వుతారు. అంతేకాదు ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత ప్రవర్తన, సేవ ధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించే ఉద్యోగంలో భాగస్వాములవుదామనుకున్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. భక్తులకూ విశ్వాసం పెరుగుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడంలేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పాలకపెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి. ●

# పెద్ద పార్టీలకు చోటులేని చిన్న రాష్ట్రం

డాక్టర్ తిరునహరి శేషు

సెవెన్ సిస్టర్స్ఆఫ్ ఈస్టన్ ఇండియాలో భారతీయ జనతాపార్టీ అధికారంలోలేని ఏకైక రాష్ట్రం మిజోరం. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న మిజో నేషనల్‌ఫ్రంట్ మాత్రం ఎన్డీయే భాగస్వామ్య పక్షంగానే కొనసాగుతుంది. 11లక్షల జనాభాతో ఎనిమిది లక్షల ఓటర్లు ఉన్న మిజోరం శాసన సభకు నవంబర్ 7న ఎన్నికలు జరగబోతున్నాయి. 94.4 శాతం షెడ్యూల్డ్ తెగలు ఉన్న ఈరాష్ట్రంలో 90 శాతానికి మించి అక్షరాస్యత ఉంటుంది. క్రిస్టియన్ ఓట్లే పార్టీల గెలుపు ఓటమిలో కీలకంగా ఉంటాయి. అలాగే మయన్మార్ శరణార్థుల సమస్య మాదకద్రవ్యాల సరఫరా మణిపూర్ అల్లర్లు ఎన్నికలలో ప్రధాన అంశాలుగా నిలవబోతున్నాయి. 40శాసనసభ స్థానాలు ఉన్న మిజోరం రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో అధికార మిజో నేషనల్ ఫ్రంట్ ప్రతిపక్ష జోరామ్ పీపుల్స్ మూమెంట్‌కాంగ్రెస్, బిజెపిలు పోటీపడుతున్నాయి.కానీ ప్రధాన పోటీమాత్రం స్థానిక పార్టీలైన మిజోనేషనల్ ఫ్రంట్ జెడిపిఎమ్ మధ్యనే ఉండబోతుంది. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చిన్న రాష్ట్రమైన మిజోరంలో నామమాత్రంగానే మిగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాలక ఎంఎన్ఎఫ్, ఎన్డీయే భాగస్వామ్య పక్షమైనప్పటికీ నాలుగు పార్టీలు విడివిడిగా అన్ని స్థానాలకు పోటీ చేస్తుండడం విశేషం.రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 1989 నుండి ప్రతి రెండు పర్యాయాలకు ఒకసారి మిజోరంలో ప్రభుత్వం మారిపోతుంది. మిజోరంతోపాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి మరొక నాలుగు రాష్ట్రా లకు ఎన్నికలు జరగబోతున్న జాతీయ పార్టీలైన కాంగ్రెస్‌కి బిజెపికి మిజోరంపై పెద్దగా ఆశలు లేవు. జోరామ్ తంగా నాయకత్వంలోని మిజో నేషనల్ ఫ్రంట్ 1998లో మొదటిసారి మిజోరంలో అధికారంలోకివచ్చినతర్వాత బలమైన పార్టీగా ఎదగటమేకాదు.ఇప్పటికే మూడు పర్యాయాలు అధికారాన్ని చేజిక్కించుకొని నాలుగోసారి కూడా అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుంది.2018 శాసనసభ ఎన్నికలలో 38 శాతం ఓట్లతో 26శాసనసభ స్థానాలలో గెలిచి అధికారంలోకి వచ్చిన మిజో నేషనల్ ఫ్రంట్ మరొకసారి అధికారాన్ని చేజిక్కించుకునే సూచనలే కనిపిస్తున్నాయి. మిజోరం శాసనసభ ఎన్నికలలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బిజెపిల ప్రభావం నామమాత్రంగానే కనపడుతుంది.కాంగ్రెస్ నాయకుడైన లాల్ తన్హావాల మిజోరంకి 22సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించినా 2018శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ 5 శాసన సభస్థానాలలో గెలిచిఘోరమైన ఓటమిపాలైన దరిమిలారాబోయే శాసనసభ ఎన్నికలలో కూడా పుంజుకునే అవకాశం కనిపించడం లేదు.ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన రాహుల్‌గాంధీ పర్యటనకి మంచి స్పందన వచ్చినా అది ఎంతవరకు కాంగ్రెస్ గెలుపుకి సహకరిస్తుందనేది సందేహమే. ఇక మిజోరంలో బిజెపి ఒకే శాసనసభ స్థానాన్ని కలిగి ఉంది. మణిపూర్ అల్లర్ల నేపథ్యంలో బిజెపి ఈసారి కూడా మిజోరంలో పెద్దగాప్రభావం చూపించలేకపోవచ్చు. కానీ స్థానిక పార్టీలైన ఎంఎన్ఎఫ్, జెడిపిఎం ఎవరు గెలిచినా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలుగానే కొనసాగే అవకాశం ఉండటం కొంతమేరకు బిజెపికి రాజకీయంగా కలిసి వచ్చే అంశమే. మిజోరం శాసనసభ ఎన్నికలలో స్థానిక పార్టీలైన పాలక ఎంఎన్ఎఫ్ ప్రతిపక్ష జెడిపిఎమ్‌ల మధ్యనే ప్రధాన పోటీ జరగబోతుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు శాసన సభ ఎన్నికలలో నామమాత్రంగా మిగలబోతున్నాయి. ●

# ఆనాడే అమర పోలీసులకు నివాళులు



రావులపాటి సీతారాంరావు

పంతొమ్మిది వందల యాభై తొమ్మిది సంవత్సరం అక్టోబరు 21 నాడు అక్సాయ్‌చిన్ దగ్గర (లడక్ ప్రాంతం) చైనీయుల కాల్పులకు బలైన పదిమంది సిఆర్ పియఫ్ కానిస్టేబుళ్ల స్మృతి చిహ్నంగా అమర పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని పాటిస్తున్నాం. ప్రతి రాష్ట్రంలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో అక్టోబరు 21 పోలీసుల త్యాగాలకు నివాళులర్పించే దినంగా అప్పటి నుంచి గుర్తింపబడుతున్నది. కేవలం ఆనవాయితీ కార్యక్రమంగా కాకుండా నిజమైన నివాళులు ప్రజలందరూ అర్పించాలని పోలీసులు కోరుకోవడంలో తప్పులేదు.అయితే ప్రజలు పోలీసుల సేవలను అరకొరగా లెక్కిస్తూ వారి త్యాగాలను సరైన రీతిలో గుర్తించకపోవడం దురదృష్టకరం. పోలీసులు విధినిర్వహణలో తాము ఒక కార్యక్రమంగా ఈ సంస్మరణ దినాన్ని పాటిస్తున్నారు గాని ప్రజలను భాగస్వాములుగా చేయలేకపోతున్నారు.దానికి కారణాలున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా పోలీసులు మనలోంచి వచ్చిన వారేగా మరి మన పోలీసులుగా మనసా వాచా ఎందుకు సొంతం చేసుకోలేకపోతున్నాం?ఈ విషయాన్ని ఆలోచించినప్పుడల్లా అటు రాజకీయనాయకులూ, ఇటు ప్రజలూ నిత్యం కారణంగానో, అకారణంగానో విమర్శించడం స్వతంత్ర భారతదేశంలోని పోలీసుల నైతికతను దెబ్బతీసింది.వల్లభాయ్ పటేల్ లాంటి గొప్ప హోంమినిస్టర్ కొన్నేళ్లు ఉన్నట్లయితే మన పోలీసులకు దేశంలో సముచిత స్థానంతోపాటు దిశాదశా ఏర్పడి ఉండేది. రక్షణ-వ్యక్తికీ, సమాజానికి అవసరం. అందుకే పోలీసులను రక్షకభటులుగా పిలుస్తున్నారు. నేరపరిశోధన, నిరోధన పోలీసులవిధి. శాంతి భద్రతల పరిరక్షణ వృత్తిలో మరో ముఖ్యవిధి.బందోబస్తు, వి.ఐ.పి డ్యూటీలతోపాటు అనేక రకాల పనులు పోలీసులకు ఒప్ప చెప్పడంవల్ల అసలు విధులను వారు నెరవేర్చలేని పరిస్థితి క్రమంగాఏర్పడింది. సెక్యూరిటీ పేరుతో పోలీసులు గన్‌మాన్‌ల రూపంలో రాజకీయ నాయకులతోపాటు ఇతర ముఖ్య నాయకులకు అంతరంగిక సేవకులుగా మారిపోయారు. గౌరవప్రదమైన బాధ్యత నుంచి దాదాపు ప్రైవేట్ సేవకులుగా ప్రజలు పన్నుల రూపంలో ఇచ్చిన డబ్బుల్లోంచి ప్రభుత్వపరంగా జీతాలు పొందుతూ స్వరూప స్వభావాలనే మార్చేసుకున్నారు. ఈ తరహా డ్యూటీల్లోంచి పాలకులు, పోలీసులకు విముక్తి కల్పించినప్పుడే పోలీసుల యూనిఫాంకు రంగూ దర్పం అబ్బుతుంది. సమాజ రక్షణకే పోలీసులను వాడుకోవాలి. వ్యక్తిగత రక్షణలకు స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ లాంటి ప్రత్యేక దళాలను ప్రభుత్వాలు ఏర్పరుచుకోక తప్పదు. ఆర్మీ బార్డర్ అవతల దేశ భద్రతకు వినియోగించబడుతుంది. పోలీసులు దేశంలో ప్రజల ఆస్తులను, ప్రాణాలను, రక్షించడానికి నియమించబడిన వ్యవస్థ. ఆర్మీకి శత్రువులు ఎవరో తెలుసు! పోలీసులకు ప్రజలే అప్పుడప్పుడు తాత్కాలికంగా శత్రుస్థానాన్ని ఆక్రమిస్తారు. అందుకనే పోలీసు వృత్తి సున్నితం కఠినం కూడా!. ఈ మధ్యకాలంలో ఆర్మీలో కంటే పోలీసుల్లోనే ప్రాణనష్టం ఎక్కువగా ఉండటానికి కారణం మతకల్లోలాలు,తీవ్రవాదం, ప్రాంతీయ వాదం, ఉగ్రవాదం లాంటి సమస్యలు ఏర్పడుతుండడం వల్లనే! డ్యూటీలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసుల త్యాగనిరతని గుర్తించడానికే ఈ సంస్మరణ దినోత్సవం చేసుకోవడం జరుగుతున్నది. అయితే పోలీసులు చట్టానికి బద్దులుగాఉండి వృత్తిని నిర్వర్తించాలి. అంతేగాదు రాజ్యాంగానికి జవాబుదారీగా ఉండాలి. అనేక కారణాల వల్ల పోలీసులు ఆవిధంగా ప్రస్తుతం ఉండలేకపోవడం కలవరపర్చే సమస్యగా భావించకతప్పదు. అనేక సంస్కరణలు, ప్రభుత్వాలు పోలీసులలో తెచ్చేందుకు కమిటీలు వేశాయి. కానీ




నేడు అమర పోలీసు సంస్మరణ దినోత్సవం

వారిచ్చిన మార్గదర్శకాలు చాలా తక్కువగా కార్యరూపం దాల్చాయి. పోలీసులకు కావల్సింది నైతికస్థైర్యం, చట్టానికి బాధ్యులుగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రోత్సహించే పాలకులు, గౌరవ ప్రదమైన జీతభత్యాలు, మార్పుకు అనుగుణంగా శిక్షణ,మానవత్వం కోల్పోని పనితీరు, వ్యవహారశైలీ, వారి కుటుంబాల కనీస సౌకర్యాల పట్ల శ్రద్ధ, ఆరోగ్య రక్షణ లాంటివి చాలు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థకు ఇవి అరకొరస్థాయిలోనే లభ్యపడ్డాయి. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు వారి పార్టీకి సంబంధించిన పెద్దనాయకుడి కొడుకు ఒక చిన్న ట్రాఫిక్ సమస్యలో ఇరుక్కున్నప్పుడు ప్రధాన మంత్రి జోక్యాన్ని ఈ విషయంలో అభ్యర్థించినప్పుడు 'అది హోంమినిస్టర్ పరిధిలోనిది- ఆయనకు నేను చెప్పను- నువ్వు కూడా అడగొద్దు అని సలహా ఇచ్చి పోలీసులు చట్టానికి బాధ్యులు,చట్టపరిధిలో పనిచేయకపోతే మూల్యం చెల్లించక తప్పదు అని చెప్పారట! అలాంటి పాలకులు ఈ రోజుల్లో ఉంటారనుకోవడం యుగధర్మం కాదని కలలు కనటమే. కొన్ని సంవత్సరాల క్రితం ఒక మంత్రిగారిని కలిసిన తర్వాత పోలీసు అధికారి ఇంటికి అదే మంత్రి రావడం ఆ అధికారికి ఆశ్చర్యం కలిగించింది. వచ్చిన పని తెలుసుకున్న తర్వాత ఆశ్చర్యం లోంచి తేరుకోలేని పరిస్థితి. ఇంతకూ ఆ మినిస్టరుగారు చెప్పిందేమిటంటే 'మీరు పోలీసు అధికారిగా నన్ను చూడటానికి వసతి గృహానికి వచ్చారు- అది నా హోదాకు సంబంధించినది. నేనిప్పుడు నా వ్యక్తిగత పనికోసం పిటిషన్ ఇవ్వడానికి మీ నివాసానికి వచ్చాను. న్యాయమనిపిస్తే చేయమని అర్థిస్తున్నాను అని! ఆ రోజులు వేరు. ఈరోజులు వేరు అని అనుకోవడం తప్పు! ఆ మనుషులు వేరు ఈ మనుషులు వేరు అనిఅనుకోవాలి. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా సంస్కరణలను గురించి విశ్లేషించుకోక తప్పదు. పోలీసు వృత్తి 'హైరార్కీ' మీద ఆధారపడి ఉంది. పోలీసుశాఖ అధినేతను మాత్రమే అన్నిటికీ బాధ్యుడిగా ప్రభుత్వాలు చేయాలి. అంతేగాని కింద ర్యాంకుల వారిని దగ్గరకు తీసి ఆటబొమ్మలుగా చేసి స్వలాభం కోసం పోలీసువృత్తిని భ్రష్టుపట్టించకూడదు! పాతరోజుల్లో ఒక ముఖ్యమంత్రి ఒకసారి అర్జెంటు పనిఉందని అప్పటి డి.జి.పిని పిలిచి ఆ సంగతి మర్చిపోయి వేరే పనిలో నిమగ్నమై ఉన్నతరుణంలో చాలాసేపు వెయిట్ చేసిన ఆ అధికారి ముఖ్యమంత్రి గారికి చెప్పండి వారు అర్జెంట్ అని పిలిచారు.బహుశా ఆపని అర్జెంట్ దశను దాటినట్లుంది. నా అవసరం లేనట్లుంది. కానీ మరింత అర్జెంటు పని నా కోసం వెయిట్ చేస్తున్నది. ఆ పని చూసుకొని వస్తాను'అని జారుకున్నారట! ఆ రోజుల్లో మర్యాదనూ, తెగువనూ అధికారులు సమపాళ్లలో మేళవించే చతురతను ప్రదర్శించేవారు. పోలీసుల పని పాలకులు చేయకూడదు.అప్పుడే పోలీసులను నిలదీసే హక్కు పాలకులకు ఉంటుంది. ప్రజలకు పోలీసు వృత్తిపరంగా అప్పుడే దగ్గరయి 'ప్రజాపోలీసు'గా మారుతాడు. పోలీసు యూనిఫాం దర్పాన్ని ఇవ్వాలి కానీ అహాన్ని ఇవ్వకూడదు. ప్రజలను శిక్షించడం కాదు చట్టానికి అప్పచెప్పటం వరకే తమ బాధ్యత అనుకున్న నాడు పోలీసులు వృత్తిపరంగా గౌరవించబడుతారు. కొందరు పోలీసులు సమర్థించలేని, చట్టాన్ని ఉల్లంఘించే పనులుచేసి ప్రజల ఆగ్రహానికి గురవుతారు.ఆధారాలు లేకుండానే అరెస్టులు చేయడం,అరెస్టు అత్యవసరమైనప్పుడు అలసత్వం ప్రదర్శించడం, ప్రజలు సహించరు. నేరం, చట్టం, అరెస్టు ముడిపడి ఉన్నబంధం. ఆ ముడిని సున్నితంగా విప్పిచట్టప్రకారం నేరం చేసినవాడిని అరెస్టు చేసినప్పుడే పోలీసులను ఎవరూ విమర్శించలేరు. లాఠీ-పోలీసులకు ఇచ్చింది.ప్రజలు చట్టాన్ని గౌరవించే రీతిలో లాఠీనిచూపి వ్యవహరించడానికే!లాఠీని స్వప్రయోజనాలకు వాడుకుంటే ప్రజలే లాఠీలుగా మారుతారు. పోలీసువృత్తి సున్నితమైనదీ-అందర్నీ సంతృప్తి పర్చలేనిదీ! కఠినమైనదీ! తమ్ముడు తనవాడైనా ధర్మం తప్పకూడదన్న సామెత ఊరికే రాలేదు.అనుభవం రంగరించి వాడుకలోపెట్టిన సామెత!ఎన్నికబుర్లు చెప్పినా పోలీసులంతా తతిమ్మా ఉద్యోగుల మాదిరి ఒక్కరోజు సమ్మెపేరుతోపనికి దూరమైతే జనజీవనం అస్తవ్యస్తం కాకతప్పదు.అందుకే పోలీసులు క్రమశిక్షణ తప్పకూడదు.ప్రజలు పోలీసులను గౌరవప్రదంగా చూడక తప్పదు.పోలీసుల త్యాగాలను ప్రజలు హృదయపూర్తిగాసంస్మరించుకొనే స్థితిని పోలీసులే తమనుతాము సంస్కరించుకొని తేక తప్పదు.అప్పుడే పోలీసుల త్యాగం వృథా పోదు. అమరులకు నిజమే నివాళి అక్టోబరు 21నాడే కాదు ప్రతిరోజూ లభిస్తుంది. ●

# విజయవాడ వార్త

## బాపు మ్యూజియంలో చేనేత వస్త్ర ప్రదర్శన

విజయవాడ, అక్టోబరు 20, ప్రభాతవార్త : యువత ఆకాంక్షలకు అనుగుణంగా రెడీమేడ్ చేనేత వస్త్రాలను అందుబాటులోకి తీసుకొచ్చామని రాష్ట్ర చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి సునీత తెలిపారు. బాపు మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఆప్కో షోరూమ్‌ను పురావస్తుశాఖ కమీషనర్



డాక్టర్ వాణీ మోహన్‌తో కలసి రాష్ట్ర చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి సునీత ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర చేనేత కార్మికులకు గణనీయమైన ఉపాధి అవకాశాలను చూపాలన్న ధ్యేయం మేరకు ఒకేసారి విజయవాడ ఏలూరు విశాఖపట్నాలలో ప్రారంబిస్తున్నామన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ మదీనా మస్జీద్‌లో దువా

ఎ కొండూరు, అక్టోబరు 20, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై సైకో సిఎం జగన్‌రెడ్డి అక్రమకేసులు బనాయించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపడం కేవలం సైకో సిఎం జగన్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి, రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపడం కేవలం సైకో సిఎం జగన్ చంద్రబాబుపై కక్ష సాధింపు చర్య అని ఈ చర్యతో చంద్రబాబుకు భారత దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో పార్టీ రాజకీయ ప్రతిష్ట పెరిగిందని చంద్రబాబు నీతి, నిజాయితీ గల గొప్ప జాతీయ రాజకీయ నాయకుడని అందువల్లే ప్రపంచవ్యాప్తంగా ఈ అక్రమ అరెస్టను ఖండిస్తూ నిరసన ర్యాలీలు ఆందోళన నిరసన ర్యాలీలు చేయడానికి కారణమని ఐటి రంగం విద్యార్థులు ఉద్యోగులు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు



నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ శావల దేవదత్ ఎ కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కృష్ణారావుపాలెం గ్రామంలోని మదీనా మస్జీద్‌లో ఇమామ్ షేక్ రజాతో మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్ ఎస్‌కె సత్తార్, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కె కరీముల్లా టిడిపి గ్రామ శాఖ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ బాబా చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని ఆత్మస్థైర్యం పెంపొందాలని ప్రభుత్వం తప్పుడు కేసుల నుండి కడిగిన ముత్యంలా బైటకు రావాలని శుక్రవారం ప్రత్యేక నమాజ్ అనంతరం దువా (వేడుకోలు) నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు పఠాన్ మస్తాన్ ఖాన్, మొహిద్దీన్, ముస్తఫా, ఎస్‌కె గఫార్, మెకానిక్ మస్తాన్‌వలీ, షేక్ సుభాని పాల్గొని దువా చేశారు.

## 'ప్రకాశవంతమైన స్వర్శతో వెలుగు జిలుగులు'

విజయవాడ, అక్టోబరు 20, ప్రభాతవార్త :దీపావళి పండుగ సంబరాల స్ఫూర్తిని ఓరియెంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్ తన పండుగ లైట్ల యొక్క జాయ్‌లైట్ల శ్రేణిని పరిచయం చేస్తోంది. మారుమూలలకు ప్రకాశించే వెలుగు, వేడుక యొక్క స్పర్శతో మంత్రముగ్దులను చేసేలా రూపొందించిన అలంకరణ లైట్ల సేకరణతో పండుగలు ఇతర వేడుకలకు కచ్చితమైన వెలుగు జిలుగులను జోడిస్తూ ఆధునిక స్పర్శతో సాంప్రదాయమైన పండుగ తత్వాన్ని సంతరింపచేసుకుందని కంపెనీ తెలిపింది.

## ఉల్లాసవంతమైన నవరాత్రులు

విజయవాడ, అక్టోబరు 20, ప్రభాతవార్త :పండుగ సీజన్ సమీపించడంతో ప్రపంచం ఆకర్షణీయమైన మరియు ఉల్లాస వంతమైన దుర్గామాతకు అంకితం చేయబడిన నవరాత్రి (తొమ్మిది రోజుల) పండుగ స్ఫూర్తిని కలిగించడానికి ఇష్టపడే పండుగ ఫ్యాషన్ శ్రేణి డీల్స్‌ను అందచేయడానికి అమెజాన్ ఫ్యాషన్ అండ్ బ్యూటీ ఆనందిస్తూ, ఆకర్షణీయమైన ఈ పండుగ కోసం అందంగా తయారవడానికి కావలసిన ఉత్పత్తులు అందించటం జరుగుతోందని అమెజాన్ పేర్కొంది

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ERRAGADDA AT HYDERABAD SOUTH
Dy. Registrar of Chits/ Arbitrator
ABR. CF. No. 98 OF 2023
Between:
M/s ANG CHIT FUND PVT. LTD., Ameerpet, Hyderabad. Represented by its Foreman/ Managing Director Sri U. Gopala Krishna, S/o Gangaiah. Hyd. ...Disputant
AND
1. Mr Y Venkata Chalapathi Rao, S/o Sri Y Satyanarayana, Proprietor: M/S D T D C., Hno: 4-1-33, Masid Complex, Chitlinagar, 1 Town, Vijayawada- 521108 (Krishna District). R/o Flat No:103, Sai Divya Residency, Bmps Road, Prasadnpadu, Vijayawada- 521108 (Krishna District).
2. Mr Y Sankar Babu, S/o Sri Y Appa Rao, Partner: M/S Sri Shirdi Sai Travels, Plot No: 46a, Western Hills, Addagutta Society, Opp: Jntu, Hyderabad-500 085. R/o Flat No. 502, Sri Laxmi Residency, Near Sai Baba Temple, Sai Nagar Colony, Hydernagar, Hyderabad-500 085.
3. Mr P Naveen Prasad, S/o Sri P Krishna Prasad, Managing Partner: M/S Pnp Projects, No: 16 & 17, Sri Krishna Avenue, Venkata Ramana Colony, Gokul Plots, Opp: Prajay Towers, Hyderabad-500 085. R/o Plot No: 33 & 47, Flat No: 501, Sree Residency, Sri Sai Hills, Venkata Ramana Colony, Gokul Plots, Hyderabad-500 085. ...Opponents
Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 47,00,075/- (Rupees Forty Seven Lakhs Seventy Five only) and the same is posted to 16-11-2023 for yourAppearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Hyderabad South, Adj. to Bata Showroom, Erragadda, Hyderabad, At 3.00 P.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will Be heard and decided exparte.
(By order of the Deputy Registrar of Chits/Arbitrator)
U. GOPALA KRISHNA
Foreman / Managing Director
M/S ANG Chit Fund Pvt. Ltd.
Ameerpet, Hyderabad.



**సరస్వతి నమస్తుభ్యం:** దేవీశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

## భావితరాలకు మార్గదర్శిగా రీ సర్వే ప్రాజెక్ట్

### అధ్యయనం కోసం రెండు రోజులుగా రాష్ట్రంలో పర్యటన

విజయవాడ,అక్టోబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి: అత్యాధునిక సాంకేతిక సహకారంతో ముందుతరాలకు సైతం మార్గదర్శిగా రాష్ట్రంలో రీసర్వే ప్రాజెక్ట్ చేపట్టడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అస్సాం ల్యాండ్ రికార్డ్స్ సర్వే డైరెక్టర్,పరిపాలనా సంస్కరణలు,శిక్షణ శాఖ కార్యదర్శి శంతను పి.గోట్మారే అన్నారు. గత రెండు రోజులుగా రీ స్వే ప్రాజెక్ట్‌పై అధ్యయనం కోసం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న గోట్మారే శుక్రవారం విజయవాడ లోని ర్వే సెటిల్‌మెంట్,భూమి రికార్డుల కమీషనర్ కార్యాలయాన్ని సందర్శించారు. రాష్ట్ర సర్వే,సెటిల్‌మెంట్,భూమి రికార్డుల కమీషనర్ సిద్ధార్థ జైన్,అదనపు సంచాలకులు గోపాల కృష్ణ రోణంకి కమీషనర్ కార్యాలయం లోని సెంట్రల్ క్వాలిటీ చెక్ ల్యాబ్‌ను చూపి అక్కడి వ్యవహారాలను వివరించారు. విభిన్న స్థాయిలలో జరుగుతున్న నాణ్యతా ప్రమాణాల తనిఖీ పట్ల గోట్మారే ప్రత్యేక ఆసక్తిని ప్రదర్శించారు. సిద్ధార్థ జైన్ రాష్ట్రంలో దశల వారీగా నిర్వహించిన రీసర్వే పురోగతిని అస్సాం డైరెక్టర్‌కు వివరించారు. సర్వే ప్రాజెక్ట్‌లో కీలక అంశాలుగా ఉన్న మీ భూమి పోర్టల్,నీ సర్వే ఎండ్ టు ఎండ్ ప్రాసెస్,మానవ వనరుల పరంగా వలేజ్ సర్వేయర్ల నియామకం, రీసర్వే బృందాల మోహరింపు,కార్స్ నెట్ వర్క్ స్థాపన,జీఎన్ఎస్ఎస్ రోడర్ల సేకరణ,డ్రోన్ సర్వే,ఓఆర్ఐల ఉత్పత్తి,వెక్టరైజేషన్,గ్రౌండ్ టూరింగ్,గ్రౌండ్ వెరిఫికేషన్ ప్రక్రియ వివాదాల పరిష్కార యంత్రాంగం,రీ సర్వే రికార్డుల జనరేషన్ తదితర అంశాలను సిద్ధార్థ జైన్ వివరించారు. కార్యక్రమంలో సంయుక్త సంచాలకులు ప్రభాకరరావు,సర్వే అకాడమీ వైస్ ప్రిన్సిపల్ విహెచ్ వివిఎస్ఎన్ కుమార్,కాకినాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కెజియా కుమారి,స్పెషల్ ఆఫీసర్ ఉదయ భాస్కర్,సెంట్రల్ సర్వే ఆఫీస్ సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి,ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శంకర సాహిత్యం - మకరంద మాధుర్యం: 'పద్మశ్రీ' డాక్టర్ గరికపాటి



అమరావతి,అక్టోబర్ 20,ప్రభాతవార్త ప్రతినిధి: శ్యామలానగర్ శ్రీసంతోషిమాత దేవాలయం ప్రాంగణంలో వేదపరిషత్ కార్యవర్గం,రవీంద్రనగర్ ఆధ్వర్యంలో వేదపరిషత్ స ర్వోత్స వాల్లో భాగంగా పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచనాన్ని ప్రారంభిస్తూ శంకరసాహిత్యం దివ్యానంద మకరంద మాధుర్యం అన్నారు.వేద పరిషత్ స ర్వోత్స వాలను పురస్కరించుకొని గణేష్ గాయత్రీ సంతోషిమాత దేవాలయంలో ఆయన ఆదిశంకరుల అద్వైతామృత తత్త్వము గురించి ప్రసంగాన్ని కొనసాగిస్తూ పండిత పామర జనరంజకమై విరాజిల్లిన సాహిత్యం ఆదిశంకరులు సృష్టించారన్నారు. పదార్థం,సృష్టి అని పరమాత్మ ఆత్మగా చెప్పారు.శక్తి అనాదిమంత్రం,తంత్రం,యంత్ర సమన్వితమని తెలిపారు.ప్రాణాయామ అభ్యాసం వల్ల మనస్సు నెమ్మదిస్తుందన్నారు.పువ్వు నవ్వు చూడగలిగితే ఆత్మ మేల్కొ ంటుందన్నారు.ఆధ్యాత్మిక అభివృద్ధే నిజమైన అభివృద్ధి అని ఆయన చెప్పారు.అద్దంలో కనిపించే నగరం అద్దం తీయగానే మాయమైనట్లు జగత్తు కూడా మిధ్య అన్నారు.ఈ సభలో వేదపరిషత్ కార్యదర్శి సింహాద్రి శాస్త్రి,కార్యవర్గ సభ్యులు వేద విద్యార్థులు,సాహితీప్రియులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 'వరుసగా వృద్ధి నమోదు'

విజయవాడ, అక్టోబరు 20, ప్రభాతవార్త : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 మొదటి అర్ధభాగంలో జాగ్వాల్ ల్యాండ్ రోవర్ (జెఎస్ఆర్) ఇండియా 2356 యూనిట్లతో రికార్డు సృష్టించింది. వాహన తయారీ సంస్థ జెఎస్ఆర్ 22-23 ఏప్రిల్ - సెప్టెంబర్ కాలంలో 1194 యూనిట్లను విక్రయించింది. జెఎల్ఆర్ వార్షికంగా 108శాతం వృద్ధిని, క్యూ కంపెనీ 102శాతం వృద్దిని చెందిందని, వరుసగా వృద్దిని నమోదు చెందు జెఎస్ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబా తెలిపారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

### - యుటిఎఫ్ ఉపాధ్యాయుల దీక్షకు జిల్లా జెఏసి ఛైర్మన్ ఎ విద్యాసాగర్ సంఘీభావం




విజయవాడ, అక్టోబరు 20, ప్రభాతవార్త :ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని జిల్లా జెఏసి ఛైర్మన్ విద్యాసాగర్ డిమాండ్ చేశారు. విజయవాడ రాష్ట్ర యుటిఎఫ్ కార్యాలయంలో జిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులను, జిల్లా జెఏసి ఛైర్మన్ ఏపి ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ సందర్శించి తమ సంఘీభావాన్ని తెలియచేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ స్థానంలో ప్రభుత్వం ప్రవేశపెట్టి జిపిఎస్ ఉపాధ్యాయులు ఎవ్వరికి ఎటువంటి ప్రయోజనం లేదని పాత పెన్షన్ పునరుద్ధరణ మాత్రమే ఈ సమస్యకు పరిష్కారమని తెలిపారు. ఉద్యోగి నుండి కంట్రిబ్యూషన్ తీసుకొని సిపిఎస్ రద్దయిందని ఎలా చెబుతారని, ఉద్యోగులు కట్టిన మొత్తం సొమ్ము ప్రభుత్వం తీసుకునే 50% పెన్షన్ ఇస్తాననడం సమజసం కాదన్నారు. అనంతరం దీక్షలో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు నక్క వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సుందరయ్యలు ఉపాధ్యాయులను పరామర్శించారు. డివి కృష్ణ, జిల్లా కోశాధికారి సతీష్, ఉపాధ్యక్షులు నాగేంద్ర, విజయవాడ నగర శాఖ అధ్యక్షులు నజీర్, సిహెచ్ ప్రసాద్ మరియు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'బాల నర్తకీమణులకు ప్రోత్సాహం ప్రశంసనీయం'

గుంటూరు, అక్టోబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి: బాల్యంలో విద్యతో పాటు ఇతర కళల్లో రాణించే వారిని ప్రోత్సహించి భుజంతట్టి ముందుకు నడిపించే విధానం అభినందనీయమని ఆ దిశగా బాలనర్తకీమణులు గ్రీష్మశ్రీ, తహసీన్ నాట్యకళలో రాణిస్తూ వివిధ ప్రాంతాల గవర్నర్ల ప్రశంసలు అందుకుని తెనాలికి గర్వకారణంగా నిలిచారని వారిని మరింతగా ప్రోత్సహించి కుమార్ పంప్స్ అధినేత



ముందుకు నడిపించే విధానం అభినందనీయమని డిఎస్పీ బి.జనార్ధనరావు అన్నారు. శుక్రవారం స్థానిక కుమార్ పంప్స్ కార్యాలయంలో బాలనర్తకీ మణులు గ్రీష్మశ్రీ, తహసీన్‌ల అభినందన సభ కార్యక్రమం కుమార్స్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిఎస్పీ బి.జనార్ధనరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తెనాలి కళా చరిత్రకే గర్వకారణంగా బాలనర్తకీ మణులు తహసీన్, గ్రీష్మశ్రీలు తమ నాట్య అభినయం ద్వారా పలువురు ప్రశంసలు అందుకోవడం అభినందనీయమన్నారు.మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు మాట్లాడుతూ కళాపోషకులు లేనిదే కళలకు ఆదరణ ఉండదని అన్నారు. చిన్నారుల అభిరుచిని గుర్తించి వారిని నాట్యకళలో తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు కృషి చేయడం అభినందనీయమన్నారు. కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం మాట్లాడుతూ రాచరికంపోయినా ప్రజాస్వామ్య వ్యవస్థ వచ్చినా భారతదేశ సాంప్రదాయ కళలు అజరామరంగా వెలుగొందుతూనే ఉంటాయన్నారు. తెనాలి బాలికల గజ్జల సవ్వడి రాజభవన్‌కు చేరడం వెనుక ఆయా బాలికల నిరంతర సాధన పట్టుదలే ప్రధాన కారణమని వారిని ప్రోత్సహించడం తనకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. అనంతరం నర్తకీ మణులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలనర్తకీ మణులకు వారి గురువు నిర్మలా రమేష్‌కు కుమార్స్ పంప్స్ యాజమాన్యం తరపున ఒక్కొక్కరికి రూ.6,116లు నగదు బహుమతులను అందజేశారు. కృష్ణారెడ్డి, మిలటరీ ప్రసాద్, బెల్లంకొండ వెంకట్, అరుణకుమారి, కొత్త కృష్ణకుమార్, సాయిప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం సరస్వతి అమ్మవారికి పూజలు చేస్తున్న విద్యార్థులు, భక్తులు

## వైభవంగా ఖాదర్ వలీ బాబా జయంతి

ఎ కొండూరు, అక్టోబరు 20, ప్రభాతవార్త : సూఫీ మహా చక్రవర్తి విజయనగరం హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ (ర.అ) బాబా వారి 127వ జన్మదిన వేడుకలు బాబా మెట్ట ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్‌లో అంగరంగ వైభవంగా అత్యంత ఘనంగా జరిగాయని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు. విజయనగరం ఖాదర్‌వలీ బాబా 127వ జయంతి ఉత్సవాల్లో పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ విజయనగరం దర్గా,



దర్బార్ పీఠాధిపతి డాక్టర్ ఖలీల్ బాబు పిలుపు మేరకు చీఫ్ గెస్ట్‌గా పాల్గొని, నఖీబుల్ అవులియా నిరతాన్న దాత హజరత్ సూఫీ మహమ్మద్ అతావుల్లా బాబా చూపిన సూఫీ సాంప్రదాయం, ప్రేమ, సహనం పరమత సహనం, లౌకికవాదం, పునాదులపై ప్రతి ఒక్కరు నడుచుకుంటూ నియమ నిష్టలతో ప్రశాంతంగా జీవించాలని అప్పుడే ఇహపరలోకాల్లో ముక్తికి మార్గమని బాబా వారి ఆచరణ సిద్ధాంతం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం కావాలని కోరారు. ఈ సందర్భంగా దర్బార్ నుండి ఖవ్వాలి ఫకీర్ మేళ తాళాలలతో గొప్ప ఊరేగింపుగా దర్గాకు వెళ్లి చాదర్, సుగంద తైలాలు సమర్పించి పూలాభిషేకం జరిపారు. అనంతరం విశ్వశాంతి కోసం ప్రత్యేక దువా (వేడుకోలు) జరిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు. వేలాదిగా భక్తులు ఖాదర్‌వలీ బాబా దర్గాలో బాబ్ వారి ఆశీస్సులు పొంది పునీతులయ్యారని పీఠాధిపతి, ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ తెలిపారు.

## విలువ ఆధారిత ఆఫర్లు

విజయవాడ, అక్టోబరు 20, ప్రభాతవార్త : పండుగ ఉత్సవాలు ప్రారంభంతో నిత్యవసరాలు ఇండియన్ స్వీట్లు స్నాక్స్ డ్రైఫ్రూట్స్ హోమ్ డెకోర్ కాస్మెటిక్స్, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ ఫోన్లు యాక్సెసరీస్, పెద్ద ఉపకరణాలు ఇలా ఎన్నో రకాల ఉత్పత్తులను అమెజాన్ ఇండియా దసరా డిలైట్స్‌తో ప్రత్యేకంగా పండుగ సీజన్‌లో వినియోగదారులకు విలువ ఆధారిత ఆఫర్లు ఆస్వాధించడానికి వన్‌స్టాప్ డెస్టినేషన్ ప్రసిద్ద బ్రాండ్లకు అందిస్తున్నట్టు ప్రకటించింది.





శుక్రవారం కరీంనగర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో భేటీ అయిన టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్ తదితరులు

## ప్రజాస్వామ్య తెలంగాణ కోసం కలిసి పనిచేద్దాం

### కరీంనగర్‌లో రాహుల్‌గాంధీతో కోదండరాం భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి త్వరలో జరుగనున్న ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్‌తో పొత్తులు, సీట్ల సర్దుబాటుపై చర్చ జరగలేదని టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం అన్నారు. కాంగ్రెస్ బస్సు యాత్ర సందర్భంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో శుక్రవారం కోదండరాం కరీంనగర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని రాహుల్ కోరారని, కలసి పనిచేసేందుకు ముందుకు రావాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణలో నిరంకుశ పాలన పోవాలనే అభిప్రాయాన్ని రాహుల్ వ్యక్తం చేశారని, ఈ అంశంలో తన అభిప్రాయంతో ఆయన ఏకీభవించారని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులు బిఆర్ఎస్ పాలనపైనా చర్చించామని, మరోసారి రాహుల్ టీం తమతో చర్చలు జరుపుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం కలిసి పని చేద్దామని రాహుల్‌ను కోరగా ఆయన అందుకు సమ్మతించారన్నారు. తెలంగాణలో నిరంకుశ పాలన సాగుతోందని, ప్రజా వ్యతిరేక పాలనను వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాల్సిన అవసరం ఉందన్న ఏకాభిప్రాయం వ్యక్తమైందని చెప్పారు. కాగా, కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్న నాలుగు స్థానాలను తమకు కేటాయించాలని కోదండరాం రాహుల్‌ను కోరినట్లు తెలిసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ బలహీనంగా ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని ముథోల్, ఎల్లారెడ్డి, కోరుట్ల, జహీరాబాద్ స్థానాల నుంచి తమ పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుపుతామని, ఇందుకు సహకరించాలని కోదండరాం రాహుల్‌ను విజ్ఞప్తి చేయగా ఆయన అందుకు సానుకూలంగా స్పందించినట్లు టిజెఎస్ వర్గాలు పేర్కొన్నాయి.



జివిఎస్ పురస్కార గ్రహీతలతో రమణాచారి, శ్రీసౌమ్య, వెంకట్, చెన్నయ్య తదితరులు

## సాహితీసేవా విమర్శ వికాసంలో స్వేచ్ఛగా ఎగిరిన ఖగరాజు ఆచార్య జి.వి.ఎస్

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 20, ప్రభాతవార్త :** సాహితీసేవా విమర్శ వికాసంలో స్వేచ్ఛగా ఎగిరిన ఖగరాజు, గొప్ప సంప్రదాయ ఋషితుల్యుడు, సాహితీమూర్తి ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం అని, ఆయన కుటుంబం సంస్కృతికి, సంప్రదాయాలకు నెలవని, ఆయన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగా తెచ్చిన ఖ్యాతి, చేసిన సేవలు ఎనలేనివని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఆ కుటుంబంలో శ్రీసౌమ్య వారణాసి మరువ రాలిగా అమ్మమ్మ తాతల పేర్లమీద 2019లో ధృవ ఫౌడేషన్‌ను ప్రారంభించి చేస్తున్న సాహిత్య, సామాజిక సేవాకార్యక్రమాలతోపాటు సెప్టెంబరు 10 తాత జివిఎస్ జయంతిని పురస్కరించుకొని సాహితీసేవలో కలికితురాయి వంటివారికి స్మారక పురస్కారాలు ప్రతీ సంవత్సరం అందజేయడం స్ఫూర్తిదాయకం అన్నారు. ధృవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్టి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీసౌమ్య వారణాసి నేతృత్వం, లక్ష్మి నిర్వహణలో వెంకట్ చంగవల్లి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి ఆత్మీయ అతిథులుగా డా. ముక్తేవి భారతి, డా. వాణీ భండారం, డా. జె.చెన్నయ్య, డా. జి.లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి 2023 సంవత్సరానికిగాను జివిఎస్ సాహితీ పురస్కారం ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు; సుశీల సుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారం ఆచార్య కాత్యాయనీ విద్మహేకు, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు బహుమతిని అందించి అభినందనలు, అభివాదాలు తెలిపారు. చెన్నయ్య ప్రారంభోపన్యాసం, వెంకట్ అధ్యక్షోపన్యాసాల్లో జివికె సాహితీ సేవలు, పురస్కార స్వీకర్తల గురించి సవివరంగా విశదీకరించారు. సభకుముందు వారణాసి శ్రీసౌమ్య, బృందం సమర్పించిన గాత్రకచేరి ఆహూతులను వీనులవిందు చేసింది.



ఉప్పల్ శాంతినగర్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

## ఉప్పల్ శాంతినగర్‌లో రూ.71లక్షల నగదు పట్టివేత

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 20, ప్రభాతవార్త:** సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను రాచకొండ ఎస్ఒటి పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి 71లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి ఉప్పల్ శాంతినగర్‌లో ఇద్దరు వ్యక్తులు కారులో వెళుతుండగా పోలీసులు శాంతినగర్ బస్టాప్ వద్ద కారు ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద రూ.71లక్షల 35వేల నగదు పట్టుబడినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.71లక్షల 35వేల 241 నగదుతోపాటు, ఒక టాటా హుందాయ్ వెహికిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### తనిఖీల్లో రూ. 15లక్షల 50 వేలు పట్టివేత

**ధారూర్ :** ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం వాహనాలు తనిఖీలు చేస్తుండగా రూ.15లక్షల 50 వేలు లభించింది. వివరాలు ఇలా ఉన్నాయి. మం డల పరిధిలోని పెట్రోల్‌బంక్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎలాంటి పత్రాలు లేని రూ.15లక్షల 50వేలు స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో డబ్బును సీజ్ చేసినట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

# ఉత్తర తెలంగాణకు రాహుల్ పర్యటన ఉత్ప్రేరకం

**కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపిన విజయభేరియాత్ర**
**మూడు రోజుల్లో పదకొండు నియోజకవర్గాల్లో ప్రచారం**
**సింగరేణి కార్మికులతో సమాలోచనలు**
**దోశ రుచి చూసి.. టి కొట్టు బామ్మ జీవనశైలి పరిశీలించిన గాంధీ.. నిరుద్యోగులతో బైక్ ర్యాలీ**

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణకు రాహుల్ ఉత్ప్రేరకం అయిండు. విజయభేరి బస్సుయాత్ర రాహుల్‌గాంధీని తెలంగాణ సమాజంలో ప్రజలమనిషిగా నిలబెట్టింది. ములుగు జిల్లా పాలంపేట రామప్ప గుడి నుంచి గత మూడు రోజుల క్రితం విజయభేరి బస్సుయాత్రతో బయలు దేరిన రాహుల్ దారిపొడుగునా సామాన్యులతో కలిసి వారి సాదక బాదకాలను తెలుసుకున్నారు. దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య జరిగే యుద్ధం అంటూ తెలంగాణలో జరిగే శాసనసభ ఎన్నికలను అభివర్ణిస్తూ రాహుల్ చేసిన ప్రసంగాలు తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం వూహించిన దానికంటే అత్యధికంగా ప్రజల్లో చెరగని ముద్ర వేసింది. రామప్ప దేవాలయంలో బుధవారం సాయంత్రం రాహుల్, ప్రియాంక ఆరు గ్యారెం టీలకు పూజలు చేసి బయలుదేరిన సమయం నుంచి ఆర్మూర్ వరకు ఆయన వివిధ వర్గాల ప్రజలను కలిశారు.

దారిలో చిరు హోటల్‌లో దోశను ఆరగించారు. ఆర్మూర్ సమీపంలోని పడ్గల్‌లో బామ్మ నడిపే ఓ టికొట్టులో టి తాగారు. చాకిలెట్లు ఆమెకు పంచారు. ఇందిరమ్మ మనువడు వచ్చాడని తెలంగాణ సమాజం ఆప్యాయత పంచింది. స్కూటీలపై వెళుతున్న యువతి యువకులను ఆపి ముచ్చటించారు. సెక్యూరిటీ జంజాటాలు లేకుండా ఒక సామాన్య వ్యక్తిగా అందరితో కలివిడిగా తిరగాడారు. రాహుల్ వివిధ వర్గాల ప్రజలతో కలిసిపోవడంతో విశాల ప్రజారాశులు స్వచ్ఛందగా ఆయన బస్సు యాత్రలో భాగస్వామ్యులయ్యేలా చేసింది. ప్రజలు స్వచ్ఛందంగా ఆయన యాత్రలో పాల్గొనడంతో కాంగ్రెస్ శ్రేణులలో జోష్ నింపింది. ములుగు, భూపాలపల్లి, మంథని, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, చొప్పదండి, వేములవాడ, కోరుట్ల, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ఆయన యాత్ర కొనసాగింది. నిరుద్యోగులతో బైక్ ర్యాలీ సింగరేణి కార్మికులతో సమావేశాలు నిర్వహిస్తూ ఆయన కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. నల్లబంగారం గనులు సింగరేణికి కట్టబెట్టకుండా ప్రైవేటు పరంచేస్తున్న పాలకుల దాష్టికాన్ని కార్మికులు రాహుల్‌కు వివరించారు. గనులు, బ్యాంకులు జాతీయం చేసిన ఇందిరమ్మ వారసత్వం నిలుపు కుంటానని రాహుల్ వాగ్దానం చేయడం ఉత్తర తెలంగాణలోని 15 జిల్లాలపై ప్రభావం పడుతుంది.

నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో వచ్చి అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వంను ఇంటిదారి పట్టించాలని ఆయన ప్రజలను కోరారు. రాహుల్ చేసిన ప్రసంగాలకు ప్రజలనుంచి చప్పట్లు ఈలలు రూపంలో స్పందన రావడంతో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కూడా ఉప్పొంగి పోయారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి వంటి హేమాహేమి నాయకులు రాహుల్ బస్సుయాత్ర సందర్భంగా చేరినారు. కొత్త చేరికలు



విజయభేరి బస్సుయాత్రలో భాగంగా ఓ మొబైల్ వాహనంలో నడిపే టిఫిన్ సెంటర్‌లో దోశ తయారుచేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

ప్రజల స్పందన వెరశి ఉత్తర తెలంగాణలోని భారత రాష్ట్రసమితి కోటలో పాగా వేసేందుకు రాహుల్ తొలివిడుత విజయభేరి యాత్ర కాంగ్రెస్ శ్రేణులకు నైతికస్థైర్యం నింపింది. రాహుల్ నిర్వహించిన బస్సుయాత్రలోని పదకొండు నియోజకవర్గాల్లో కేవలం రెండు మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలు వున్నాయి. 403 కిలోమీటర్లు తొలివిడుత బస్సుయాత్ర కొనసాగింది. నిజామాబాద్ సభ అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినప్పటికి ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో రాహుల్ పర్యటన ప్రభావం పడుతుందనడంలో అతిశయోక్తిలేదు.

# సిట్టింగ్ ఎమ్మెల్యేలకు బి-ఫారమ్ టెన్షన్

**అభ్యర్థిత్వం ఖరారుపై సందిగ్ధత, మరో 11మందికి పెండింగ్, అబ్రహం ఆందోళన**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** బిఆర్ఎస్ అభ్యర్థులకు దశలవారీగా బీఫారాలు ఇస్తున్నారు. ఈనెల 15 నుంచి శుక్రవారం వరకు 108 మంది అభ్యర్థులకు కెసిఆర్ బీ ఫారాలు పంపిణీ చేశారు. మరో 11 మందికి నేడో,రేపో ఇవ్వనున్నారు. సెంటిమెంట్ కారణంగా బీఫారం తీసుకోని సనత్‌నగర్ అభ్యర్థి మంత్రి శ్రీనివాస్ యాదవ్... శుక్రవారం బీఫారం తీసుకున్నారు. అయితే అలంపూర్ బీఫారం ఎవరికి దక్కనుందనే అంశంపై పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అభ్యర్థులందరికీ బీఫారాలు ఇచ్చిన బిఆర్ఎస్ అధిష్ఠానం... అలంపూర్ అభ్యర్థికి ఇవ్వకపోవడం చర్చకు దారి తీసింది. ఆగస్టు 21న ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించిన కెసిఆర్... అలంపూర్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం పేరు ప్రకటించగా... ఆయన్ను మార్చాలని నియోజకవర్గంలో అసమ్మతి గుప్పుమంది. పలువురు నాయకులు కెటిఆర్,హరీశ్‌రావును కలిసి అబ్రహంను మార్చకపోతే... పార్టీ అభ్యర్థిని గెలిపించబోమని అల్టిమేటం జారీ చేశారు. నియోజకవర్గంలోని పరిస్థితిని.... కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని వారికి మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చారు. ఈ తరుణంలో... అలంపూర్ బీఫారం పెండింగ్‌లో పెట్టడంపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఒకటి, రెండు రోజులు ఆలస్యమైనా బీఫారం తనకేనని అబ్రహం... ధీమాతో ఉన్నారు. తనకు లేదా తన కుమారుడికి అవకాశం ఇవ్వాలని మాజీ ఎంపీ జగన్నాధం కోరుతున్నారు. అనుచరుడికే టికెట్ ఇవ్వాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పట్టుబట్టుతున్నారు. గురువారంనాడు తెలంగాణ భవన్‌లో దివ్యాంగుల సభకు హాజరైన కెటిఆర్‌ను కలిసేందుకు అబ్రహం,మంద జగన్నాధం యత్నించారు. ప్రకటించిన అబ్రహంకే బీఫారం దక్కుతుందా... లేదా అధిష్ఠానం నిర్ణయం మార్చుకుంటుందా అనే విషయంపై ఒకటి,రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పెండింగ్ స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి,మల్కాజగిరికి మర్రి రాజశేఖర్‌రెడ్డికి నేరుగా బీఫారాలు ఇచ్చేశారు. నర్సాపూర్‌లో మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డికి ఇవ్వాలని బిఆర్ఎస్ భావిస్తుండగా... తనకే ఇవ్వాలని సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పట్టుబట్టుతున్నారు. కెటిఆర్,హరీశ్‌రావు మాట్లాడినా... మదన్‌రెడ్డి ససేమిరా అంటున్నారు. స్వయంగా కెసిఆర్ చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# మరోసారి పోలీసు అధికారుల బదలీ



టాస్క్‌ఫోర్స్ డిసిపిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నితికాపంత్

**● టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు బదలీ**
**● కొత్త బాస్‌గా నితికాపంత్**

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర సర్కారు శుక్రవారం నాడు మరి కొందరు పోలీసు అధికారులను బదలీ చేసింది. నగర టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న రాధాకిషన్ రావుతో పాటు మరికొందరు మరికొందరు అధికారులు బదలీ అయిన వారిలో వున్నారు. టాస్క్‌ఫోర్స్ కొత్త బాస్‌గా తొలిసారిగా ఒక మహిళా ఐపిఎస్‌ను సర్కారు నియమించింది. 2017 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన నితికాపంత్ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా నియమితులయ్యారు. నగర టా స్క్‌ఫోర్స్‌కు పదేళ్ల తరువాత ఒక ఐపిఎస్ అధికారి బాస్‌గా నియమితులు కావడం గమనార్హం. ఇంతకు ముందు కొల్లి రఘురామ రెడ్డి అనే ఐపిఎస్ అధికారి అదనపు డి సిపి హోదాలో టాస్క్‌ఫోర్స్‌కు బాస్‌గా కొన్ని నెలల పాటు పనిచేశారు. రఘురామ రెడ్డి ప్రస్తుతం ఎపిలో డిఐజిగా వున్నారు. ఆయన తరువాత ఇన్నాళ్లకు మరోసారి ఐ పిఎస్ అధికారి అది కూడా మహిళను నియమించడం గమనార్హం. కాగా తన నియామకం జరిగిన వెంటనే నితికా పంత్ శుక్రవారం రాత్రి సికింద్రాబాద్‌లోని టాస్క్‌ఫోర్ ్స కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. దీంతో పాటు రాచకొండ జాయింట్ పరిపాలనా విభాగం జాయింట్ సిపిగా పోలీసు శిక్షణా విభాగం ఐజిగా వున్న డాక్టర్ తరుణ్ జోషిని సర్కారు నియమించింది. ఇంతకు ముందు ఇక్కడ వున్న అంబర్ కిషోర్ ఝా వరంగల్ పోలీసు కమిషనర్‌గా బదిలీ కావడం తెలిసిందే. దీంతో పాటు ఇటీవల ఉన్నపళంగా బదిలీ అయిన ఐపిఎస్ అధికారుల్లో పలువురికి కొత్తచోట్ల పోస్టింగులు ఇస్తూ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. వరంగల్ కమిషనర్‌గా పనిచే సిన రంగనాథ్‌ను తెలంగాణ పోలీసు అకాడమిలో జాయింట్ డైరక్టర్‌గా నియమించగా సూర్యాపేట్ ఎస్‌పిగా పనిచేసిన రాజేంద్రప్రసాద్‌కు అక్కడే డిప్యూటీ డైరక్టర్‌గా నియ మించారు. కామారెడ్డి ఎస్‌పిగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డిని సిఐడిలో నియమించగా నాగర్‌కర్నూలు ఎస్‌పిగా పనిచేసిన వెంకటేశ్వర్లును గ్రే హౌండ్స్‌లో నియమించారు. కాగా నగర పోలీసు విభాగంలోని సౌత్ వెస్ట్ జోన్ డిసిపిగా రోహిత్ రాజ్, సౌత్, ఈస్ట్ జోన్ డిసిపిగా బాలస్వామిని, ట్రాఫిక్ డిసిపిగా ఆర్.వెంకటేశ్వర్లును, పెద్దపల్లి డిసి పిగా సునీతా మోహన్‌ను నియమింయారు. కాగా నగర పోలీసు కమిషనర్‌గా పనిచేసిన సి.వి ఆనంద్‌కు సర్కారు ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

### ఎన్నికల నేపథ్యంలో కొనసాగుతున్న తనిఖీలు

## రూ.286.74 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న తనిఖీల్లో పెద్ద మొత్తంలో నగదు, బంగారం, మద్యం, కానుకలు పట్టుబడుతున్నాయి. అక్టోబర్ 9 నుంచి శుక్రవారం వరకు జరిగిన తనిఖీల్లో పట్టుబడిన వాటి మొత్తం విలువ రూ.286.74 కోట్లు దాటింది. గడిచిన 24 గంటల్లో రూ.8కోట్లకు పైగా నగదు, 38 కిలోల బంగారం, 189 కిలోల వెండి,186 క్యారెట్ల వజ్రాలు,ఐదు గ్రాముల ప్లాటినం,ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. గురువారం నుంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాల విలువ రూ.28.73 కోట్లకు పైగా ఉంది. మొత్తంగా గడిచిన 24 గంటల్లో స్వాధీనం అయిన నగదు,అభరణాలు,ఇతరాల విలువ రూ.42.93 కోట్లు,అక్టోబర్ 9 నుంచి రూ.96 కోట్ల నగదు పట్టుబడగా, స్వాధీనం చేసుకున్న బంగారం, ఆభరణాల విలువ రూ.149.14 కోట్లు,దీంతో పాటు రూ.12 కోట్ల విలువైన మద్యం, రూ.9 కోట్లు విలువైన డ్రగ్స్, రూ.19 కోట్లకు పైగా విలువైన ఇతర కానుకలను పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## తగ్గుతున్న పత్తి ధరలు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి ధరలు రోజురోజుకూ తగ్గు తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే ధరలు తగ్గు తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పత్తి క్వింటాలకు గరిష్టంగా రూ. 7 వేల వరకూ పలుకుతోంది. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు చూస్తే ఇక్కడకు 2,200 పత్తి బస్తాలు రాగా, క్వింటాల్‌కు గరిష్టంగా రూ. 7,020 , కనిష్టంగా రూ.4,600 ధర పలికింది. సీజను ప్రారంభంలోనే పత్తి ధరలు ఈ విధంగా ఉంటే పూర్తి స్థాయిలో మార్కెట్‌లోక వచ్చి నట్లయితే ధరలు ఎలా ఉంటాయనేదానిపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**● హైదరాబాద్ నుంచి మహారాష్టకు స్మగ్లింగ్**

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యం స్మగ్లింగ్ ఆగడం లేదు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తక్కువ ధ రకు సేకరించిన రేషన్ బియ్యాన్ని జహీరాబాద్‌లో దాచవుంచి అక్కడి నుంచి ఎక్కువ ధరకు మహారాష్ట్రలో అమ్ముతున్న వైనం ఇది. ఇద్దరు వ్యక్తులు ఈ గోల్‌మాల్ వ్యవ హారానికి పాల్పడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా 23,500 కిలోల రేషన్ బియ్యం బస్తాలతో పాటు దీనిని తరలిస్తున్న ఇద్దరు నేరగాళ్ల తో పాటు లారీని కూడా జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (30) ఓ రౌడీషీటర్. రేషన్ బియ్యం స్మగ్లింగ్‌లో ఆరితేరిన ఇతనిపై ఇప్పటికే అనేక కేసులున్నాయి. స్థానికంగా పాన్ షాప్‌ను నిర్వహించే ఇ తను ఇదే సమయంలో రేషన్ బియ్యం స్మగ్లర్‌గా ఆరితేరాడు. మలక్‌పేట్‌తో పాటు చుట్టుపక్కన గల ప్రాంతాలలో మురికివాడల ప్రజల నుంచి కిలో ఏడు రూపాయల చొప్పున రేషన్ బియ్యం కొని దానిని జహీరాబాద్‌లోని ఓ గోదాములో దాచి వుంచే వాడు. ఆ తరువాత ఇదే బియ్యాన్ని 30 రూపాయలకు కిలో చొప్పున అమ్ముతుంటా డు. ఈ బియ్యాన్ని మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన సమద్ బేగ్ అమీర్ బేగ్ (22) అనే మరో స్మగ్లర్ కొనేవాడు. ఇతను ఈ బియ్యాన్ని మహారాష్ట్రలో మరింత ఎక్కు వ ధరకు అమ్ముతుంటాడు. కాగా ఇమ్రాన్ కొన్ని రోజులుగా ఆయా ప్రాంతాల మురికివాడల నుంచి 23వేల 500 కిలోల రేషన్ బియ్యాన్ని ఖరీదు చేశాడు. ఈ బియా ్యన్ని ఒక లారీలో లోడ్ చేసి జహీరాబాద్‌కు తరలిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం, పౌర సరఫరాల విభాగం అధికారులు గురువారం రాత్రి మలక్‌పేట్ వద్ద దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు స్మగ్లర్లతో పాటు లారీలో లో డ్ చేసివున్న 23,500 కిలోల రేషన్ బియ్యం పట్టుబడింది. దీంతోపాటు నిందితులకు చెందిన రెండు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసు కున్నారు. పట్టుబడ్డ రేషన్ బియ్యం విలువ పది లక్షల రూపాయలుగా తేలిందది. పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని నిందితులతో పాటు పౌర సరఫరాల విభాగం అధికారులకు అప్పగించారు.




టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడిన రేషన్ బియ్యం, ఇద్దరు స్మగ్లర్లు

## స్కాంగ్రెస్ వారసుడు రాహుల్‌గాంధీ

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** అవినీతిపై స్కాంగ్రెస్ పార్టీ వారసుడు రాహుల్‌గాంధీ మాట్లాడుతూ విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కెటిఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. టికెట్‌లు అమ్ముకున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ నేతలే ఈడికి ఫిర్యాదు చేశారన్నారు. ఓటుకు నోటు కేసులో ఆయన ఇప్పటికే పట్టుబడ్డారని అన్నారు. పిసిసి పోస్టులను రూ.50కోట్లకు అప్పటి ఇంచార్జ్ అమ్మితే రేవంత్ కొన్నాడని ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం ఆరోపించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కాంగ్రెస్ అవసరం లేదని గాంధీజీ అన్నారు. ఇలాంటివారు కాన్యరగెస్‌లో ఉంటారని ఆయన ఆనాడే ఊహించారేమో? ఇంత అవినీతి పార్టీలో ఉన్న రాహుల్ అక్రమాలపై మాట్లాడట హాస్యాస్పదం అంటూ కెటిఆర్ ఎద్దేవా చేశారు.

## వారంలో మూడింతలు పెరిగిన ఉల్లి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** పండుగ రోజుల్లో సామాన్యులకు ఉల్లి షాక్ ఇచ్చింది. తెలంగాణలో ఇప్పటికే ఉప్పు, పప్పు తదితరనిత్యావసర ధరల పెరుగుదలతో సతమతమవుతున్న సమాన్యులకు ఇప్పుడు ఉల్లి ఉల్లి కూడా పెరగడంతో ఆందోళన చెందుతున్నారు. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్ మార్కెట్లకు ఉల్లిపాయలు వస్తుంటాయి. వారం రోజులుగా ఉల్లి ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి. నాలుగైదు రోజుల్లోనే కిలోకు 10 రూపాయల మేర పెరిగింది. రైతు బజార్లలో కిలో 30 రూపాయల వరకూ పలుకుతుండగా, మాల్స్, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని దుకాణాల్లో 35 రూపాయల నుండి 40 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. ఈ ఏడాది మార్చితో పోలిస్తే కిలోకు సగటున 150 శాతం పైగా ధరలు పెరిగాయి. నిన్న మొన్నటితో పోలిస్తే మూడు రెట్లు ఉల్లి ధర పెరిగింది. పదిహేను రోజుల క్రితం కిలో ఉల్లి ధర 15 రూపాయల నుండి 20 రూపాయల వరకూ ఉండగా, ఇప్పుడు ఏకంగా 35 రూపాయల నుండి 40 రూపాయలకు పెరిగింది.

## బంగాళాఖాతంలో వాయుగుండం!

### దసరాకు పెరగనున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** మరో మూడు రోజుల్లో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడనుంది. ఇది ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం దిశగా ఈ నెల 22వ తేదీ నాటికి బలపడి తీవ్ర వాయుగుండంగా మారనుంది. అయితే దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌కు వర్ష సూచన ఉండగా, తెలంగాణలో మాత్రం ఇందుకు భిన్నంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తీవ్ర వాయుగుండం కారణంగా దసరాకు ఉష్ణోగ్రతలు పెరిగ ఛాన్స్ ఉందని వెల్లడించింది. కాగా తెలంగాణలో ఇప్పటికే వర్షాలు లేకపోగా వర్షా భావ పరిస్థితులు ఏర్పడి దాదాపు నెల రోజులు కావస్తోంది. అక్టోబరు నెలలో ఇప్పటి వరకూ సున్నా డిగ్రీల వర్షపాతం నమోదు కావడం ఇదే తొలిసారి. దీనికి తగినట్లుగా మధ్యాహ్నం ఎండలు, రాత్రి పూట చలితో రాష్ట్రంలో భిన్న వాతావరణం నెలకొననుందని అంచనా. నవంబరు వరకూ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉండగా, అదే నెల 15వ తేదీ తర్వాత చలి పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోపక్క రాష్ట్రంలోని ఉష్ణోగ్రతలు 4 నుండి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో గరిష్టంగా 34.8 డిగ్రీలు, కనిష్టంగా 21 డిగ్రీలు, భద్రాచలంలో 35 డిగ్రీల నుండి 25 డిగ్రీలు, హాకీంపేట్‌లో 31.7 డిగ్రీల నుండి 20.4 డిగ్రీలు, దుండిగల్‌లో 32.5 డిగ్రీల నుండి 21.4 డిగ్రీలు, హన్మకొండలో 33.5 డిగ్రీల నుండి 22 డిగ్రీలు, హైదరాబాద్‌లో 33.1 డిగ్రీల నుండి 22.5 డిగ్రీలు, ఖమ్మంలో 35 డిగ్రీల నుండి 25 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 32.5 డిగ్రీల నుండి 22.6 డిగ్రీలు, మెదక్‌లో 33.6 డిగ్రీల నుండి 19.3 డిగ్రీలు, నల్లగొండలో 34 డిగ్రీల నుండి 22.8 డిగ్రీలు, నిజామాబాద్‌లో 33.9 డిగ్రీల నుండి 22.2 డిగ్రీలు, రామగుండంలో గరిష్టంగా 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 22.4 డిగ్రీలు నమోదయ్యాయి.

# ఇజ్రాయెల్‌లో ఇండియన్ సూపర్ ఉమెన్..



కంటికి రెప్పలా కాపాడారు ఇజ్రాయెల్‌లో హోమ్ నర్స్‌లుగా పనిచేస్తున్న కేరళకు చెందిన సబిత, మీరా మోహన్‌లు... దక్షిణ ఇజ్రాయెల్.. గాజా సరిహద్దుకు రెండో కిలోమీటర్ల దూరంలో ఉన్న నిర్ ఓజ్ కిల్బుట్జ్ పట్టంలో ఒక ఇంట్లో 85 సంవత్సరాల షాలిక్, 76 సంవత్సరాల రహెల్ దంపతులకు నలుగురు పిల్లలు. పిల్లలు వేరు వేరు ప్రాంతాలలో ఉంటున్నారు. రహెల్ అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెను చూసుకోవడానికి ఆ రోజు ఆ ఇంట్లో సబిత, మీరా మోహన్ అనే ఇద్దరు హోమ్‌నర్స్‌లు ఉన్నారు. ఉదయం ఆరున్నర ప్రాంతంలో సైరన్ మోత వినిపించింది. ప్రజలు బాంబ్ షెల్టర్‌లలో తల దాచుకోవాలని చెప్పే సైరన్ అది. 'ఆ ఉదయం సైరన్ మోగేసరికి గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. సెకండ్ల వ్యవధిలో సేఫ్టీరూమ్‌లోకి వెళ్లాలి. ఇంతలో రహెల్ కుమార్తె నుంచి ఫోన్ వచ్చింది. బయట పరిస్థితి భయానకంగా ఉంది అని ఆమె చెప్పింది. మాకు ఏం చేయాలో తోచలేదు. ఇంటిముందు, వెనుక తలుపులకు తాళాలు వేసి అమ్మానాన్నలను తీసుకొని, పాస్‌పోర్ట్, డైపర్‌లు, యూరిన్ పాట్, మందులతో సెక్యూర్ రూమ్‌లోకి వెళ్లాలని ఆమె చెప్పింది. షాలిక్, అనారోగ్యంతో ఉన్న రహెల్‌ను నడిపించుకుంటూ షెల్టర్ రూమ్‌లోకి వెళ్లాం. ఈలోపే మిలిటెంట్‌లు ఇంట్లోకి ప్రవేశించారు. అద్దాలు బద్దలు కొట్టారు. వస్తువులు ధ్వంసం చేశారు. షెల్డర్‌రూమ్‌పై కాల్పులు జరుపుతున్నారు. ఐరన్ డోర్ వెనకే మా శరీరాలను గట్టిగా ఆనించి ఎన్నో గంటలపాటు నిల్చున్నాం. అదృష్టవశాత్తు ఐరన్ డోర్ ధ్వంసం కాలేదు. ధ్వంసం అయి ఉంటే ఎవరి ప్రాణాలు మిగిలేవి కావు' అంటూ ఆ భయానక ఘటనను గుర్తు తెచ్చుకుంది 39 సంవత్సరాల సబిత. కేరళకు చెందిన సబిత, మీరా మోహన్‌ల సాహసం, మానవత్వం గురించి ఢిల్లీలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ఇండియన్ సూపర్ ఉమెన్ అంటూ ప్రశంసించింది. ❑

**బతికి ఉంటే బలుసాకు తిని బతకవచ్చు.** అనుకునే భయానక పరిస్థితుల్లో ఉండి కూడా, తమకు ఏమైనా ఫరవాలేదు. నిస్సహాయులైన వృద్ధదంపతులకు ఏమీ కాకూడదని వారిని

## నేటి అలంకరణ

# శ్రీ లలితా త్రిపుర సుందరి



"ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తిక శోభినాశమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్"

దసరా ఉత్సవాలలో ఏడవ రోజున అమ్మవారిని శ్రీ లలితా త్రిపురసుందరీ దేవిగా అలంకరిస్తారు. త్రిపురాత్రయంలో రెండో శక్తి లలితా అమ్మవారు. దేవీ ఉపాసకు లకు ఈమె ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం లలిత త్రిపురసుందరీదేవి అమ్మవారు. శ్రీ పార్వతి, శ్రీలక్ష్మి, శ్రీ సరస్వతిల శక్తులతో కూడిన దివ్యశక్తులను కలిగిన మాతగా శ్రీ లలితా త్రిపురసుందరీదేవి దర్శనమిస్తుంది. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్టాన దేవతగా లలిత త్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ అమ్మవారు. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున శ్రీలక్ష్మీదేవి, ఎడమ వైపున శ్రీసరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. ఇరు ప్రక్కల లక్ష్మీ సరస్వతు లను వుంచుకొని, మనం ప్రార్ధించిన వెంటనే దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వర్యాభీష్టాలను ఈ అమ్మ వారు సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహార రూపిణి, కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు(ముత్తైదువలు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**అలంకారం :** అమ్మవారిని గంధపు వర్ణంతో పట్టు చీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రేనమః " అనే మంత్రాన్ని 108సార్లు జపించాలి. శ్రీచక్రానికి లలితా అష్టోత్తరంతో కుంకుమార్చన చేస్తూ పూజించాలి.

**నివేదన :** గారెలు నివేదన చెయ్యాలి. మాంగల్యబలం కోరుతూ సువాసినిలకు పూజ చేయ్యాలి.

–భట్టిప్రోలు నటరాజకుమార్, **ప్రభాతవార్త, విజయవాడ**

# అందమైన దుర్గమ్మ నగలు





శరన్నరాత్రులు అద్వితీయమైన అందం.. అమ్మది. దసరా ఉత్సవాల్లో మాత్రమే అలంకరించే ఈ నగలతో.. బెజవాడ దుర్గమ్మ అందం రెట్టింపవుతుంది. స్వర్ణకవచం, అభయముద్రలు, త్రిశూలంతో స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి మెరిసిపోతుంటే, బాల త్రిపుర సుందరీదేవి బంగారు కిరీటం, ముత్యాల హారాలతో మురిసిపోతుంది. ఇక సరస్వతీదేవి రూపం.. బంగారువీణ, పగడాల హారం, వడ్డాణంతో చూడ్డానికి రెండుకళ్లూ సరిపోవు. కాసులపేరు పూలజడ ఏ రూపానికైనా ఒదిగిపోతాయి. బతుకమ్మ, దసరా అంటేనే దాండియా, గర్బా నృత్యాల కోలాహలం! ఈ నవరాత్రులూ యువతులు, మహిళలు 'దాండియా ఆటలు ఆడ.. సరదా పాటలు పాడ..' అంటూ తమ ఆటపాటలతో అమ్మవారిని ప్రసన్నం చేసుకుంటుంటారు. అయితే ఈ సరదా ఆటల్లో దాండియా స్టిక్స్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఎందుకంటే చాలామంది అమ్మాయిలు సాధారణ కోలలతో పాటు వివిధ రకాలుగా అలంకరించిన దాండియా స్టిక్స్‌ని ఎంచుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. వారి అభిరుచులకు తగినట్లుగానే ఏటికేడు ఆకర్షణీయంగా ముస్తాబై అతివల మనసు దోచుకుంటుంటాయివి.









## వెన్న ముద్దల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో 8వ రోజైన వేపకాయ బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను ఎనిమిది ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం దంచి, నువ్వులు, వెన్న కలుపుతారు, వాటి ముద్దలు చేస్తారు







# బరువు తగ్గడం లేదా..

కొంతమంది ఎన్ని ప్రయత్నాలు చేసినా పెద్దగా బరువు తగ్గరు. అన్నీ సరిగ్గానే చేస్తున్నా కదా అనుకుంటారు. అందుకు గల కారణాలేంటో తెలుసుకుందామా ...

అతిగా వ్యాయామాలు చేయడమే. ఎంత చక్కటి వర్కవుటైనా.. ఇన్నిసార్లు.. ఇంతసేపు చేయాలనే నియమం ఉంటుంది. అలా కాకుండా త్వరలో బరువు తగ్గాలని మితి మీరి వర్కవుట్లు చేస్తే అనారోగ్యాల బారిన పడతారు. కాబట్టి క్రమపద్ధతిలో చేయాలి. మధ్య మధ్యలో విరామాలూ తప్పనిసరి.

**నిద్ర లేకపోవడం..** కంటి నిండా నిద్ర పోకపోతే జీవక్రియల వేగం నెమ్మదిస్తుంది. ఒత్తిడి పెరుగుతుంది. నిద్రలేమి వల్ల కూడా బరువు పెరుగుతారని పరిశోధనలు చెబుతున్నాయి. రోజులో కనీసం ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. అలాగే రోజూ ఒకే సమయానికి నిద్రపోయేందుకు ప్రయత్నించాలి.

**సరిపడా తినక..** అవును మీరు చదివింది కరెక్టే. మీ శరీరానికి సరిపడా ఆహారం తీసుకోకపోతే మీ మెదడు ఇప్పటికే ఉన్న కొవ్వు నిల్వలను ఎక్కువగా ఖర్చు చేయదు. జీవ క్రియలూ మందగిస్తాయి. దాంతో కెలొరీలు ఖర్చుకావు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు ఆహారం మానేయకుండా పోషకభరితమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని మితంగా తీసుకోవాలి.

**అతిగా తినడం..** బరువు తగ్గాలనుకునే వాళ్లు ఆహారం మీద నియంత్రణ తెచ్చుకోవాలి. ఆకలిని పెంచే జ్యూస్‌లు, కెలొరీలు ఎక్కువగా ఉండే శీతల పానీయాలు తీసుకోవద్దు. వీటికి ప్రత్యామ్నాయంగా నీళ్లు తాగండి. పోషకాలుండే ఆహారం మితంగా తీసుకోండి.



**పిండి పదార్థాలు ..** కార్బొహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే బియ్యం, చక్కెర, బ్రెడ్ లాంటివి వీలైనంత వరకు తగ్గించాలి. వీటి నుంచి అందే పోషకాలు తక్కువ. అలాగే ఎక్కువ మొత్తంలో గ్లైసిమిక్ లభ్యమవుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి బరువు తగ్గకుండా తద్దుకుంటుంది. కాబట్టి వాటికి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. ❑

# పిల్లల్లో రేచీకటి - 2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**నిర్ధారణ :** రక్త పరీక్షలు, ఎక్స్ రే, కంటి పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు – చికిత్స** :..... ఆరునెలల నుండి ఆరేళ్ల వయస్సు లోపు పిల్లల్లో విటమిన్ 'ఎ' లోపం లేకుండా ముందే ఆహార పదార్థాల్ని ఇవ్వాలి. చూపులో తేడా ఉన్నప్పుడు కంటి డాక్టర్ దగ్గరకెళ్లి కంటి కండరాల పనితీరు, దృష్టి స్పష్టత, ఐబాల్ కాంతికి ఎలా స్పందిస్తుంది. కంటి ఆరోగ్యం గురించి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

విటమిన్ 'ఎ' డ్రాప్స్ ఎక్కువగా వాడరాదు. విటమిన్ 'ఎ' శరీరంలో ఎక్కువ కావడాన్ని హైపర్ విటమినోసిస్ 'ఎ' అంటారు. దీనివల్ల కూడా వికారం, వాంతులు, తలనొప్పి, న్యూరాలాజికల్, సమస్యలు, లివర్‌వాపు, ఎముకలు బలహీనమైన వాపురావడం, విరగడం, కన్‌ఫ్యూజన్, నోటిలో అల్సర్స్ ఏర్పడతాయి. కాబట్టి కంటి చూపు మెరుగు కాగానే విటమిన్ 'ఎ' లోపాన్ని సరిదిద్దనట్లే కాబట్టి డాక్టర్ల పర్యవేక్షణలో ఆహార పదార్థాల ద్వారా విటమిన్ 'ఎ) అందివ్వడం అన్ని విధాలా మంచిది.

అవసరాన్ని బట్టి కంటిఅద్దాలు, కాంటాక్ట్‌లెన్స్, సర్జరీ, మందులు వాడుకోవాల్సి ఉంటుంది. కారణాన్ని బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది.

ప్రెగ్నెన్సీ గా ఉన్నప్పుడే తల్లికి పోషకాహార లోపం లేకుండా విటమిన్ 'ఎ' ఇవ్వగలిగితే చాలా వరకు పుట్టుకతో లోపాలు రాకుండా ఆరికట్టవచ్చు.



**హోమియో చికిత్స:** ఆర్జెంటమ్ నైట్రికం : కనురెప్పలు పుండువలె ఉండి దళసరిగ, ఉబ్బరించి ఉండి ఉదయాన అంటుకొనిపోతాయి. రేచీకటి, వెచ్చని గదిలో కన్నులు త్వరగా అలిసిపోతాయి. చూపు సరిగా కన్పించక తలనొప్పి, కండ్లు చికిలింఇ చూడడం ఉండే పిల్లకు మంచి మందు.

**రానన్క్యులస్ :** పగలు అంధ్యత్వం ఉంటుంది. కన్నుల ముందు పొగమంచు ఉన్నట్లు రాత్రిళ్లు ఉంటుంది. కనుగ్రడ్లయందు బరువుగా, పొపస్పిగా, మంటగా ఉండే వారికిది ఉపయోగపడే మందు

**సల్ఫర్ :** ..నడినెత్తిన వేడిగా ఉంటుంది. కన్నుల్లో మంట బాధ, ఎర్రబడడం, చర్మ వ్యాధులతో మురికిగా ఉండే పిల్లలు ముందుకు వంటి నడచునట్టి, కూర్చుండు నట్టి వారికిది ఉపయోగపడే మందు.

**స్ట్రమోనియం :** కన్నులు బాగా తెరుచుకొని ప్రకాశవంతంగా ఉంటాయి. కనుపాపలు చాలా పెద్దవై దేన్ని గ్రహించలేవు. చీకటిలో, ఒంటిరిగా ఉన్నప్పుడు భయంతో నడువలేరు. నిద్ర నుంచి లేవగానే భయంతో చుట్టి చూడ́డానికి కాంతికి యిష్టం లేనట్లుంటారు. పిల్లల్ని కోప పడినపుడు వారి కనుపాపలు పెద్దవై ఆడ్డు వస్తువులు సరిగా కనపడక అస్పష్టంగా మాట్లాడుతారు.

**ఆసిడ్ నైట్రికమ్ :** శారీరక మానసిక నీరసం, నిద్రలేమి బలబద్ధకం, తేలికగా జలుబు దీర్ఘ వ్యాధులతో బాధ పడే వారిలో కన్పించే విటమిన్ ఎ' లోపానిది మంచి మందు కంటిలో పుల్లముక్క గ్రుచ్చుకున్నట్లుండి ఆందోళనతో కండ్లు మూసుకొని, నులుముకొనే పిల్లలికిది మంచి మందు. ఇవేగాక వ్యాధి లక్షణాల్ని బట్టి బెల్లడోనా, పచ్చటిల్లా, లెకోపోడియం, మెడోరినమ్, యంగ్రేషియ మందుల్ని వాడుకోవచ్చు. ❑

ఆరోగ్య భాగ్యం

# పండగను పిల్లలకు పరిచయం చేద్దామా ?



**భారతదేశంలో ముఖ్యమైన పండగల్లో దసరా ఒకటి. చెడుపై మంచి విజయాన్ని సాధించిన రోజుగా విజయదశమిగా సంబరాలు చేసేఉకుంటాం. వేడుకలేనా.. మరి వాటి వెనక ఉన్న కథలూ పిల్లలకి తెలియాలిగా! కాబట్టి...**

- దసరాలో సరస్వతి పూజ చేస్తాం కదా! పిల్లలను పూజలో వారి పుస్తకాలను ఉంచమనండి. అవి దేవీ స్వరూపమని చెప్పండి. పుస్తకాలను, చదువును గౌరవించడం నేర్చుకుంటారు.
- దేశంలో విజయదశమి నాడు కొన్ని ప్రాంతాల్లో రావణ దహనం నిర్వహిస్తారు కదా! ఇంట్లో పిల్లలతో రావణుడి బొమ్మను తయారు చేయించి, దాని వెనక కథను చెప్పండి. మధ్యలో తమ మార్చుకోవాల్సిన చెడు లక్షణాలనూ ఉదహరిస్తే సరి. తీరు మార్చుకోవడానికి ప్రయత్నిస్తారు.
- మీ పిల్లలకి తమ స్నేహితులను ఆహ్వానించమని చెప్పండి. అందరినీ కూర్చోబెట్టి దసరాల సంబంధిత కథలనరు చెప్పండి. ఆసక్తిగా వింటారు. పూర్తయ్యాక ప్రశ్నలు వేస్తానని చెబితే ఇంకా ఉత్సాహం చూపిస్తారు. అయితే గెలిచిన వారికి బహుమతులూ ఇవ్వాలి మరి.
- పిల్లలకు ఆహ్లాదంతో పాటు ఉత్తేజాన్ని కలిగించే కార్యకలాపాలను చేయించాలి. అందుకు పూజా మందిరం పూజా స్థలంలో పువ్వులతో రంగోలి వేయమని చెప్పాలి. పని పంచుకోవడం తెలియడమే కాదు.. మీకూ సాయంగా ఉంటారు.
- దసరాకి కొందరికి బహుమతులు ఇచ్చే అలవాటు ఉంటుంది. పిల్లలతో ఇప్పించానుకుంటే వారితోనే సిద్ధం చేయించండి. స్వయంగా బొమ్మలు, గ్రీటింగ్ కార్డులు వంటివి తయారు చేయిస్తే ఇంకా మంచిది. రంగులు వేసిన మట్టి దీపాలు ఇప్పించినా సరే స్వయంగా ఇచ్చామన్న భావన వారికీ కలుగుతుంది వారి సృజనాత్మకతా బయటపడుతుంది.
- పూజా ప్రసాదాల తయారీలో సాయం చేయయనండి. వారితో లడ్డూలు చుట్టించి బంధువులకి, స్నేహితులకి పంచేలా చేయాలి. పిల్లల సందడితో ఇల్లంతా ఆహ్లాదంగా మారుతుంది.
- కొందరు పిల్లలు సౌకర్యంగా లేవంటూ సంప్రదాయ దుస్తులను ధరించరు. వాటి తయారీ, వాటితో ముడిపడిన మన సంప్రదాయాల గురించీ చెప్పండి. వేయించాక ఇంట్లో వాళ్లందరినీ ఎలా ఉందో అడిగి కనుక్కోమనండి. అందరూ బాగుంది అంటే వాళ్లూ ఉత్సాహంగా వేసుకుంటారు. ❑

# ‘అనుకున్నవన్ని జరగవు కొన్ని’ ‘అల్లరి’ నరేష్‌చే పోస్టర్ లాంచ్

శ్రీరామ్ నిమ్మల, కలపాల మౌనిక జంటగా నటిస్తున్న చిత్రం ‘అనుకున్నవన్ని జరగవు కొన్ని’ . శ్రీ‘అనుకున్నవన్ని జరగవు కొన్ని’ శ్రీ భారత ఆర్ట్స్ సంస్థ నిర్మిసునతన్న ఈచిత్రానికి జి.సందీప్ దర్శకత్వం వహిస్తునాననరు.. తాజాగా ఈచిత్రం పోస్టర్‌ను అల్లరి నరేష్ విడుదల చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ‘అనుకున్నవన్ని జరగవు కొన్ని’ టైటిల్ లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు.. పోస్టర్ ఆసక్తికరంగా ఉంద. దర్శకుడు నేను నటించిన సిల్లీ ఫెలోస్



చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారని అనాననరు.. ఈచిత్రంతో దర్శకుడగా పరిచయం కావటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా విజయవంతమై టీం అందరికీ మంచి పేరు రావాలని అన్నారు. దర్శకుడిగా సుదీప్ బిజీ కావాలన్నారు. హీరో శ్రీరామ్ నిమనమల మాట్లాడుతూ, క్రైమ్ కామెడీ థ్రిల్లర్ మూవీ అన్నారు.. నరేష్‌గారు క్రైమ్ కామెడీ జానర్ చిత్రాలెన్నో చేశారన్నారు.. ఈ టైటిల్ లాంచ్ చేయటానికి ఆయనే కరెక్ట్ అన్పించిందన్నారు.. సినిమా అవుట్ పుట్ బాగా వచ్చిందన్నారు. నవంబర్ 3న సినిమాను విడుదలచేస్తున్నామని తెలిపారు. దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, దర్శకుడిగా తనకు తొలి చిత్రమన్నారు. క్రైమ్,కామెడీ నేపథ్యంలో తెరకెక్కించినట్టు తెలిపారు.. ఆరిట్స్టులు అద్భుతంగా నటించారన్నారు. అందరికీ ఈ చిత్రం నచ్చుతుందని అనాననరు. కామెడీని బాగా ఎంజాయ్ చేస్తారనాననరు. నవంబర్ 3న విడుదల కానున్న మా చిత్రాన్ని తప్పకుండా థియేటర్లలో చూడండి అని అనాననరు. కార్యక్రమంలో హీరోయిన్ మౌనిక తనకు అవకాశం రావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# నందమూరి కళ్యాణ్‌రామ్ భారీ బడ్జెట్ చిత్రం ప్రారంభం

ఎప్పటికపుడు డిఫరెంట్ మూవీస్, రోల్స్‌తోమెప్పిస్తూ యాక్టర్‌గా తన వెర్సటాలిటీని నిరూపించుకుంటూ ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకున్నస్టార్ నందమూరి కళ్యాణ్ రామ్... ఆయన హీరోగా అశోక క్రియేషన్స్ , ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై ఓభారీ బడ్జెట్ చిత్రం శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది.. నయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. లేడీ అమితాబ్‌బచ్చన్ విజయశాంతి ఇందులో ఓకీలక పాత్రను పోషిస్తుండటం విశేషం... ఈసినిమా ప్రారంభోత్సవ వేడుకలో చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలబ్రిటీలు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి విజయశాంతి క్లాప్ ఇవ్వగా, మురళీ మోమన్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ముప్పా



వెంకయ్య చౌదరి స్క్రిప్ట అందించారు.. భారీ బడ్జెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందుతున్న ఈచిత్రానికి ప్రదీప్ చిలుకూరి పవర్‌ఫుల్ స్క్రిప్టను సిద్ధం చేయటంతోపాటు దర్శకత్వం వహిస్తున్నారు. ముప్పా వెంకయ్య సమర్పణలోఅశోక్ వర్ధనన ముప్పా, సునీళ్ బలుసు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజనీష్ లోక్‌నాధ్ సంగీతం అందిస్తున్నారు. కళ్యాణ్‌రామ్ కెరీర్‌లోఈసినిమా ఓమైల్ స్టోన్ మూవీగా నిలిచిపోయేలా, ఆయన పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది.. త్వరలోనే ఈసినిమాలో నటించబోయే ఇతర నటీనటులు, ఇతర వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# బేబి కాంబో రిపీట్... క్రొత్త సినిమా ప్రకటన


ఈఇయర్ టాలీవుడ్ కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది బేబి..సినిమా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాధించింది.. ఈ బ్లాక్‌బస్టర్ కాంబోమళ్లీ రిపీట్ అవుతోంది.. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా 100 కోట్ల గ్రాసింగ్ ప్రొడక్షన్ హౌస్ మాస్ మూవీమేకర్స్ కలర్ ఫొటో తో నేషనల్ అవార్డు గెల్చుకున్న బ్యానర్ అమృతా ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. బేబి సినిమాను యూత్‌ఫుల్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించి, మెగాస్టార్ చిరంజీవి నుంచి సాధారణ ప్రేక్షకుల దాకా అందరి ప్రశంసలు అందుకున్న దర్శకుడు సాయి రాజేష్ ఈచిత్రానికి కథ,స్క్రీప్లే మాటలు అందిస్తునాననరు.. ఈసినిమాను



ఎస్‌కెఎన్‌తోకలిసి సాయి రాజేష్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. నూతన దర్శకుడు రవి నంబూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈసినిమా త్వరలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది.. వచ్చే సమ్మర్‌లోథియేటర్స్‌ద్వారాగ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# అలనాడే పాన్‌ఇండియా నటుడు ‘అక్కినేని’..

నటనలో శిఖరాగ్రాలను అందుకున్న అక్కినేని అలనాడే పాన్‌ఇండియా నటుడు అయ్యారని పూర్వ చైర్మన్‌ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పూర్వ ఉప కులపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆచార్య కొలకలూరి ఇనాన్ అన్నారు.శుక్రవారం ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో అమెరికాలోని డల్లాస్ నగరంలోని ఫ్రిస్కోలోఅక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా నటసామ్రాట్ అక్కినేని – ఆకృతి జాతీయ పురస్కారం, అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా స్థాపక అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్‌కు ప్రదానం చేశారు.. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య కొలకలూరి ఇనాక్ దుశ్శాలువాతో పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి అక్కినేని –ఆకృతి పురస్కారాన్ని జాతీయ పురస్కారం తోటకూర ప్రసాద్‌కు అందించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ, అక్కినేని తన పాత్రల ఎంపికలో ఎంతో పరిణితి చూపేవారన్నారు.. స్వయం కృషితో ఉన్నత శిఖరాలు చేరుకున్నమహానటుడు అనాననరు.. అంతేకాదు చలన చిత్ర పరిశ్రమ తెలుగు రాష్ట్రాల్లో పరిఢవిల్లడానికి ఆయన చేసిన కృషి గణనీయమని అన్నారు.. అక్కినేని పేరిట ఏర్పాటు చేసిన జాతీయ పురస్కారాన్ని అంతర్జాతీయ స్థాయిలో విశేష సేవలు అందిస్తూ అమెరికాలోని తెలుగు సమాజానికి అండగా ఉంటూ అక్కినేని పేరిట అనేక కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ తోటకూరప్రసాద్‌కు అందించటం ఎంతో సముచిత నిర్ణయం అన్నారు.. పురస్కార గ్రహీత డాక్టర్ తోటకూర ప్రసాద్ మాట్లాడు తూ, తనకు లభించిన



పురసానకరం ఎంతో ప్రత్యేకమైందని అన్నారు.. అక్కినేనితో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.. తన బలం ఏమిటో , తన బలహీనతలు ఏమిటో నిర్మొహ మాటంగా చెప్పేవారని అన్నారు. ఆయన పాత్రల ఔచిత్యాన్ని సోదాహరణంగా వివరించారు.. విశిష్ట అతిథిగా పాల్గొన్న అమెరికాలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అక్కినేని నాగేశ్వరరావు శత జయంతిని ఆకృతి అమెరికాలో ఎంతో విశేషం అన్నారు. అక్కినేని ఫౌండేషన్ బోర్డు సభ్యుడు రావు కలవల అక్కినేనితో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.. సభకు ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. వి.రాంభూపాల్‌రావు, ఇంద్రకరణ్, డాక్టర్ వర్ష, మోహన్, రవీందర్ తదితరులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈసందర్భంగా అమెరికాలో తెలుగు గాయకులు చంద్రహాస్, ప్రభాకర్ కోట, లక్ష్మి భారతి అక్కినేని చిత్ర గీతాల విభావరి జనరంజకంగా నిర్వహించారు.




vaartha.com

# ‘కీడా కోలా’ నుంచి డిపిరి డిపిరి ..పాట

తన తొలి రెండు చిత్రాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందించిన యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ దాస్యం తన మూడో చిత్రంగా యూనిక్ క్రైమ్ కామెడీ మూవీ కీడాకోలా తో వస్తున్నారు.. హీరో రానా దగ్గుబాటి సమర్పిసునతన్న ఈచిత్రంట్రైలర్ ఇటీవలే విడుదలై సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఇపుడు మేకర్స్ కీడా కోలా మ్యూజికల్



ప్రమోషన్స్‌ను ప్రారంభించారు.. వివేక్ సాగర్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈచిత్రం నుంచి డిపిరి డిపిరి సాంగ్‌ను విడుదలచేశారు.. ఈ పాటను యూనిక్ స్టయిల్‌లోకంపోజ్ చేశారు వివేక్... వోకల్స్, లిరిక్స్, ఇన్‌స్ట్రుమెంట్స్ అనీనన న్యూ ఏజ్ సౌండింగ్‌తో చాలా క్యాచీగా ఉన్నాయి.. భరద్వాజ్ గాలి లిరిక్స్ అందించిన ఈపాటను హనుమాన్ సిహెచ్ పాడిన విధానం చాలా ఎనర్జిటిక్‌గా ఉంది.. పాటలో విన్పించిన అరబిక్ ర్యాప్ కూడ అలరించింది.. విజి సైన్మా బ్యానర్ ప్రొడక్షన్ నెంబర్1 గా రూపొందుతున్న ఈచిత్రాన్ని కె.వివేక్ సుదాంషు, సాయి కృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్, శ్రీపాద్ నిర్మిస్తున్నారు.. కీడా కోలా నవంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

# ఘనవిజయాన్నిఅందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

## -‘భగవంత్ కేసరి’ బ్లాక్‌బస్టర్ ప్రెస్‌మీట్‌లో టీం

నందమూరి బాలకృష్ణ భగవంత్‌కేసరి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలోకాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా , శ్రీలీల కీలకపాత్రలో నటించారు.. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై దసరా కానుకగా అక్టోబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం విడుదలై అన్ని వర్గాలను అలరించి, అభిమానులు, ప్రేక్షకులకు, విమర్శకులందరి ప్రశంసలు అందుకుంది.. అఖండ విజయంసాధించింది.. ఈచిత్రం రికార్డు బ్రేకింగ్ కలెక్షన్లతోసక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో యూనిట్ బ్లాక్‌బస్టర్ ప్రెస్‌మీట్ నిర్వహించింది..దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ఈచిత్రం ప్రమోషన్స్ మొదలు పెట్టినప్పటి నుంచి ఒకే మాట చెప్పామన్నారు.. ఈ సినిమా శానా యేండ్లు యాదుంటాది అని అన్నారు. ఈ రోజు నిజం చేశారన్నారు. చాలా సంతోషంగా ఉందన్నారు. ఒక దర్శకుడిగా భగవంత్ కేసరి సంపూర్ణమైన తృప్తినిఇచ్చిందన్నారు. అన్నివైపులనుంచి చాలా అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. సినిమాలో చూపించిన హ్యూమన్ ఎమోషన్స్, తండ్రి బిడ్డ మధ్య అనుబంధానికి ప్రేక్షకులు చాలా బాగా కనెక్ట్ అయ్యారన్నారు..



ఆడపిల్లను సింహంలా పెంచాలనే ఒక మంచి కంటెంట్ జనాల్లోకి వెళ్లిందన్నారు. బాలకృష్ణగారు తన కంఫర్ట్ జోన్‌ను దాటి స్త్రీ సాధికారత గురించి ఉన్న ఈ కథనుచేశారన్నారు.. బాలకృష్ణగారికి నిజంగా హ్యాట్సాఫ్ అన్నారు. బాలకృష్ణగారి నటన గురించి అందరూ గొప్పగా మాట్లాడుతున్నారనాననరు. ఈసినిమాతో ఆయన హీరోగా మరింత ఎత్తుకు ఎదిగారని అన్నారు. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన బాలకృష్ణగారికి ధన్యవాదాలు అన్నారు.. శ్రీలీల విజ్జి పాపగా అద్భుతంగా నటిం చిందన్నారు.. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకొని ఎక్స్‌ట్రార్డినరీగా చేసింద న్నారు.. ఆ ఎపిసోడ్స్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయన్నారు.. సినిమాను గొప్పగా ఆదరించి, ఇత పెద్ద విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. బాలకృష్ణగారితోకలిసి మరో పెద్ద ఈవెంట్‌ను నిర్వహించబోతున్నామన్నారు. భగవంత్ కేసరి వేడుకలు జరుగుతూనే ఉంటాయన్నారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ, ఇంత అద్భుతమైన పాత్ర చేసే మాకు ఇంత గొప్ప సినిమా ఇచ్చిన బాలకృష్ణగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమలో అనంత శ్రీరామ్, రామజోగయ్యశాస్త్రి తదితరులు

# ముఖేష్ గుప్తా ‘ది వరల్డ్ ఆఫ్ నవాబ్’

గెలుపోటములు సహజం,,, మనం వెళ్లే దారిలోపూలుంటాయి, ముళ్లుంటాయి..వాటిన్నంటి మన లక్ష్యం కోసం అస్త్రాలుగా మలచుకోవాలి. చిత్ర పరిశ్రమలో అది బాలీవుడ్‌లో రాణించటం అంటే మామూలు విషయం కాదు.. ఎంతో మంది ఔత్సాహిక నటులకు తమ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారు. కానీ సంకల్ప బలం ఉంటే కచ్చితంగా గెలిచే మార్గాలు ఉంటాయని నటుడు నిర్మాత రియల్ ఎస్టేట్ అనుభవజ్ఞుడులైన ముఖేష్ గుప్తా అన్నారు.ఎపుడు కష్టాలకు ఎదురెళ్లి సమస్యలను పరిష్కరించే జీవన విధానాన్ని ఇష్టపడే ముఖేష్ ఉప్తా హీరోగా తెలుగు ప్రేక్షకలకు పరిచయం అవుతునాననరు. రాబోయే చిత్రం ది వరల్డ్ ఆఫ్ నవాబ్ సినిమాతో తనలోని అదద్భుతమైన నటనా సామర్థ్యాన్ని తెరపై ప్రదర్శించటానికి సిద్ధంగా ఉన్నారు.. నవాబ్ ఒక అసాధారణమైన మలుపులతో ప్రేక్షకుడిని ఆద్యంతం ఉక్కిరి బిక్కిరి చేసే సినిమా. ఈచిత్రం లో ట్విస్టులే ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి.. ఇది వరకే రిలీజైన నవాబ్ పోస్టర్‌లో ముఖేష్ గుప్తా బాడీ లాంగ్వేజ్ కాస్త రివీల్ అయ్యింది... ఆయన శరీరాకృతి, ఆకట్టుకునే వ్యక్తిత్వంతో అంతే కాకుండా హీరోగా కెమెరాతో కుదిరిన కెమిస్ట్రీకి మూలంగానే



అతని పాత్ర అంత చక్కగా తెరకెక్కించటానికి వీలుపడిందని మేకర్స్‌తెలిపారు.. ముఖేష్ గుప్తా ఇండస్ట్రీకి వచ్చి రెండేళ్లు మాత్రమే అయిందని, నటనపై ఆయనకు ఉన్న మక్కువతో మంచి సినిమా అందిస్తున్నట్టు తెలిపారు.. ఇక రాహుల్ దేవ్, మురళీ శర్మ, వంటి సీనియర్ నటులతో ప్రధాన పాత్రలో ముఖేష్ గుప్తా అక్కీ బాయ్‌గా కన్పించనున్నారు. ఇప్పటికే ఈచిత్రం 95శాతం పూర్తయింది.. 2024లో పాన్‌ఇండియాగా హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదలకు సిద్ధమవు తోంది.. సినిమా విజయం పట్ల ముఖేష్ గట్టి నమ్మకంతో ఉన్నారు. మంచి వినోదాన్ని ఎపుడు ప్రేక్షకులు ఆదరిస్తారని, దీంతోపాటు ఆకట్టుకునే కథనే చిత్రం విజయం అవటంతో ముఖ్యపాత్ర పోషిస్తుందని ముఖేష్ గుప్తా అనాననరు.. ప్రస్తుతం ప్రేక్షకులు సినిమానుచూసే విధానం మారిందని, ఆసక్తికరమైన కథతోపాటు భావోద్వేగాలతోకూడిన కథను ఎక్కువగా ఇష్టపడుతున్నారని అన్నారు. ఇలాంటి అంశాలే నవాబ్ చిత్రానికి పిల్లర్స్‌అని ఆయన పేర్కొన్నారు. అననన‌య నాగళ్ల, మురళీశర్మ, దేవి ప్రసాదన, శివపుత్రుడు రామరాజు, రాహుల్ దేవన, శ్రవాణ్ రాఘవేంద్ర, పాయల్ ముఖర్జీ,స్నేహా గుప్త తదితరులు నటిస్తున్నారు



## నిఠారీ హత్య కేసు.. మొనీందర్ పంథేర్ నిర్దోషిగా విడుదల

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** సంచలనం సృష్టించిన నిఠారీ హత్య కేసులో నిందితుడైన మొనీందర్ సింగ్ పంథేర్ శుక్రవారం గ్రేటర్ నొయిడాలోని లుక్సర్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో ఆయనను అలహాబాద్ హైకోర్టు గత వారంలో నిర్దోషిగా తీర్పు చెప్పింది. 65 యేళ్ల వ్యాపారి మొనీందర్ పంథేర్ జైలు నుంచి విడుదలైన వెంటనే ఎవరితోనూ మాట్లాడకుండా నేరుగా తన కారులో కూర్చుని వెళ్లిపోయారు. సంచలనం సృష్టించిన 2006 సంవత్సరంనాటి కేసులో అలహాబాద్ హైకోర్టు గత సోమవారం మొనీందర్ పంథేర్‌ను నిర్దోషిగా ప్రకటించింది. ప్రాసిక్యూషన్ ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయిందని కోర్టు స్పష్టం చేసింది. పంథేర్‌ను విడుదల చేయాల్సిందిగా కోర్టు ఆదేశాలు అందాయని, విడుదలకు అవసరమైన లాంఛనాలు పూర్తిచేసి ఆయనను విడుదల చేస్తున్నామని లుక్సర్ జైలు సూపరింటెండెంట్ అరుణ్ ప్రతాప్‌సింగ్ తెలిపారు.

## 'ఒకేదేశం ఒకే ఎన్నిక' పై 25న కమిటీ సమావేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ఒక దేశం ఒకే ఎన్నికల్ని నిర్వహణపై విధివిధానాలను ఏర్పాటు చేసిన కమిటీ తదుపరి సమావేశం ఈ నెల 25న జరుగనుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన తొలి అధికారిక సమావేశం ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీలోని ఆయన నివాసంలో జరిగింది. హోం మంత్రి అమితాషా న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ కూడా పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014 నుంచి ఏక కాలంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను సమర్థిస్తూ వస్తున్నారు. ఏక కాలంలో అటు పార్లమెంటు, ఇటు రాష్ట్ర అసెంబ్లీలకుఎన్నికలు జరగడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని, పథకాల అమలు సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని చెబుతున్నారు. ఒకదేశం ఒకే ఎన్నికల విధానంపై అధ్యయానానికి కమిటీ ఏర్పాటు చేసినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారా మంత్రి ప్రహ్లాద్ జోషి గత సెప్టెంబర్1న ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడిగా రామ్‌నాథ్ కోవింద్ నియమితులయ్యారు. హోం మంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి రాజ్యసభ మాజీ ఎంపీ గులాం నబీ ఆజాద్, మాజీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఎన్‌కె సింగ్, లోక్ సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ సి.కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషన్ సంజయ్ కొఠారీ ఈ కమిటీ సభ్యులుగా ఉన్నారు.

## ఒత్తిడి చేసి, సంతకం చేయించారు: ట్విట్టర్‌లో మహువా ఆరోపణ



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా రాజకీయంగా తీవ్రస్థాయి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆమెపై వస్తోన్న ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. దీనిపై మహువా ట్విట్టర్ వేదికగా సంచలన ప్రకటనచేశారు. ప్రధానమంత్రి కార్యాలయం హీరానందానిపై ఒత్తిడి తెచ్చి, తెల్లకాగితంపై సంతకం చేయించిందని అందులో పేర్కొన్నారు. ఆ కాగితంలోని సమాచారమే తర్వాత మీడియాకు లీక్ అయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు గౌతం అదానీని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా లక్ష్యంగా చేసుకున్నారని హీరానందాని గ్రూప్ సిఇఒ దర్శన్ హీరానందాని పేర్కొన్నారు. అదానీ సంస్థపై లోక్‌సభలో ప్రశ్నలు సంధించడానికి మొయిత్రాకు హీరానందాని నగదు చెల్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అదానీ లక్ష్యంగా పార్లమెంటులో ప్రశ్నలడగటానికి మొయిత్రా పార్లమెంటరీ లాగిన్‌ను ఉపయోగించుకున్నట్లు ఓ అఫిడవిట్‌లో హీరానందాని అంగీకరించినట్లు తెలిపింది. దాంతో అఫిడవిట్ విశ్వసనీయతను మహువా ప్రశ్నించారు. అలాగే పలు ప్రశ్నలు సంధించారు.' హీరానందానికి సిబిఐ, ఎథిక్స్ కమిటీ, ఇతర ఏ దర్యాప్తు సంస్థ ఇంతవరకు సమన్లు పంపలేదు. అలాంటప్పుడు అతడు ఆ అఫిడవిట్ ఎవరికి ఇచ్చినట్లు, ఆ అఫిడవిట్ ఎందుకు అధికారిక లెటర్‌హెడ్ రూపంలో లేదు, దానిని హీరానందాని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయలేదు. కానీ కొన్ని ప్రత్యేకించిన మీడియా సంస్థలకు మాత్రమే ఆ సమాచారం లీక్ అయింది. అదానీని ప్రశ్నించే ధైర్యం చేసే ప్రతి నేతను అణచివేసే చర్యల్లో ఇది భాగం' అని తనపై వస్తోన్న ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదిలా ఉండగా, హీరానందాని లేఖ ఇంకా తమకు అందలేదని పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ ఛైర్మన్ వినోద్ సోంకార్ చెప్పినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.

## భారత్‌లోని ఆ నగరాల్లో జాగ్రత్త.. మరోసారి కెనడా కవ్వింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు ,20:** భారత్‌లోని తమ దేశ పౌరులు అప్రమత్తంగా ఉండాలని కెనడా అడ్వైజరీ జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, దౌత్య సిబ్బందిని తగ్గించిన నేపథ్యంలో ముంబయి,చండీగఢ్, బెంగళూరులో కాన్సులర్ సేవలను నిలిపివేసినట్లు ప్రకటించింది. భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు మరింత ముదిరేలా కన్పిస్తున్నాయి. భారత్‌లో తమ దౌత్య సిబ్బందిని



తగ్గించుకున్నట్లు అధికారికంగా ప్రకటించిన కెనడా.. ఆ కాసేపటికే భారత్‌లో తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలంటూ అడ్వైజరీ జారీ చేసి చండీగఢ్‌లో అన్నిరకాల ఇన్-పర్సన్ సేవలను నిలిపివేసినట్లు ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో .. భారత్‌లో మీడియా,సామాజిక మాధ్యమాల్లో కెనడాపై వ్యతిరేక వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే కెనడా- వ్యతిరేక ఆందోళనలు, ప్రదర్శనలు జరిగే అవకాశాలున్నాయి. కెనడియన్లపై బెదిరింపులు, వేదింపులు జరగొచ్చు. అందువల్ల ఢిల్లీ , ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులతో మీరు (కెనడియన్లు) జాగ్రత్తగా ఉండండి. వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు చెప్పొద్దు. బెంగళూరు, చండీగడ్, ముంబయిల్లోనూ అత్యంతం జాగ్రత్తగా ఉండండి. ఇక సాధారణంగా పెద్ద నగరాల్లో విదేశీయులు, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని కొందరు చోరీలకు పాల్పడుతుంటారు. అందుకే, రద్దీ ప్రదేశాలకు వెళ్లినప్పుడు అప్రమ్తతంగా ఉండండ్షి అని కెనడా తమ అడ్వైజరీలో పేర్కొంది. ఆ నగరాల్లో సిబ్బందిని ఉపసంహరించుకున్న దృష్ట్యా,. బెంగళూరు, ముంబయి. చండీగఢ్ నగరాల్లో అన్ని రకాల ఇన్-పర్సన్ సేవలను నిలిపివేస్తున్నట్లు కెనడా తన అడ్వైజరీలో వెల్లడించింది. దీంతో ఈ నగరాలోలన వ్యక్తిగత కాన్సులర్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయని తెలిపింద. ఈ ప్రాంత్లోని కెనిడియన్లు ఏదైనా అమసరమైతే ఢిల్లీలోని కెనడా హై కమిషన్‌ను సంప్రదించాలని సూచింది.

## మాన్యువల్ స్కావెంజర్స్ మరణిస్తే రూ.30లక్షల పరిహారం ఇవ్వాలి: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 20:** మురుగు కాలువలను శుభ్రం చేసే క్రమంలో అనేక మంది మాన్యువల్ స్కావెంజర్స్ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.చేతులతో మురుగును శుభ్రం చేసే కార్మికులు (మాన్యువలన స్కావెంజర్స్) మృతి చెందితే వారి కుటుంబాలకు ప్రభుత్వం భారతీ పరిహారం అందజేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. చేతులతో మురుగు కాల్వలను శుభ్రం చేస్తూ అనేకమంది చనిపోతున్నారని, పలువురు వైకల్యానికి గురయ్యారంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్‌ను జస్టిస్ రవీంద్రభట్, జస్టిస్ అర్వింద్ కుమార్ బెంచ్ విచారించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యువల్ స్కావేంజింగ్‌ను సమూలంగా నిర్మూలించేలా చర్యలు తీసుకోవాల్షి అని ఈ సందర్భంగా ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. చేతులతో మురుగు కాలువలను శుభ్రం చేస్తూ మృత్యువాత పడిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.30లక్షల పరిహారం చెల్లించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. మాన్యువల్‌గా పనిచేస్తూ శాశ్వతంగా వైకల్యానికి గురైనవారికిరూ.20లక్షల చొప్పున రకరకాల వైకల్యానికి 10లక్షల చొప్పున ఇవ్వాలని తెలిపింది.

## యుద్ధంలో హీరోలు ఉండరు.. కేవలం బాధితులే
## సౌదీ అరేబియా ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టర్కీ అల్ ఫైసల్


**రియాద్, అక్టోబరు 20:** యుద్ధాల్లో హీరోలు ఉండరని కేవలం బాధితులు మాత్రమే మిగులుతారని సౌదీ అరేబియా ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టర్కీ అల్‌ఫైసల్ అన్నారు. ప్రజాపోరాటాలు, శాసనోల్లంఘన ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. శాసనోల్లంఘన ఉద్యమం భారతదేశంలో బ్రిటిష్, తూర్పు యూరప్‌లో సోవియట్ రాజ్యాధికారాలను కూలదోశాయని ఆయన గుర్తు చేశారు. దురాక్రమణ ప్రాంతాల్లో ప్రజలకు సహాయ నిరాకణ చేసే హక్కు ఉంటుందని తెలిపారు. పాలస్తీనాలో ఇజ్రాయెల్ దురాక్రమణను ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇజ్రాయెల్ సైన్యం



దురంహకారం గాజాలో విధ్వంసం సృష్టిస్తోందని అన్నారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై భిన్నాభిప్రాయాలు వెలువడుతున్న నేపథ్యంలో ఫైసల్ అభిప్రాయం విలువైనదిగా పేర్కొంటూ ఆయన మాట్లాడిన విడియోను కాంగ్రెస్ నాయకుడు మనీష్ తివారీ ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేశారు. ఇస్లామిక్ ప్రతినిధిగా పేర్కొంటూ పిల్లలు, మహిళలపై క్రూరంగా దాడులకు పాల్పడుతున్న హమాస్ చర్యలను ఖండిస్తున్నట్లు ఫైసల్ అన్నారు. అమాయక పిల్లలు, మహిళలు, వృద్ధులను హతమార్చడం ఇస్లామిక్ సాంప్రదాయానికి విరుద్ధమని పేర్కొన్న ఆయన.. పవిత్ర స్థలాలను అపవిత్రం చేయడాన్ని కూడా ఇస్లాం అంగీకరించబోదని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ప్రభుత్వంపై నైతికతను ప్రదర్శించడం పట్ల ఆయన హమాస్‌ను విమర్శించారు. ఇజ్రాయెల్‌లాగే హమాస్ కూడా పాలస్తీనా అధికార వర్గాలను తక్కువగా అంచనా వేయడంపై ఆయన మండిపడ్డారు. పాలస్తీనా ప్రజలు దుస్థితికి శాంతియుత పరిష్కారం కోసం సౌదీ అరేబియా చేస్తున్న ప్రయత్నాన్ని విధ్వంసం చేసి హమాస్ తీరును ఫైసల్ తప్పుపట్టారు. పాలస్తీనా ప్రజలపై విచణారహితంగా బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ తీరుపై ఫైసల్ మండిపడ్డారు. పాలస్తీనా వెస్ట్‌బ్యాంకులో పిల్లలు, మహిళల పట్ల ఇజ్రాయెల్ సైన్యం చేస్తున్న మారణకాండపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ దారుణాలకు అమెరికా సైతం వంత పాడటాన్ని తప్పుపట్టారు. దాదాపు 75 యేళ్లుగా ఈ దారుణాన్ని పాలస్తీనా ప్రజలు భరిస్తున్నట్లు చెప్పారు. 1948 నాటి పాలస్తీనా దురంతం పేరుతో వెలుగులోకి వచ్చిన 2014నాటి ఓ పత్రికా కథనంలో ఇజ్రాయెల్ సేనల పాత్రను ఆయన ఎండగట్టారు. ఈ యేడాది కూడా మే నుంచి జులై మధ్య 67 మంది పిల్లలతో సహా దాదాపు 450 మంది పాలస్తీనియన్లను పొట్టన బెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రక్తపాతాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు. పాలస్తీనా భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించడాన్ని ఖండిస్తున్నానని ఫైసల్ తెలిపారు. అల్-అక్సా మసీదులోని ప్రార్థనా స్థలాలను ఇజ్రాయెల్ ఆక్రమించడాన్ని తీవ్రంగా విమర్శించారు. పాలస్తీనా స్త్రీలు, పిల్లలు పురుషులను నిర్బంధించారని మండిపడ్డారు. పాలస్తీనియన్ల చేతిలో చనిపోతున్న ఇజ్రాయెలీల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. పాలస్తీనియన్ల హత్యలపై కనీసం విచారం వ్యక్తం చేయని పాశ్చాత్య మీడియా తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.

### హమాస్ అధికార ప్రతినిధి అరెస్ట్!

హమాస్ మిలిటెంట్ సంస్థకు చెందిన అధికార ప్రతినిధి హమాస్ యూసఫ్‌ను ఇజ్రాయెల్ దళాలు అరెస్టు చేశాయి. గురువారం వెస్ట్‌బ్యాంక్‌లో నిర్వహించిన దాడుల్లో అతడిని అదుపులోకి తీసుకొన్నాయి. హమాస్ కోసం పలు కార్యకలాపాలకుపాల్పడుతున్నాడన్న ఆరోపణలపై అదుపులోకి తీసుకొన్నట్లు ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా సంస్థ షిన్‌బెట్ ప్రకటించింది. పాలస్తానాలో ప్రభావవంతమైన నేతల్లో యూసఫ్ ఒకరు. ప్రస్తుతం హమాస్ అధికార ప్రతినికధిగా వ్యవహరిస్తున్నాడు. వెస్ట్‌బ్యాంక్‌లో హమాస్‌కు చెందిన కీలకమైన 60మంది సభ్యులను ఇజ్రాయెల్ బంధించింది. గతంలో యూసఫ్ దాదాపు 24ఏళ్లు జైల్లోనే గడిపాడు. అంతర్జాతీయ మీడియాలో కూడా హమాస్ ప్రతినిధిగా ఇతడు తరచూ కనిపిస్తుంటాడు. ఇజ్రాయెల్ వాయుసేన దాడులు ఆపితే హమాస్ 200 మంది బందీలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని ఇటీవల కెనడాకు చెంది దిగోల్బ్ అండ్ మెయిల్‌కు ఇతడే వెల్లడించారు.



మరోవైపు గాజాను దిగ్బంధించడం అక్కడే తీవ్రమైన ఇంధన, నీటి,విద్యుత్తు కొరత ఏర్పడింది. అక్కడ చాలా వైద్యశాలలు మూతపడుతున్నాయి. ఈ విషయాన్ని ఐరాసాకు చెందినది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్ వెల్లడించింది. గాజా కార్యకలాపాలు నిర్వహించే కేర్ సంస్థకు చెందిన 60 కార్యాలయాలు, ఆసుపత్రులు మూతపడ్డాయని పేర్కొంది. మరోవైపు కేర్ సంస్థ గాజా డైరక్టర్ హిబా టిబి ఓ ఆంగ్ల వార్త సంస్థతో మాట్లాడుతూ మాకు చమురు, ప్రజలకు పరిశుభ్రమైన నీరు అవసరం.ప్రస్తుతం ఇవి లభించడం గాజాకు కష్టమైపోయింది. దీంతోపాటు వైద్యశాలలకు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు ఇంధన అవసరం చాలా ఉంది. ఇక్కడ నీరు, ఇంధన, విద్యుత్తు లభిస్తే.. పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. పలువురి ప్రాణాలు కాపాడం సాధ్యపడుతుంది. అని అన్నారు. మరోవైపు గాజాకు మానవతా సాయం తరలించే అంశంపై చర్చించేందుకు ఐరాస డైరెక్టర్ జనరల్ ఆంటోనియా గెటెరస్ సినాయ్ చేరుకున్నారు. దాదాపు రెండు వారాల నుంచి గాజాకు నీరు, ఇంధనం, విద్యుత్, ఆహారం అందడం లేదని ఐరాస అధికార ప్రతినిధి ట్వీట్ చేశారు.

## కొంపముంచిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు.. విడిపోతున్న ఇటలీ ప్రధాని జంట



**రోమ్, అక్టోబర్ 20:** ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తన భాగస్వామితో విడిపోతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మడియలో పోస్టు పెట్టారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తన భాగస్వామి ఆండ్రియా గియాంబ్రునోతో విడిపోతున్నారు. పదేళ్ల తమ బంధం ముగిసిపోయిందని సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె ప్రకటన చేశారు. గియాంబ్రునో చేసిన వ్యాఖ్యలే ఈ బంధం బీటలు వారడానికి కారణమైందని తెలుస్తోంది.ు ఆండ్రియా గియాంబ్రూనోతో పదేండ్ల నా అనుబంధం ఇప్పటితో ముగిసిపోయింది. కొంతకాలంగా మేం ప్రయాణించే దారులు మారాయి. ఆ విషయాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంద్షి అంటూ ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. వీరిద్దరికి ఒక కుమార్తె ఉంది. దేశంలో వెలుగుచూసిన సామూహిక అత్యాచార ఘటనల గురించి కొద్దినెలల క్రితం ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం రేపాయి.వాటిపై గియాంబ్రునో ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ.' మీరు సరదా గడిపేందుకు వెళ్లినప్పుడు తాగుతారు అయితే అప్పుడు అతిగా మద్యం సేవించకుండా ఉంటే.. మీరు ఇబ్బందుల్లో పడ్డారు. అత్యాచారాన్ని నివారించాలంటే. మీరు స్పృహ కోల్పోకుండా ఉండాల్షి అంటూ వ్యాఖ్యలు చేశారు. అవి కాస్త తీవ్ర విమర్శలకు దారితీయడంతో..ుమద్యం సేవించేందుకు, డ్రగ్స్ కోసం యువత బయటకు వెళ్లొద్దని చెప్పడమే నా ఉద్దేశం. బయట చెడు వ్యక్తుల నుంచి తప్పించుకునేందుకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఇటీవల కాలంలో మహిళా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన అసభ్యకరమైన భాష వాడిన రికార్డింగ్‌లు వెలుగులోకి వచ్చాయి. అయితే తన భాగస్వామి ప్రవర్తనతో తాను ఎలాంటి సమాధానం ఇవ్వనని ఇదివరకు జార్జియా స్పష్టం చేశారు.

# వడ్డీరేట్ల పెంపు తప్పదు: ఫెడ్ ఛైర్మన్


**వాషింగ్టన్, అక్టోబరు 20:** ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పకడ్బందీ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు వడ్డీరేట్లు పెంచాల్సిందేనని యుఎస్ ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని తెలిపారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సి ఉందని పావెల్ సంకేతాలిచ్చారు. ఇందుకు రానున్న రోజుల్లో వడ్డీరేట్లు పెంచక తప్పదని ప్రకటించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినా ఇంకా ఆందోళనకర స్థాయిలోనే కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం రెండు శాతానికి పడిపోయేంత వరకు వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందన్నారు. ఫెడరల్ రిజర్వ్ గతంలో లాగా వడ్డీ రేట్లను పెంచకపోవచ్చనే అభిప్రాయాలు ఉండేవి. కానీ పావెల్ తెలిపిన వివరాలతో గ్లోబల్ మార్కెట్లు, ఇండియన్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ బెంచ్ మార్క్ రుణ రేటు 22 సంవత్సరాల గరిష్ఠ



స్థాయికి చేరుకుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెట్టకుండా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడమే ఇప్పుడున్న లక్ష్యంగా తెలుస్తుంది. గత సంవత్సరం జూన్‌లో గరిష్టస్థాయికి చేరిన ప్రధాన ద్రవ్యోల్బణం, ప్రస్తుతం సగానికిపైగా తగ్గినప్పటికీ, వడ్డీరేటు పెంపు ప్రక్రియ దీర్ఘకాలికంగా కొనసాగవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాలో టెక్ షేర్లలో వచ్చిన అమ్మకాల వెల్లువ అక్కడి మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. యుఎస్‌లోబాండ్ల రాబడులు మరింతపెరగడం కూడా ప్రతికూలంగా మారింది.

## మస్క్ సంపద రూ.1.30 లక్షల కోట్లు ఆవిరి

**వాషింగ్టన్, అక్టోబరు 20:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద భారీగా క్షీణించింది. టెస్లా షేర్ల పతనమే అందుకు కారణం. జూలై-సెప్టెంబరు త్రైమాసికంలో టెస్లా ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో కంపెనీ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. టెస్లా షేర్ల పతనంతో మస్క్ సంపదలో 16.1 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.1.30 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అయినప్పటికీ బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం 210 బిలియన్ డాలర్లతో ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. ఈ యేడాది మస్క్ సంపద ఇప్పటి వరకు 70 బిలియన్ డాలర్లు పెరిగింది. టెస్లా షేర్లు ఏకంగా 9.3 శాతం క్షీణించి 220.11 డాలర్ల వద్ద స్థిరపడింది. మస్క్‌కు ఈ కంపెనీలో 13శాతం వాటాలున్నాయి. ఆయన సంపదలో అత్యధిక భాగం టెస్లా షేర్లదే. ఇతర కంపెనీల నుంచి వస్తున్న పోటీని తట్టుకొని నిలబడేందుకు టెస్లా గత కొన్ని నెలల్లో కార్ల ధరలను భారీగా తగ్గించింది. దీంతో జులై-సెప్టెం బర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం లో ఏకంగా 44 శాతం క్షీణత నమోదైంది. ఆదాయం కూడా విశ్లేషకుల అంచనాలను అందుకోలేక పోయింది. ఈ నేపథ్యంలో టెస్లా షేర్లలో పతనం నమోదైంది. టెస్లా ఆర్థిక ఒడుదుడుకుల ప్రభావాన్ని



సమర్థంగా ఎదుర్కోగల దంటూ ఇప్పటి వరకు చెప్పిన మస్క్ ఫలితాల ప్రకటన సమయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. వడ్డీరేట్ల పెంపు వల్ల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చాలా తీవ్రంగా ఉందని వ్యాఖ్యానించారు. దీని వల్లే గిరాకీ నెమ్మదించిందని తెలిపారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనప్పటికీ, కస్టమర్లకు అందించాల్సిన 1.8 మిలియన్ల కార్లను డెలివరీ చేసి తీరతామని టెస్లా తెలిపింది.

## నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాలతో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లకు ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలపై ప్రభావం చూపాయి. మరోవైపు అమెరికా లో బాండ్ల రాబడులు పెరగడం, అధిక ముడి చమురు ధరలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇంకా కొనసాగుతుండడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. చివరికి సెన్సెక్స్ కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, ఎన్‌టిపిసి, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు రూ.350 కోట్ల ఆర్డర్ లభించింది. కంపెనీషేరు విలువ 5.85 శాతం క్షీణించి రూ.841.75 వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో సిఎస్‌బి బ్యాంకు నికర లాభం 10శాతం పెరిగి 133 కోట్ల రూపాయలకు చేరింది. కంపెనీ షేరు 1.46 శాతం క్షీణించి రూ.360 వద్ద నిలిచింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో సెంచరీ టెక్స్‌టైల్స్ ఆదాయం 10.5శాతం తగ్గి 1,103 కోట్ల రూపాయలకు చేరింది. కంపెనీ షేరు 6.80 శాతం పడిపోయి 1,079 రూపాయల వద్ద నిలిచింది.



# వాణిజ్యం

## అధిక వడ్డీరేట్లు ఎంతకాలమో చెప్పలేం: శక్తికాంత దాస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ద్రవ్యోల్బణం కట్టడికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకున్న కఠిన మానిటరీ పాలసీ నిర్ణయాల మూలంగా వడ్డీరేట్లు గరిష్టస్థాయికి చేరాయి. అయితే ఇవి ఎంత కాలం ఉంటాయనే దానిపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికైతే వడ్డీ రేట్లు ఇదే స్థాయిలో ఉంటాయని, ఇంకెంతకాలం అదే స్థాయిలో కొనసాగుతాయన్న దానికి కాలమే సమాధానం చెప్పాలని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడారు. ద్రవోల్బణం కట్టడికి కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీరేట్లు పెంచాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తోడవ్వడంతో మరింత దూకుడుగా ముందుకెళ్లాయి. ఈ క్రమంలో ఆర్‌బిఐ కూడా 2022 మే నుంచి దాదాపు 250 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును పెంచింది. ఈ యేడాది ఫిబ్రవరి నుంచి మాత్రం వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయనప్పటికీ, ఇప్పటికే రెపోరేటు 6.50శాతానికి చేరింది. అయితే ఈ రేట్లు ఎంతకాలం స్థిరంగా ఉంటాయో అప్పుడే చెప్పలేమని, కాలమే దానికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని శక్తికాంత దాస్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణం, వృద్ధి



నెమ్మదించడం, ఆర్థిక అస్థిరత వంటి పలు సవాళ్లను ఎదుర్కొంటోందని ఈ సందర్భంగా శక్తికాంత దాస్ పేర్కొన్నారు. క్రూడాయిల్ ధర పెరుగుదల, బాండ్ల రాబడి పెరగడం వంటి తాజా సవాళ్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నాయని చెప్పారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో అయినా బ్యాంకులు కనీస మూలధన అవసరాలను తీర్చగలవన్నారు. పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను జిడిపి వృద్ధి రేటు 6.5శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు. ఇక రూ.2 వేల నోట్లకు సంబంధించి మాట్లాడుతూ ఇంకా రూ.10వేల కోట్ల విలువైన నోట్లు వెనక్కి రావాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం 19 ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్న విషయం విదితమే.

## అదానీ సిమెంట్ లోన్ రీఫైనాన్స్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత సడలిన ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని చూరగొనడం కోసం అదానీగ్రూప్ అనేకచర్యలు చేపడుతోంది. తాజాగా ఆ దిశగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. దాదాపు 3.5 బిలియన్ డాలర్లు విలువ చేసే రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అంతర్జాతీయ బ్యాంకులు అంగీకరించినట్లు కంపెనీ శుక్రవారం ప్రకటించింది. రీఫైనాన్స్ అంటే రుణగ్రహీతకు మరిన్ని అను కూలమైన షరతులతో పాత రుణ స్థానంలో కొత్త రుణాన్ని ఇవ్వడం. ఎసిసి, అంబుజా సిమెంట్‌ను కొనుగోలు చేయడం కోసం అదానీ గ్రూప్ వివిధ సంస్థల నుంచి రుణం తీసుకుంది. 3.5 బిలియన్ డాలర్ల ఆ రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి 10 అంతర్జాతీయ బ్యాంకులు ముందుకు వచ్చినట్లు అదానీ సిమెంట్ తెలిపింది. వీటి కాలపరిమితి మూడేళ్లని వెల్లడించింది. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో విశ్వాసం బలపడడంతో పాటు తమ గ్రూప్ కంపెనీలకు మూలధన మద్దతు ఉన్నట్లు నిరూపితమైందని పేర్కొంది. కంపెనీలషేర్ల ధరలను పెంచడం కోసం అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందంటూ ఈ యేడాది ఫిబ్రవరిలో అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లర్ ఆరోపించిన విషయం విదితమే. దీంతో గ్రూప్‌లోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ భారీగా కుంగింది. అప్పటి నుంచి ఇన్వెస్టర్ల విశ్వాసం చూరగొనడానికి కంపెనీ అనేక చర్యలు చేపట్టింది.

## ఇన్ఫోసిస్ 'గ్లోబల్ జనరేటివ్ ఏఐ ల్యాబ్'!

**ముంబై, అక్టోబరు 20:** ప్రస్తుతం వ్యాపారంలో అస్థిరతలు కొనసాగుతున్నప్పటికీ దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన భవిష్యత్తుకు బాటలు కొనసాగిస్తోంది. మారుతున్న వ్యాపార వాతావరణంలో కొత్త అవకాశాలను అంది పుచ్చుకునేందుకు సిద్ధమవుతోంది. తాజాగా ఇన్ఫోసిస్ గూగుల్ క్లౌడ్‌తో తన అనుబంధాన్ని విస్తరిస్తోంది. పరిశ్రమకు అవసరమైన ఏఐ పరిష్కారాలను, ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయడానికి ఇన్ఫోసిస్ కొత్త గ్లోబల్ జనరేటివ్ ఏఐ ల్యాబ్‌లను సృష్టిస్తోంది. దీని కోసం 20వేల మంది ఉద్యోగులకు ఇన్ఫోసిస్ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. గూగుల్‌వర్క్ స్పేస్ ద్వారా వెర్టెక్స్ ఏఐ, డ్యూట్ ఏఐలపై వారికి శిక్షణ అందిస్తోంది. తాజా శిక్షణ కార్యక్రమం ద్వారా అన్ని రకాల జనరేటివ్ ఏఐ ప్రాజెక్టు డెవలప్‌మెంట్, ఇంప్లిమెంటేషన్, మేనేజ్ చేసే నైపుణ్యాలు కలిగిన టెక్కీలను ఇన్ఫోసిస్ దీని ద్వారా సిద్ధం చేసుకుంటోంది. గూగుల్ క్లౌడ్, ఇన్ఫోసిస్ మధ్య కూటమి కొనసాగుతోంది. వీటి ద్వారా యాంటి మనీలాండరింగ్, మార్కెటింగ్, సప్లై చైన్ వంటి రంగాల్లో సేవలను మెరుగుపరిచేందుకు ఏఐ సూట్స్ తీసుకురావాలని చూస్తోంది. ఇన్ఫోసిస్ చాలా కాలంగా ఏఐ స్పేస్‌లో పెట్టుబడులు పెడుతోందని సిఇఒ సలీల్ పరేఖ్ పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మేటివ్ బిజినెస్ సొల్యూషన్స్ అందించడంలో ఏఐ తోడ్పడుతుందని అన్నారు. ఉత్పాదకతను వేగవంతం చేయడానికి మా అనేక ఆఫర్‌లలో దీనిని ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ టోపాజ్, ఇన్ఫోసిస్ కోబాల్ట్ బలం, నైపుణ్యాన్ని ఉపయోగించుకుని ఎంటర్‌ప్రైజెస్ కోసం వ్యాపార పరివర్తనను ప్రారంభించడంలో జెన్ ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల సూట్‌ను అభివృద్ధి చేయడానికి గూగుల్ క్లౌడ్‌తో కలిసి పని చేస్తుందని ఇన్ఫోసిస్ తెలిపింది.

## రూ.వెయ్యి నోటుపై ఆర్‌బిఐ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** రూ.వెయ్యి కరెన్సీ నోట్లు తిరిగి మళ్లీ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చాలా రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెద్ద నోట్లను రద్దు చేసి వాటి స్థానంలో తీసుకొచ్చిన రూ.2వేల నోటును కూడా చలామణిలోంచి ఉపసంహరించుకున్న క్రమంలో రూ.వెయ్యి నోటు తీసుకొస్తారన్న వానదలు మరింత పెరిగాయి. ఈ క్రమంలో తాజాగా ఈ విషయంపై క్లారిటీ ఇచ్చింది ఆర్‌బిఐ. ప్రస్తుతం రూ.వెయ్యి నోట్లను మళ్లీ ప్రవేశపెట్టే ఆలోచన ఏదీ తాము చేయడం లేదని స్పష్టం చేసింది. రూ.వెయ్యి నోట్లను మళ్లీ రీఇంట్రడ్యూస్ చేస్తారనే వార్తలు పూర్తిగా ఊహాజనితం అని కొట్టి పారేసింది. రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన తర్వాత తెరపైకి రూ.1000 నోట్ల రీఎంట్రీ వార్తలు వచ్చాయి. ఈ అంశంపై అప్పుడే క్లారిటీ ఇచ్చారు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్. 'ఆ వార్తలు పూర్తిగా ఊహాజనితం. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేవు' అని స్పష్టం చేశారు గవర్నర్ శక్తికాంత దాస్.

# శ్రీశక్తి పీఠంలో మంత్రి ఆర్.కె.రోజా



**రామచంద్రాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠాన్ని శుక్రవారం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా సందర్శించారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరానంద మహాభారతి స్వామి ఆధ్వర్యంలో దశరా మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాతాజీ రమ్యానంద భారతిని సందర్శించి ఆశీర్వాదం తీసుకున్నారు. పీఠం ప్రాంగణంలో వెలసియున్న మరకతశక్తి కాళీమాతాను, శేత వారాహిదేవిలను దర్శించుకున్నారు. స్వామీజీ మంత్రికి నూతన వస్త్రాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఠం నిర్వహకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గోనెపూడి గ్రామంలో వాగులో పడి అన్నదమ్ములు మృతి

**నరసరావుపేట, (పల్నాడుజిల్లా) అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మండలంలోని గోనెపూడి గ్రామంలో ప్రమాదవశాత్తు అన్నదమ్ములు ఇరువురు వాగులో పడి మృతిచెందారు. గ్రామానికి చెందిన వెలుగు చెంచయ్య – కోటేశ్వరమ్మల దంపతులకు వెలుగు మణికంఠ, నవీన్ ఇరువురు కుమారులు. వారు గ్రామంలోని వాగు వద్దకు ఆడుకునేందుకు వెళ్ళారు. ప్రమాదవశాత్తు వాగులో పడి ఊపిరాడకపోవడంతో వారు మృతిచెందారు. కాగా గ్రామస్తులు వాగులో పడిన వారిని గుర్తించే సమయానికే నీటిలో ఊపిరాడక కనుమూసినట్లు కుటుంబసభ్యులు తెలియజేశారు. కాగా వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో సమగ్ర భూసర్వే విధానం బాగుంది : అస్సాం అధికారి గొట్మారె

**విజయవాడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మన రాష్ట్రంలో జరుగుతున్న సమగ్రభూసర్వే విధానం భావితరాలకు సైతం మార్గదర్శిగా ఉందని అస్సాం ల్యాండ్ రికార్డ్స్, సర్వేడైరెక్టర్, పరిపాలనాసంస్కరణల, శిక్షణాశాఖ కార్యదర్శి శంతను పి.గొట్మారె కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న భూముల సర్వే విధానాన్ని అధ్యాయనం చేసేందుకు రాష్ట్రానికి వచ్చిన ఆయన గత రెండురోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వేవిధానాన్ని పరిశీలించారు. శుక్రవారం విజయవాడలోని సర్వేసెటిల్‌మెంట్ భూరికార్డుల కమీషనర్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. రాష్ట్రసర్వేసెటిల్‌మెంట్, భూమిరికార్డుల కమీషనర్ సిద్ధార్ధజైన్, అదనపు సంచాలకులు గోపాలకృష్ణరోణంకి కమీషనర్ కార్యాలయంలోని సెంట్రల్ క్వాలిటీ చెక్ ల్యాబ్‌ను గొట్మారెకు చూపించి అక్కడ



జరుగుతున్న రికార్డుల తనిఖీ విదానాన్ని ఆయనకు వివరించారు. విభిన్నస్థాయిల్లో జరుగుతున్న నాణ్యతాప్రమాణాల తనిఖీపట్ల గోట్మారె ప్రత్యేక ఆసక్తి కనపరచారు. సిద్దార్ధజైన్ రాష్ట్రంలో దశలవారీగా జరుగుతున్న రీసర్వే పురోగతిని గోట్మారెకు వివరించారు. సర్వేప్రాజెక్టులో కీలకఅంశాలుగా ఉన్న మీభూమి పోర్టల్, రీసర్వే ఎండ్‌టూఎండ్ ప్రాసెస్, సర్వేకోసం విలేజ్ సర్వేయరల్ నియామకం, రీసర్వే బృందాల మొహరింపు, కార్స్‌నెట్ వర్క్, ఓఆర్ఐల ఉత్పత్తి, వెక్టరైజేషన్, గ్రౌండ్ ట్రూథింగ్, గ్రౌండ్‌వెరిఫికేషన్ ప్రక్రియ, వివాదాల పరిష్కర యంత్రాంగం, రీసర్వేరికార్డుల జనరేషన్ తదితర అంశాలను సిద్దార్ధజైన్ వివరించారు. ఈకార్యక్రమంలో సంయుక్త సంచాలకులు ప్రభాకరరావు, సర్వేఅకాడమీ వైస్‌ప్రిన్సిపాల్ కుమార్, కాకినాడ ప్రాంతీయ సంయుక్తసంచాలకులు కెజియా.కుమారి.

స్పెషల్ ఆఫీసర్ ఉదయభాస్కర్, సెంట్రల్ సర్వే ఆఫీస్ సహాయసంచాలకులు శ్రీనివాసరెడ్డి, ప్రాజెక్టుడైరెక్టర్ యం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సీమ రైల్వే సహకార సొసైటీ ఎన్నికల్లో 79 శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 20 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలతోపాటు కర్ణాటక తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పరిధి వరకు విస్తరించి ఉన్న గుంతకల్లు దక్షిణమధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మ ండలికి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 5,585 ఓట్లకుగాను 4,426 ఓట్లు పోల్‌కాగా, మరో 202 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 79 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 21 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. గుంతకల్లులోని సీనియర్ డిపిఓ కార్యాలయం పోలింగ్ కేంద్రంలో మొత్తం 551 ఓట్లు ఉండగా, 432 ఓట్లు పోల్ అయి 78 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే ఎస్ఎంఆర్ పోలింగ్ కేంద్రంలో మొత్తం 474 ఓట్లకు గాను 307 ఓట్లు పోల్ అయి 65 శాతం పోలింగ్ జరిగింది. స్థానిక డీజిల్ షెడ్‌లో 387 ఓట్లకుగాను 348 ఓట్లు పోల్ అయి 90 శాతం పోలింగ్ నమోదైంది. సిటిటిఐ కేంద్రంలో 268 ఓట్లకుగాను 140 ఓట్లు పోల్ అయి 52 శాతం పోలింగ్ జరిగింది. యస్‌యస్ఇ/పివే కేంద్రంలో మొత్తం 279 ఓట్లకుగాను 205 ఓట్లు పోల్ అయి 73 శాతం పోలింగ్ జరిగింది. గుత్తి స్టేషన్‌లో మొత్తం 270 ఓట్లకు గాను 211 ఓట్లు పోల్ అయి 78 శాతం, డీజిల్‌షెడ్‌లో మొత్తం 433 ఓట్లకుగాను, 211 ఓట్లు పోల్ అయి 78 శాతం పోలింగ్ నమోదైంది. అనంతపురంలో మొత్తం 188 ఓట్లకు గాను 137 ఓట్లు పోల్ అయి 73 శాతం, మదనపల్లెలో 42 ఓట్లకుగాను 37 ఓట్లు పోల్ అయి 88 శాతం, పాకాలలో మొత్తం 83 ఓట్లకుగాను 60 ఓట్లు పోల్ అయి 72 శాతం, తిరుపతిలో మొత్తం 260 ఓట్లకుగాను 208 ఓట్లు పోల్ అయి 80 శాతం, సిఆర్ఎస్ తిరుపతిలో మొత్తం 465 ఓట్లకుగాను 418 ఓట్లు పోల్ అయి 90 శాతం పోలింగ్ నమోదైంది. రేణిగుంటలో మొత్తం 402 ఓట్లకుగాను 285 ఓట్లు పోల్ అయి 71 శాతం, ముద్దనూరులో 145 ఓట్లకుగాను 104 ఓట్లు పోల్ అయి 72 శాతం, కడపలో మొత్తం 249 ఓట్లకుగాను 168 ఓట్లుపోల్ అయి 67 శాతం, నందలూరులో మొత్తం 215 ఓట్లకుగాను 150 ఓట్లు పోల్ అయిన 70 శాతం పోలింగ్ జరిగింది. యాద్గీర్‌లో మొత్తం 213 ఓట్లకుగాను 158 ఓట్లు పోల్ అయి 74 శాతం, రాయచూరులో మొత్తం 313 ఓట్లకుగాను 246 ఓట్లు పోల్ అయి 79 శాతం, ఆధోనిలో మొత్తం 128 ఓట్లకుగాను 97 ఓట్లు పోల్ అయి 76 శాతం, డోన్‌లో మొత్తం 154 ఓట్లకుగాను 108 ఓట్లు పోల్ అయి 70 శాతం, జమ్మలమడుగులో మొత్తం 66ఓట్లకుగాను 54 ఓట్లు పోల్ అయి 88 శాతం ఓట్లు పోల్ అయ్యాయి.

# అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు : మంత్రి పెద్దిరెడ్డి

**చౌడేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి నిరోధకుడు, ప్రజాసంక్షేమ పథకాల ఆకంటకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. బోయకొండ గంగమ్మకు ఆయన పట్టు వస్త్రాలందించినంతరం గంగాపురంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యుల అభినందన సభ ఏర్పాటు చేసారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పతంలో పయనిస్తోందన్నారు. ఓర్వలేని చంద్రబాబు నాయుడు కోర్టులకెళ్ళి కేసులు బనాయించి పనులు అడ్డుకొంటున్నాడన్నారు. ప్రతి ఇంటికీ నీరందించాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఈప్రాంత నీటి కష్టాలను చూసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 3రిజర్వాయర్లు మంజూరు చేయించి పనులు చేపట్టామనీ, అయితే వాటిని అడ్డుకొనే క్రమంలో చంద్రబాబు కేసులు పెట్టారన్నారు. త్వరలో కేసులు తొలగిపోయి పనులు ప్రారంభించి మంచినీరు, సాగునీరు కొరతను అధిగమిస్తామన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు బూటకపు హామీలతో వస్తారనీ, అతని జిమ్ముక్కులను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ముందుంటారన్నారు. ఆయన్ను మరలా ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకొని మరింతగా అభివృద్ధి చెందేలా చూద్దామని ఆయన పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వానికి ముందు పుంగనూరు అభివృద్ధి తర్వాత ఏమి చేశామో అందరికీ తెలుసన్నారు. రాగల 40యేళ్ళ అభివృద్ధిని 4యేళ్ళల్లో చేశామనీ, మిగిలిపోయిన పనులు ఎన్నికల్లోపు చేసి చూపిస్తామన్నారు. పుంగనూరుకు బైపాస్, ఆర్టీసీ డిపో, ప్రతి గ్రామానికి తారు, సిమెంట్ రోడ్లు వంటి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయామన్నారు. శక్తిక్షేత్రం బోయకొండ, అగస్తీశ్వరస్వామి ఆలయం, రాజనాలబండ, చౌడేపల్లిలోని మృత్యుంజయేశ్వరాలయం, వేణుగోపాలస్వామి ఆలయం వంటి చరిత్రగల ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులకు తగని గుణపాఠం చెప్పి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా నిలబెట్టి రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి దిశగా పయనించేలా చూడాలన్నారు. చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, పికెఎం హుడా ఛైర్మన్ వెంకట్రెడ్డి, బోయకొండ ఛైర్మన్ నాగరాజరెడ్డి, జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, రాష్ట్ర పాల ఏకరిల కార్పోరేషన్ సభ్యుడు లడ్డు రమణ, చౌడేపల్లి, పుంగనూరు ఎంపిపిలు గాజుల రామ్మూర్తి, అక్కిసాని భాస్కర్‌రెడ్డి, నాయకులు మిద్దింటి శంకరనారాయణ, కృష్ణమూర్తి, చంద్రారెడ్డి యాదవ్, తొండా శ్రీరాములు, బోయకొండ రఘు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శివయ్యసేవలో వివియస్ లక్ష్మణ్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం రద్దీ ఓ మోస్తరుగా ఉంది. అతిధులు ౘకూడా గణనీయంగా వచ్చారు.అధికారికంగా దేవస్థానం అందించిన సమాచారం మేరకు 20వేల మంది భక్తులు దర్శించుకున్నారు. తిరుమలేశుని సన్నిధిలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నా భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది.వరుస సెలవుల సందర్బంగా వచ్చే భక్త జనులు కూడా రాలేదు.దాంతో వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకున్నారు. శుక్రవారం ప్రముఖ మాజీ క్రికెటర్ వివియస్ లక్ష్మణ్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అమ్మవారికి శుక్రవారం సందర్భంగా బంగారు చీర అలంకారం చూపరులకు వేయి కళ్ళు చాలవన్నట్లు తీర్చి దిద్దారు.అధికారికంగా అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 1921 జరిగాయి ఇక అభిషేకాలు ౘకూడా పరిమితంగా



ఉండటంతో భక్తులు సుదర్శనం చేసుకున్నారు. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 38 జరిగాయి.అలాగే ఏకాదశ రుద్రాభిషేకాలు 20జరిగినట్లు పేర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు భక్తి పారవశ్యం కల్పించుటకు దసరా సందర్భంగా అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఇట్టే ఆకట్టుకుంటుంది. ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారంతో బొమ్మల కొలువు రూపొందించటంతో భక్తులు భక్తి భావంతో దర్శించుకుంటున్నారు. అంతేకాక మూల విరాట్లు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారుకు బంగారుచీర అలంకారం వజ్రకిరీటం కన్నులుమిరుమిట్లు గొల్పుతుంది. ఇక ఆలయంలోని బెజవాడ కనకదుర్గమ్మ విగ్రహం వద్ద అలంకారాలు అకట్టుకుంటున్నాయి.దసరా సందర్బంగా ఆలయానికి నిత్య కళ్యాణం పచ్చతోరణం అన్నట్లు మామిడి చెట్లు, అరటిచెట్లతో ముస్తాబు చేసారు.

# కాత్యాయని అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ నవరాత్రి ఉత్సవాలతో ఆలయాల్లో సందడి



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శుక్రవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాత్యాయని అలంకారం నిర్వహించారు.ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకొసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరథాన్ని తీర్చుతున్నారు. శుక్రవారం ఉదయం రాహుకాల సమయంలో దేవి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి.కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు ముత్యాలమ్మగుడివీధి, పిట్టలవారి సందు మార్గంలోంచి కొండపైకి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పిండిదీపాలను వెలగించారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. ఈ ఏడాది ఉత్సవాలకు సంబందించి ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులు, సిబ్బంది, అర్చకులకు స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. వచ్చిన భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలు కల్పించటమే కాకుండా సకల సదుపాయాలు కల్పించాలన్నారు.ఆలయంలోనే కాకుండా అనుబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. పోటీలు పడి అలంకారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి. పూర్వ కాలం నుంచి దసరా ఉత్సవాలంటే కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయమే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గుర్తింపు.ఇక్కడ 9 రోజులపాటు ఉత్సవాలను నిర్వహించటం ఆనవాయితి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నియమించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అనుబంధంగా ఉన్న ఆలయాలకు మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నారు. సాధారణంగా 12 సంవత్సరాలకొక మారు నిర్వహించాల్సిన మహాకుంభాభిషేకాలు శాస్త్ర ప్రకారం నిర్వహించటం లేదు.ఈ దుస్థితిని గుర్తించిన ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతి ఆలయానికి మహాకుంభాభిషేకం నిర్వహించాలని నిర్ణయించి నూతనత్వాన్ని కల్పించారు. ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసారు.ఉత్సవాలకు భారీ ఎత్తున మహిళలు హాజరై మొక్కులు తీర్చుకుంటున్నారు.ఇక ముత్యాలమ్మగుడి వీధిలని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తున్నారు.

# సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్‌లో ఆంధ్ర జట్టు విజయకేతనం

## 24 రాష్ట్రాలు పాల్గొన్న జాతీయ స్థాయి పోటీల్లో ఛాంపియన్‌షిప్ కైవసం రన్నర్స్‌గా నిలిచిన బాలికల జట్టు -జాతీయ స్థాయిలో రాణిస్తున్న రాష్ట్ర క్రీడాకారులు

**నగరి, అక్టోబరు 20 ప్రభాతవార్త:** జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బాలుర విభాగంలోను, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీల్లోను ఆంధ్ర జట్టు విజయకేతనం ఎగురవేసి ఛాంపియన్‌షిప్‌ను గోల్డ్ మెడల్స్‌ను కైవసం చేసుకుంది. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి బాలాజీ శుక్రవారం వివరాలను వెల్లడించారు. బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ప్రతి ఏడాది నిర్వహించే పోటీల్లో భాగంగా ఈ



ఏడాది ఛత్తీష్‌ఘడ్ బిలాయ్‌లోజాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 15 తేదీ నుంచి 19 తేదీ వరకు నిర్వహించిన ఈ పోటీల్లో 24 రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొన్నాయన్నారు. తొలి నుంచి ప్రతిభను కనబరస్తూ అన్ని జట్లు ఓడిస్తూ ఫైనల్‌కు చేరుకున్న జట్టు ఫైనల్స్‌లో తెలంగాణ జట్టును ఓడించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుందన్నారు. అలాగే డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లోను ఆంధ్ర జట్టు ఛాంపియన్ అయిందన్నారు. బాలికల జట్టు ప్రతిభను చాటి ఫైనల్‌కు చేరుకున్నా తమిళనాడు జట్టుతో ఓటమిపాలవడంతో రన్నర్‌గా నిలిచిందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు అత్యంత ప్రోత్సాహం లభిస్తుండడంతో ఈ సాధన సాధ్యమైందన్నారు. ఛాంపియన్‌గా నిలిచిన బాలుర రాష్ట్ర జట్టులోను, రన్నర్‌గా నిలిచిన బాలికల రాష్ట్ర జట్టులోను ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరచారు. జిల్లా నుంచి బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా, నగరి పట్టణానికి చెందిన కె.సి.తేజేష్, బాలికల విభాగంలో తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం అక్కగారిపేటకు చెందిన ఆర్.ప్రశాంతి రాష్ట్రజట్టులోస్థానం పొంది జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభకనబరచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలో అత్యంత ప్రతిభ కనబరచి ఛాంపియన్ షిప్ సాధించిన ఆంధ్ర, రాష్ట్ర జట్టుకు రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి రోజా ప్రశంసలు అందజేశారు. రాష్ట్ర క్రీడాకారులు ఇతర రాష్ట్రాల వారికంటే ముందంజలో ఉంటారని నిరూపించారన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి




నగరిలో దీక్ష చేస్తున్న ఉపాధ్యాయులు

**నగరి, అక్టోబరు 20 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నగరి డివిజన్ పరిధిలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్ష శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన ఒక్క వారంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రతిపక్షనేతగా హామీ ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి ప్రస్తుతం తన హామీ నిలబెట్టుకోవాలని పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయ భవిష్యత్‌కు అత్యంత ప్రమాదకరంగా ఉన్నటువంటి సీపీఎస్, జీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగ ఉపాధ్యాయ భవిష్యత్‌కు భరోసా కల్పించాలని దీక్షలో పాల్గొన్న పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వని పలు రాష్ట్రాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రస్తుతం పునరుద్ధరిస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు ఆమోదయోగ్యం కానటువంటి, విధి విధానాలు కూడా లేనటువంటి జీపీఎస్ విధానాన్ని ప్రస్తుతం అమలు చేయకుండా ఆపి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని గట్టిగా కోరడం జరిగింది. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తే భవిష్యత్‌లో అంటే రాబోయే వంద సంవత్సరాల్లో పెన్షనర్లకై ఖర్చు పెట్టేటువంటి ప్రభుత్వ వ్యయం భారీగా పెరిగి అది ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుందని ఇప్పుడు ఉన్న ప్రభుత్వం నేతలు మోసపూరితమైనటువంటి ప్రకటనలు చేస్తున్నారు ఇది ఉద్యోగ ఉపాధ్యాయులు ఖండిస్తున్నారు. 2024 జరగబోయే ఎన్నికల్లో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేటటువంటి పార్టీలకే ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలు పూర్తి మద్దతు ఇస్తుందని ఓట్ ఫర్ ఓపీఎస్ నినాదంతో ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబ సభ్యులు కలసి ముందుకు వెళ్తారని ప్రస్తుత ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్.మణిగండన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కుప్పరాజు, కె.వంశీకృష్ణ, నగరి మండల కామ్రేడ్స్ మాసిలామణి, యువరాజు, హరిదాసు, ఆనందయ్య, షణ్ముగం, ఎస్.గాయత్రి, బి.జె.సురేష్‌బాబు, విజయ కుమార్, మణి, ఇక్బాల్, పి.ప్రకాష్, నింద్ర మండల కామ్రేడ్స్ భువనేశ్వరి విజయపురం మండలం కామ్రేడ్స్ సి.రవి, కె.రూబెన్, టి.ఎన్.జనార్ధన్, చంద్రకళ, పి.సుధ, రామకృష్ణ, జి.సురేష్‌బాబు, ఎం.జి.సురేష్, పూర్ణచంద్ర, నగరి డివిజన్ పరిధిలోని యూటీఎఫ్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అంతటా వైఎస్సార్సీకి అనుకూలంగా ఉంది

## -జగన్మోహనరెడ్డి పరిపాలనలో ప్రతి ఇంటికి మేలు జరిగింది : ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ అంతటా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని, ప్రతి ఇంటికి మేలుచేసిన ఘనత కేవలం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కుతుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలక మండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బి కన్వెన్షన్ హాలులో శుక్రవారం జరిగిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కుల, మత, ప్రాంత పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి మేలు చేసే విధంగా సిఎం జగనన్న పరిపాలన కొనసాగుతోందని, ప్రజలకు ఆయనపట్ల గల సదభిప్రాయాన్ని ప్రతి కార్యకర్తల ప్రతి ఇంటికి తీసుకువెళ్ళి రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చెయ్యాలని ఉదయభాను కోరారు. సిఎం సహకారంతో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామన్నారు. అయినప్పటికీ అభివృద్ధి పనులు జరుగుతుంటే ఓర్వలేక, మంచిపేరు వస్తుందేమోనన్న భయంతో ప్రతిపక్ష




వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

తెలుగుదేశం పార్టీ వారు అభివృద్ధి పనులకు అడ్డుపడుతూ కోర్టుల్లో పిటీషన్లు వేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని రకాలుగా అడ్డుపడినా అభివృద్ధి పనులను అమలుచేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రజల చిరకాల వాంఛగావున్న పాసింజర్ రైలు గురించి ఢిల్లీ వెళ్ళి అక్కడ రైల్వేశాఖ మంత్రిని, రైల్వేశాఖ చైర్మన్‌లతో మాట్లాడి అతి త్వరలో పాసింజర్ రైలు ఏర్పాటుకు తాము చేసిన కృషి ఫలిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. పర్యాటక కేంద్రంగా ఊరచెర్వును రూ.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, రూ.75 లక్షలతో షాదీఖానా ఏర్పాటు, రూ.2.50 కోట్లతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణం, రూ.14 కోట్లతో ఫోర్‌లైన్ నిర్మాణం, రూ.3 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, రూ.1 కోటితో రెండు నూతన అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు ఇప్పటికే జరిగిందన్నారు. పెనుగంచిప్రోలు మండలంలో మూడు కోట్లతో మంచినీటి పైపులైన్ ఏర్పాటుచేసి ప్రతి ఇంటికి పంపులు మంజూరు చేస్తున్నామన్నారు. వత్సవాయి మండలంలో రూ.4 కోట్లతో మంచినీటి పైపులైన్లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. వైఎస్ఆర్‌సిపి రీజనల్ కో–ఆర్డినేటర్, ఎంఎల్‌సి మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా పార్టీకి అనుకూలంగా ఉండటం వలన అక్కడ జగనన్నను, ఇక్కడ ఉదయభానును మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య చిన్నచిన్న అభిప్రాయబేధాలు ఉండటం సహజమేనని వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకుని అందరూ కలిసి పార్టీ విజయానికి పాటుపడాలని విజ్ఞప్తిచేశారు. కాగా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, యార్డు చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలో విప్ ఉదయభాను ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో శుక్రవారానికి 80వ రోజుకు చేరుకోగా 850 మంది పేదలు, అనాథలు, నిరాశ్రయులు, కార్మికులు భోజనంచేసి ఆకలి తీర్చుకున్నారు.

# బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

## ● హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు స్మగ్లింగ్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యం స్మగ్లింగ్ ఆగడం లేదు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తక్కువ ధ రకు సేకరించిన రేషన్ బియ్యాన్ని జహీరాబాద్‌లో దాచవుంచి అక్కడి నుంచి ఎక్కువ ధరకు మహారాష్ట్రలో అమ్ముతున్న వైనం ఇది. ఇద్దరు వ్యక్తులు ఈ గోల్‌మాల్ వ్యవ హారానికి పాల్పడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా 23,500 కిలోల రేషన్ బియ్యం బస్తాలతో పాటు దీనిని తరలిస్తున్న ఇద్దరు నేరగాళ్ల తో పాటు లారీని కూడా జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఓల్డ్ మలక్‌పేట్‌కు




టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడిన రేషన్ బియ్యం, ఇద్దరు స్మగ్లర్లు

చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (30) ఓ రౌడీషీటర్. రేషన్ బియ్యం స్మగ్లింగ్‌లో ఆరితేరిన ఇతనిపై ఇప్పటికే అనేక కేసులున్నాయి. స్థానికంగా పాన్ షాప్‌ను నిర్వహించే ఇ తను ఇదే సమయంలో రేషన్ బియ్యం స్మగ్లర్‌గా ఆరితేరాడు. మలక్‌పేట్‌తో పాటు చుట్టుపక్కన గల ప్రాంతాలలో మురికివాడల ప్రజల నుంచి కిలో ఏడు రూపాయల చొప్పున రేషన్ బియ్యం కొని దానిని జహీరాబాద్‌లోని ఓ గోదాములో దాచి వుంచే వాడు. ఆ తరువాత ఇదే బియ్యాన్ని 30 రూపాయలకు కిలో చొప్పున అమ్ముతుంటా డు. ఈ బియ్యాన్ని మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన సమద్ బేగ్ అమీర్ బేగ్ (22) అనే మరో స్మగ్లర్ కొనేవాడు. ఇతను ఈ బియ్యాన్ని మహారాష్ట్రలో మరింత ఎక్కు వ ధరకు అమ్ము తుంటాడు. కాగా ఇమ్రాన్ కొన్ని రోజులుగా ఆయా ప్రాంతాల మురికి వాడల నుంచి 23వేల 500 కిలోల రేషన్ బియ్యాన్ని ఖరీదు చేశాడు. ఈ బియా ్యన్ని ఒక లారీలో లోడ్ చేసి జహీరాబాద్‌కు తరలిస్తుండగా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలోని పోలీసు బృందం, పౌర సరఫరాల విభాగం అధికారులు గురువారం రాత్రి మలక్‌పేట్ వద్ద దాడిచేసి పట్టుకున్నారు.

# ఇసి నిబంధనల మేరకు ఎన్నికలు సమర్ధంగా నిర్వహించాలి

• జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ అన్నారు. శుక్రవారం బంజరాహిల్స్‌లోని బంజారాభవన్‌లో ఏర్పాటు చేసిన సెక్టోరియల్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి పది నుంచి 12 పోలింగ్ స్టేషన్‌లకు ఒక సెక్టోరియల్ అధికారిని నియమించినట్లు తెలిపారు.
సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మూడు సార్లు సందర్శించి ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏఎంఎఫ్‌లో భాగంగా దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంప్‌లు, తాగునీరు, ఫ్యాన్‌లు, లైట్లు, ఇంటర్నెట్, సాకెట్స్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఉండేవిధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి ఒక రోజు కేటాయించి వారికి పోస్టల్ బ్యాలెట్‌ను అందించి, అదేరోజు పోస్టల్ బ్యాలెట్‌ను స్వీకరిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో మహిళా పోలింగ్ సిబ్బందికి పోలింగ్ రోజు ఉదయం 5గంటలకు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లో రిపోర్టు చేసే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం వెసులు బాటు కల్పించిందన్నారు. పోలింగ్ రోజు మాక్ పోల్ రిపోర్టు, ఓటరు టర్న్ అవుట్ రిపోర్టు ఇతర రిపోర్టులను ప్రిసైడింగ్ అధికారి సెక్టోరియల్ ఆఫీసర్‌కు అందించడం ద్వారా డిఈఓకు చేరుతుందన్నారు.
రాజకీయ పార్టీ ఏజెంట్ల ఫోన్‌నెంబరులు కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపు రాజకీయ పార్టీల ఆఫీసులు ఉండకూడదన్నారు. పోలింగ్ రోజు ఎటువంటి ప్రచారం చేయకుండా ఎంసిసి ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రచారం 6గంటల నుంచి సాయంత్రం 10గంటలలోపు ఉండేవిధంగా చూడాలన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు వాహనాలు, పర్మిషన్, డీ ఫేస్‌మెంట్, ప్రీ బీఫ్ తదితర సమాచారాన్ని పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాలో తమ పేరును మరోసారి రీ చెక్ చేసుకోని పేరు లేని ఎడల, ఈనెల 31వ తేది వరకు తమ ఓటను నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మహిళలకు, సీనియర్ సిటిజన్‌కు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్‌ల సమక్షంలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ చేయడం జరుగుతుం దన్నారు. ఈవిఎం, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్‌లో ఏదైనా సమస్య వస్తే సంబంధిత సామాగ్రిని మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**రూ.4,04,000 నగదు సీజ్**

ఎన్నికల ప్రవర్త నియామవళిలో భాగంగా శుక్రవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ ద్వారా రూ.4,04,000 నగదును సీజ్ చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ తెలిపారు. ఫ్లైయింగ్‌స్క్వాడ్ ద్వారా ఇప్పటి వరకు 1,04,12,250 నగదు సీజ్ చేశారు. పోలీసు అథారిటీ ద్వారా 16,64,143 సీజ్ చేయగా ఇప్పటి వరకు 35,45,12,858 నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.

**ఇవిఎం, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి**

హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల నిర్వహణను సమగ్రంగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ అన్నారు. శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూంలో ఎన్నికల్లో వినియోగించే ఈవిఎంలు, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టి సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారులు పూర్తిచేశారు. ప్రస్తుతం 8304 బ్యాలెట్ యూనిట్లు, 6590 కంట్రోల్ యూనిట్‌లు, 6409 ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్‌లు చాదర్‌ఘాట్ ఇండోర్ స్టేడియంలో ఉన్నాయి.

## హైకోర్టులో ఘనంగా బతుకమ్మ సంబురాలు

ఆటపాటలతో సందడి చేసిన న్యాయవాదులు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగ వేడుకలు హైకోర్టులో శుక్రవారం ఘనంగా జరిగాయి. హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలురకాల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళా లాయర్లు ఆటాపాటలతో బతుకమ్మ ఆడారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో అడ్వకేట్లు పాల్గొనడం విశేషం. బతుకమ్మ పండుగ వేడుకలు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలవుతాయి. తొమ్మిది రోజులు జరిగే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈ నెల 14న ప్రారంభమైన సంబురాలు 23 వరకు జరుగుతాయి. ఈ వేడుకలలో హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సి.కల్యాణ్‌రావు, సంయుక్త కార్యదర్శులు పులి గోవిందం, బైరెడ్డి శ్రీనివాస్, కోశాధికారి వి.పూర్ణశ్రీ, సాంస్కృతిక కార్యదర్శి శారద కటకంతోపాటు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఉద్యోగులకు దసరా బోనస్‌గా రూ.50 వేలు ఇవ్వాలి

టిజెఎంయు ప్రధాన కార్యదర్శి హన్మంతు డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** శక్తికి మించి నిరంతరం శ్రమిస్తూ కరోనా తరువాత రెండేళ్లలో ఏకంగా రూ.1600 కోట్ల నష్టాలను పూడ్చి సంస్థను లాభాల బాటలోకి తేవడానికి కృషి చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు దసరా బోనస్‌గా రూ.50 వేలు వెంటనే ప్రకటించాలని టీజేఎంయూ డిమాండ్ చేసింది. ఈమేరకు టీజేఎంయూ ప్రధాన కార్యదర్శి, జేఎసి కన్వీనర్ హన్మంతు ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆదివారం బతుకమ్మ పండుగ జరుగుతున్నందున ఒకరోజు ముందు అంటే శనివారం ఈ బోనస్‌ను ఆర్టీసీ ఉద్యోగుల అకౌంట్‌లో జమ చేయాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు ప్రతి యేటా చెల్లిస్తున్న రంజాన్, దసరా, క్రిస్మస్ అడ్వాన్స్‌లను తెలంగాణ ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుంచి నిలుపుదల చేసిందని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ఉందన్న కారణంతో దసరా పండుగ తరువాత అడ్వాన్స్ చెల్లించిందని ఆరోపించారు. ఇది ఆర్టీసీ ఉద్యోగులను మోసం చేయడమే అవుతుందన్నారు. గతంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఒక్కొక్కరికి రూ.లక్ష బోనస్‌గా ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కనీసం దసరా ముందున్నప్పటికీ అడ్వాన్స్ ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ఆర్టీసీ ఉద్యోగులను అత్యవసర సేవల కింద ప్రకటించి వెంటనే రూ.50వేలు బోనస్‌గా ప్రభుత్వం, యాజమాన్యం ప్రకటించి ఉద్యోగుల కుటుంబాలలో పండుగ వాతావరణం కల్పించాలని హన్మంతుముదిరాజ్ డిమాండ్ చేశారు.

## డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పరీక్ష ఫైనల్ కీ విడుదల

నేటి నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో

ప్రకటించిన టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డ్రగ్స్ కంట్రోలన అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లోని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షకు సంబంధించిన ఫైనల్ కీ విడుదలయింది. ఇందుకు సంబంధించిన ఫైనల్ కీని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) తమ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించిన పరీక్షను మే 19న నిర్వహించారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని మే 27న విడుదల చేశారు. అనంతర ప్రాథమిక కీపై అభ్యంతరాలను జూన్ 1, నుంచి 3 వరకు స్వీకరించినట్టు కమిషన్ తెలిపింది. వచ్చిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించి ఫైనల్ కీని విడుదల చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫైనల్ కీని నేటి(శనివారం) నుంచి కమిషన్ వెబ్‌సైట్ అభ్యర్థులు చూసుకోవచ్చని కమిషన్ ప్రకటనలో తెలిపింది. ఫైనల్ కీపై ఎటువంటి అభ్యంతరాలను స్వీకరించబడవని కమిషన్ స్పష్టం చేసింది.




సమావేశంలో మాట్లాడుతున్న అంజిరెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు

## తెలుగు రాష్ట్రాల్లో సింగిల్‌పర్మిట్ విధానం అమలు చేయాలి

రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజిరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తే అదనపు ట్యాక్స్‌ను వసూలు చేస్తున్నారని ఇరు ప్రభుత్వాలు చర్చించుకుని సింగిల్ పర్మిట్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సి.అంజిరెడ్డి కోరారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రీన్‌టాక్స్ పెంచడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆటాక్స్‌ను రద్దు చేయాలన్నారు. జిఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత బోర్డర్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు తీసివేసినట్లు మినిస్ట్రీ ఆఫ్ రోడ్‌వేస్ గైడ్‌లైన్స్ ప్రకారం తెలంగాణలో ఉన్న బోర్డర్ చెక్‌పోస్టులను ఎత్తివేయాలన్నారు. అలాగే నగరశివారులో లారీల పార్కింగ్‌కొరకు భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కూడాలారీ ఓనర్స్ ఎదుర్కుంటున్న సమస్యలను వారి మెనిఫెస్టోల్లో పెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్‌బారి, లీగల్‌సెల్ అడ్వయిజర్ ఎం.మదన్ మోహన్, కె.నాగేశ్వర్‌రావు, జగన్నాథరెడ్డి, సమ్మిరెడ్డి, సలావుద్దీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడిన మెడికో సస్పెన్షన్

**హైదరాబాద్ (సికిందరాబాద్), అక్టోబరు 20 ప్రభాతవార్త:** సికిందరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడినట్లు మెడికల్ స్టూడెంట్‌ను యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, గాంధీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి అధ్యక్షతన గురువారం యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశమై తీర్మానం చేసింది. ఓ సీనియర్ తమను ర్యాగింగ్ చేస్తున్నాడని కొందరు విద్యార్థులు కాలేజీలోని అనాటమీ డిపార్ట్‌మెంట్ కంప్లైంట్ బాక్స్‌లో ఫిర్యాదు లేఖను వేశారు. లేఖపై విచారణ జరిపిన యాంటి ర్యాగింగ్ కమిటీ 2020 ఎంబీబీఎస్ బ్యాచ్‌కు చెందిన సీనియర్ స్టూడెంట్‌ను కాలేజీతోపాటు హాస్టల్ నుంచి సంవత్సరంపాటు సస్పెండ్ చేశారు. ఇదిలా ఉండగా కొన్నిరోజుల కిందట ర్యాగింగ్‌కు పాల్ప డ్డందుకు యేడాదిపాటు సస్పెన్షన్‌కు గురైన 10 మంది స్టూడెంట్స్ తల్లిదండ్రులు గురువారం యాంటీ ర్యాగింగ్ కమిటీని కలిసి తమ వాళ్లను మరోసారి ర్యాగింగ్‌కు పాల్పడకుండా చూస్తామని, సస్పెన్షన్‌ను ఎత్తివేయా లని కోరారు. అప్పట్లోనే 10మంది సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ ఆందోళన కూడా జరిపారు. కాని సస్పెన్షన్‌ను ఎత్తివేయలేదు. తాజాగా సస్పెన్షన్‌కు గురైనవారి తల్లితండ్రులు యాంటీర్యాగింగ్ కమిటీని ప్రాధేయ పడిన కమిటీ సస్పెన్షన్ ఎత్తివేయడానికి అంగీకరించలేదు. చర్యలుంటా యని తెలిసి కూడా తప్పు చేసినందుకు ఎవరైనా శిక్షను అనుభవించాల్సి దేనని డిఎంఇ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారావు, ఇతర డిపార్ట్‌మెంట్‌ల హెచ్ఒడి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




ఐక్యతను చాటుతున్న వేదిక ప్రతినిధులు

## జనాభా దామాషా ప్రకారం బ్రాహ్మణులకు అన్ని పార్టీలు 5 సీట్లు కేటాయించాలి

రాష్ట్ర బ్రాహ్మణ రాజకీయ వేదిక డిమాండ్

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 8 శాతం బ్రాహ్మణ జనాభాకు దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో తగినన్ని సీట్లు కేటాయించాలని రాష్ట్ర బ్రాహ్మణ రాజకీయ వేదిక డిమాండ్ చేసింది. ఒక్కొక్క రాజకీయ పార్టీ 5 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని, అలాగే అధికారంలోకి వచ్చాక నామినేటెడ్ పదవుల్లో కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలని వేదిక కోరింది.
శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జమ లాపురం శ్రీనివాసరావు, కన్వీనర్ కె.లత, కో-కన్వీనర్లు నాపరాజు రాజేశ్వరి, చంద్రమౌళి, గూడ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం కృషి చేస్తున్న బ్రాహ్మణ సమాజం స్వాతంత్ర్యం అనంతరం వచ్చిన సంస్కరణలలో ఉనికి కోల్పోయిందని, అంతమాత్రాన బ్రాహ్మణ సమాజాన్ని నిర్లక్ష్యం చేయ దం సమంజసం కాదన్నారు. తెలంగాణలోని పలు నియోజకవర్గాల్లో గెలుపు ఓటమిలను శాసించే స్థాయిలో బ్రాహ్మణులు ఉన్నారని, హైదరాబాద్ నగరం లో 15 లక్షల మంది జనాభా ఉన్నారని, ఎన్నో త్యాగాలు చేశారని వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానవర్గం మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్‌ను పార్టీ సీనియర్ నాయకుడు జమలాపురం శ్రీనివాసరావుకు కేటాయించాని వారు విజ్ఞప్తి చేశారు. ఆయన దేవాలయాలకు సంబంధించిన భూములను పరిరక్షించడంలో కీలక పాత్రను పోషిస్తారని వారు స్పష్టం చేశారు.

## అందుబాటులో టిఎస్‌సెట్ హాల్‌టికెట్లు

28వ తేదీ నుంచి 30 వరకు పరీక్షలు

సిబిటి విధానంలో పరీక్షల నిర్వహణ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్)కు సంబంధించిన అడ్మిట్ కార్డులు(హాల్ టికెట్స్) అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు. నేటి(శనివారం) నుంచే అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. టీఎస్ సెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షలను ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. రెండు పేపర్లుగా పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్ష వ్యవధి 3 గంటలు ఉంటుంది. పరీక్ష కోసం తెలం గాణలోని హైదరబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని అరికట్టాలి

ఆసిఫాబాద్ ఎస్పీని ఎన్నికల విధుల నుంచి తప్పించాలి: బిఎస్‌పి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీలను అరికట్టాలని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) డిమాండ్ చేసింది. మద్యం, డబ్బు పంపిణీలపై ఎన్నికల కమిషన్ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాగిళ్ల దయానందరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ ఎన్నికల నిర్వహణ ఇన్‌ఛార్జ్ విజయ్ ఆర్య డిమాండ్ చేశారు. బీఎస్‌పీ రాష్ట్ర కార్యాలయంలో వారు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీని తక్షణమే ఎన్నికల విధుల నుంచి బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని వారు కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఆచరణ కానీ అబద్దపు హామీలతో మోసపూరిత మేనిఫెస్టోలను ప్రజలెవరూ నమ్మవద్దన్నారు. పోలీసు యంత్రాంగం బీఆర్ఎస్ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు.

## డిఎస్సీ పరీక్షల దరఖాస్తు గడువు 28కి పెంపు

• పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల భర్తీ కోసం నవంబరులో నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ)కి దరఖాస్తు గడువును పెంచుతూ పాఠశాల విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు గడువు నేటి(శనివారం)తో ముగియనుండగా.. దరఖాస్తు గడువును మరో వారం రోజులు పెంచుతున్నట్టు పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 1,56,449 మంది ఫీజు కట్టగా.. వారిలో 1,50,202 మంది దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఈ నెల 27 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించగా.. 28 వరకు దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి అవకాశమిచ్చారు. అయితే నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున ఈ నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాలని నిర్ణయించిన పరీక్షలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 5,089 ఉపాధ్యాయుల పోస్టులకు డీఎస్సీ నిర్వహించాలని నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నవంబరు 3న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు అదే విధుల్లో కొనసాగుతారు. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డిఎస్సీ పరీక్షలను నిర్వహించడం కష్టంగా ఉండనున్న నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేయాలని నిర్ణయించారు.

## మాలలను అణగదొక్కేందుకే 'వర్గీకరణ' హామీలు

• మాల ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ చెన్నయ్య

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని అన్ని రాజకీ య పార్టీలు మాలలపై వివక్షను ప్రదర్శిస్తు న్నాయని మాలలను అనగదొక్కాలన్న కుట్రలతో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అంటున్నాయని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మింట్ కాంపౌండ్‌లోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన చేయకుండా, దళితుల్లో ఎన్ని కుటుంబాలు అభివృద్ధి చెందాయో లెక్కలు తీయకుండా అగ్రకుల రాజకీయ పార్టీలు దళితులను నాలుగు బాగాలుగా ఛీల్చుతామని అంటున్నారని మండిపడ్డారు. వర్గీకరణ ద్వారా 60కులాలు సమాన అభివృద్ధి ఎలా చెందుతాయో ఆయా పార్టీలు ముందుగా దళిత సమా జానికి వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ జనాభాలో 50శాతం ఉన్న మాలలు మాదికలకంటే వెనబడి ఉన్నారన్నారు. విద్యా, ఉద్యోగాలు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్కీంల లబ్ది దళిత బంధు, మూడు ఎకరాల భూమి, అన్నింటిలోనూ మాదిగలే ఎక్కువగా లబ్దిపొందారన్నారు. రాష్ట్రం లో దళి తుల స్థితిగతుల అధ్యయనానికి వెంటనే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకుండా ఎంపి,ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్లు, జెడ్పిటిసి, ఎంపిపిలతోపాటు మిగతా స్థానిక సంస్థల అన్నింటిలోనూ మాలలకు అన్యాయం జరిగిందని సముచిత ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నె శ్రీధర్‌రావు, జంగ శ్రీనివాస్, బలవంతరావు, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పుష్పరాజ్, బైండ్ల శ్రీనివాస్, బంగి ఆనంద్‌రావు, వకిలి కృష్ణమూర్తి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతన్న చెన్నయ్య తదితరులు

## వైన్‌షాపులకు ఎన్నికల కోడ్ దెబ్బ

డిపాజిట్ డబ్బును జప్తు చేస్తున్న పోలీసులు

ఇలాగైతే షాపులు మూసేస్తాం: యజమానులు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోడ్ పలు రంగాలపై ప్రభావం చూపిస్తున్నది. కోడ్ అమలులోకి వచ్చిన మరుక్షణం నుంచి రంగంలోకి దిగిన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేశారు. భారీ సంఖ్యలో వాహనాలలో తరలిస్తున్న నగదు, మద్యం, బంగారం, ఆభరణాలను సీజ్ చేస్తున్నారు. వీటికి సంబంధించి యజమానులు సరైన ఆధారాలు, అందుకు సంబంధించిన పత్రాలు చూపిస్తేనే తిరిగి వారికి ఇచ్చేస్తున్నారు. తాజాగా, ఎన్నికల కోడ్ ప్రభావం రాష్ట్రంలోని వైన్స్ షాపులపై తీవ్రంగా పడింది. ఎన్నికల నిబంధనల ప్రకారం డబ్బు, మద్యం విషయంలో నియంత్రణలు ఉన్నాయి. రూ.50 వేల కంటే ఎక్కువగా ఎక్కడికీ తరలించడానికి వీల్లేదు.
అయితే, మద్యం షాపుల నిర్వాహకులు ఎన్నికల కోడ్ నిబంధనలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైన్స్ షాపులు, బార్‌లలో రోజూవారి కలెక్షన్‌ను బ్యాంకులో డిపాజిట్ చేయడానికి వెళుతున్న సమయంలో తనిఖీలలో భాగంగా పట్టుబడ్డ డబ్బును అధికారులు సీజ్ చేస్తున్నారు. ఇలా పట్టుబడిన సమయంలో వైన్స్ షాప్ లేదా బార్ షాప్‌కు సంబంధించిన ఉద్యోగి నగదుకు సంబంధించిన వివరాలు, సరైన లైసెన్స్ పత్రాలు అధికారులకు చూపించినప్పటికీ పోలీసులు విడిచిపెట్టడం లేదని సంబంధిత షాపుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై రాష్ట్ర ఎన్నికల అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామనీ, అయినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని వాపోతున్నారు. వైన్స్ షాపుల దగ్గర పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారనీ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా వైన్స్ షాపులను మూసివేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రతీ ఏటా రూ.వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు తాము జమ చేస్తుంటే మమ్మల్నే దొంగలుగా చూస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగి వివరాలు, షాపు లైసెన్స్ పత్రాలు ఉన్నప్పటికీ డబ్బులు సీజ్ చేస్తామంటే వైన్స్ షాపులు పూర్తిగా మూసివేసి ఇంట్లో కూర్చుంటామని హెచ్చరించారు.

## రజాకార్ సినిమాను నిలుపుదల చేయాలి

కేంద్ర ఎన్నికల సంఘానికి, సెన్సార్ బోర్డుకు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రజాకార్ సినిమాను నిలుపుదల చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. రజాకార్ సినిమాను నిలుపుదల చేయాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘంతోపాటు, సెన్సార్ బోర్డుకు ఫిర్యాదు చేసినట్టు నారాయణ తెలిపారు. ఫిర్యాదు అనంతరం నారాయణ డిల్లీలో మీడియాతో మాట్లాడారు. రజాకార్ సినిమా పేరుతో బీజేపీ నేతలు చరిత్రను వక్రదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో బీజేపీ నేతలు మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు పొందే ప్రయత్నం చేస్తున్నారని నారాయణ మండిపడ్డారు. బీజేపీ నేత గూడూరు నారాయణ రెడ్డి రజాకార్ సినిమాకు ఫైనాన్స్ చేశారని.. రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణలో సాయుధ పోరాటం జరిగిందని తెలిపారు. కానీ బీజేపీ మాత్రం సాయుధ పోరాటాన్ని విముక్తి పోరాటంగా చూస్తోందని.. బీజేపీ నేతలు ఇలాంటి ప్రయత్నాల వల్ల చరిత్ర హీనులుగా మిగిలిపోతారని విమర్శించారు. రజాకార్ సినిమాని విడుదల కాకుండా నిలిపివేయాలని, రజాకార్ సినిమా విడుదలైతే మత విద్వేషాలు రెచ్చగొట్టినట్టు అవుతుందని నారాయణ మండిపడ్డారు.

## అమరులను యాది చేసుకుందాం

• హక్కుల సాధనకు పోరాడుదాం: గౌడ, కల్లుగీత సంఘాల పిలుపు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 20, ప్రభాతవార్త:** బొమ్మగాని ధర్మభిక్షం, ఎస్ఆర్ దాట్ల నాయకత్వంలో గీత కార్మికుల సమస్యలపై ఉద్యమాలను నిర్వహించారో అదే పంథాలో ప్రస్తుతం కూడా కల్లుగీత కార్మిక సంఘం ముందుకు సాగుతోందని వక్తలు పునరుద్ఘాటించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి అనేక హక్కులు సాధించడం జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన సంఘం 66 ఏళ్ళ ఉత్సవాలు, సాంస్కృతిక సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నీరా, తాటి, ఈత ఉత్పత్తులు, స్వచ్ఛమైన కల్లు, సేఫ్టీమోకు, సర్దార్ సర్వాయిపాపన్న జీవిత చిత్రాల ఎగ్జిబిషన్ ఆకర్షణీయంగా నిలిచాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో గీత కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గౌడ కల్లుగీత సంఘాల సమన్వయకమిటటీ రాష్ట్ర చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ నాడు సంఘం నాయకులు వేలం పాటల విధానానికి వ్యతిరేకంగా పోరాడి సొసైటీలను ఏర్పాటు చేశారని, మహిపూజ్ చట్టాన్ని రద్దు చేయించి చెట్టుపై హక్కు గీత కార్మికులకే కల్పించారని అన్నారు. అటువంటి మహనీయుల త్యాగం మరువలేనిదన్నారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీలకతీతంగా గీత కార్మికులను సమీకరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. సోదర సంఘాలతో కలిసి ముందుకు పోతున్నామన్నారు. ఈ సమావేశంలో గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్నగౌడ్, గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, కెజికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.వెంకటనర్సయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కృష్ణస్వామిగౌడ్, బోయపల్లి సుధాకర్‌గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు గౌని వెంకన్న, బల్నె వెంకటమల్లయ్య, ఎస్.రమేశ్‌గౌడ్, గాలి అంజయ్య పామను గుల్ల అచాలు, మడ్డి అంజిబాబు, రాగిరి కృష్ణయ్య, అబ్బగాని బిక్షం, అంతటి అశోక్, కొండ వెంకన్న, రాచకొండ వెంకట్‌గౌడ్, కుర్ర ఉప్పలయ్య, కంకటి రాజన్న, యమగని ఎంకన్న, తండా రాముడు, డొంకెల రామన్న, బబ్బూరి ఉప్పలయ్య, గౌని సాంబయ్య, మెరుగు వీరస్వామి, తాళ్లపల్లి నరసయ్య, నడిమింటి ఆశన్నగౌడ్, గడ్డమీద జంగన్న గౌడ్, అంబాల శ్రీనివాస్‌గౌడ్, భీమగాని చంద్రయ్య, మాటూరి బాలరాజ గౌడ్, గుణగంటి మోహన్, బుర్ర శ్రీనివాస్, బండి కుమార్, కప్పల లింగం, సట్ల ప్రభాకర్, అన్నపూర్ణ, ఎం.స్వర్ణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న బాలగౌని బాల రాజ్‌గౌడ్, ఎం.వి.రమణ, అయిలి వెంకన్నగౌడ్ తదితరులు




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14